
# అశ్వినీ సూక్తము



# అగ్ని సూక్తము




రచయిత

**ఆదూరి ఉదయ భాస్కర్**

శ్రీ విద్యోపాసకులు, క్రియాయోగి


**శ్రీ అగస్త్య స్పిరిచ్యువల్ ఆర్గనైజేషన్ రూపొందించిన**

# అశ్వినీ సూక్తము-అగ్ని సూక్తము

37 వ పుస్తకము : జూన్, 2026

సందర్భం : **మాస్టర్ ఇ.కె. శతజయంతి ఉత్సవములు**

పుస్తక రూపకల్పన : **ఆదూరి ఉదయ భాస్కర్**

వ్యాఖ్యానం : **మాస్టర్ ఇ.కె. గారు**

డి.టి.పి. : **వాసవి గ్రాఫిక్స్,** నల్లకుంట, హైదరాబాద్-44
సెల్: 8712125005

**వెల: 100/-**

**ప్రతులకు మరియు వివరాలకు**
**agastyaspiritual.org**
**Sai Balaji Nilayam**
401, More Super Market Lane, Main Road Colony,
Madhuranagar, Hyderabad, T.S-500038.
Cell Nos. 040-23415552, 91+9440053003

**A. Udaya Bhaskar**
H.No.2-2-1152/4/1, Tilaknagar,
New Nallakunta, Hyderabad 500 044. T.S.
Cell Nos. 9492849026,9010657716
**website: srigayatriparalalitamba.com**



## అశ్వినీ సూక్తము-ముందుమాట

సూక్తము లనగా కొన్ని మంత్రముల సమూహమగు పాఠములు. ఈ స్తోత్రమున పండ్రెండు శ్లోకములున్నవి. అవి వేద మంత్రములు, ఋగ్వేద మండలి మంత్రముల పద్ధతిలోనే వేదవ్యాసుడు వీనిని దర్శించి ఇచ్చెను. ఈ అశ్వినీ సూక్త శ్లోకాలని (వేదమంత్రాలని) స్వయముగా నధ్యయనము చేయవలెను సాధకులు. గురుశిష్య సంప్రదాయము భారతీయ జీవన విధానమున సనాతనము, శాశ్వతమైన విషయము. సద్గురువులు, పెద్దల దగ్గర నేర్చుకొని అనేక పర్యాయములర్థముతో సమన్వయించు కొనుచు పఠన పాఠనములు చేయవలెను. అప్పుడు ఈ వేద మంత్రము లనబడు భాగములన్నియు మానవ దేహ భాగములుగా గల ఒక పురుషు డున్నాడనియు, వాని దేహ వ్యాప్తియే ఈ సృష్టియనియు, అందు బీజ రూపములైన భాగములుగా జీవుల మున్నామనియు తెలియును. ఈ అవగాహన కొరకే అశ్వినీ సూక్తము, సుపర్ణ సూక్తము, అగ్నిసూక్తము, పురుష సూక్తము, శ్రీసూక్తములు వ్రాయబడినవి.

ఈ అశ్వినీ సూక్తము మనల్ని వ్యక్త స్థితి నుంచి అవ్యక్త స్థితికి తీసుకువెళ్తుంది. స్థూల జగత్తు నుంచి సూక్ష్మ జగత్తులోకి, సూక్ష్మజగత్తు అంటే మీ ఊహలే మీ ఆలోచనలే వీటినే ఋషులు సూక్ష్మ జగత్తు అంతర్ముఖ ప్రయాణము అని చెప్పారు.

అశ్వినీ దేవతలు “తథాస్తు” దేవతలు. వీరు అందరికన్న మొదటి వారు, మొదట పుట్టిన వారు. రంగుల, కిరణములు, శబ్దముల రూపమున ప్రత్యక్షమగువారు కనుక ఈ అశ్వినీ సూక్తము మొట్టమొదటగా ద్వంద్వాలను దాటిస్తుంది. అవి ఏవంటే సుఖము-దుఃఖము, జనన-మరణాలు. అలా ఈ ద్వంద్వాలు ఎక్కడెక్కడ మన శరీరంలో ఉంటాయో వాటన్నింటినీ దాటిస్తుంది. కన్నులు మొదలగు అవయవ జంటలుగా

ఉన్నాయో వానికి అనారోగ్య స్థితి కలిగితే ఈ స్తోత్రము రోగ విమోచనము కలిగిస్తుంది. వీరు దేవతలకే వైద్యులు. వీరు సృష్టి ఆరంభంలోని దేవతా శక్తులు పగలు, రాత్రులను కల్పించువారు. కనుక కన్నులు, చెవులు (వినికిడి సరిగా లేకపోవటం) ఉచ్చారణ సంబంధించిన బాధలు కలవారు అశ్వినీ సూక్త పఠనముతో అతి త్వరలో బాధల నుండి విముక్తి చెందుదురు. అనగా నేత్ర వ్యాధులు, చెముడు, కీచగొంతుక లాంటి బాధలు కలవారికి ఇది ప్రత్యేక నివారణ కలిగించే స్తోత్రము.

ఈ స్తోత్రము నిత్యము సూర్యోదయ, సూర్యాస్తమయములందు పారాయణ చేసి వ్యాధి నివారణ పొందుతారని ఆశిస్తున్నాను. అశ్వినీ సూక్తంలో రోగరహితమైన శరీరాన్ని పొంది, దాని తర్వాత అగ్ని సూక్తంతో-అగ్న్యిరాధనగా ముప్పది మూడు కోట్ల దేవతల నారాధించుటయే.

అనగా మానవ దేహంలోని 33 దేవతా శక్తులను ఉత్తేజ పరచుటయే, తద్వారా అగ్నియోగములోకి ప్రవేశిస్తాడు సాధకుడు. ఇక చివరగా అందించిన మంత్రపుష్పము ద్వారా ఒక విశేషమైన మానసిక స్థితిలోకి, శాంతస్థితిలోకి వెళ్ళగలుగుతాము.

"అమృత ఇహ భవతి" అమృతత్వాన్ని, ఇక్కడే పొందవచ్చు అని చెప్తుంది మంత్రపుష్పము.

అంతర్యామి యొక్క అనుగ్రహం పరమ గురువుల అనుగ్రహం, ప్రత్యక్ష సూర్యనారాయణుని అనుగ్రహం అందరికి కలుగుగాక. గురుపరంపరకి, వ్యాసభగవానునికి పాదాభివందనములు.

ఇట్లు

**ఆదూరి ఉదయ భాస్కర్**



## అగ్నిసూక్తము - ముందుమాట

అగ్ని అనగా ఆగ్రము నందుకొని రాబడినది. అంటే అన్నింటి కంటే ముందు పుట్టినది.

ఏ గృహములో నిత్యమూ దీపారాధన జరుగుచుండునో ఆ యింటిలో సిరులు వెల్లివిరియును. అగ్ని ఆరాధన అనగా ముప్పది మూడుకోట్ల దేవతల నారాధించుటయే.

మనము అగ్ని నుండి జ్వాలగా నిశ్వసింపబడుదుము. జ్వాల నుండి అగ్నిగా ఉచ్ఛ్వసింపబడుదుము. మన శ్వాస ఈ రెండు ప్రక్రియ లతో గుర్తింపబడును. సూక్ష్మముగా ఇది అగ్నియోగము.

దివ్యజ్ఞాన మహాత్ములు మానవాళికి నిర్దేశించిన రాజయోగ మార్గమే అగ్నియోగము. జీవాత్మగా నున్నమానవుడు విశ్వాత్మగా వికసించుట ఇందలి ముఖ్య లక్షణము. మనలోని వెలుగు, వెలుపల వెలుగు, అంతటా వెలుగు ఇది అగ్నియోగ పరిపక్వత.

వేదాలన్నింటిలోకి మొదటిది ఋగ్వేదము. ఋగ్వేదములో ఉన్న మొట్టమొదటి సూక్తము/మంత్రము అగ్నిసూక్తము.

**అగ్నిమీళే పురోహితం యజ్ఞస్యదేవ మృతిజమ్ ।**

**హోతారం రత్నధాతమమ్ ॥**

ఎవరైతే ఈ అగ్ని విద్యను ఉపయోగించుకుంటారో వారికి రత్నాల వర్షం కురుస్తుంది.

పంచతత్వాలతో ఈ ప్రపంచం నిర్మించబడింది. అవి పృద్వి, జల, అగ్ని, వాయు, ఆకాశం. మీరు జాగ్రత్తగా గమనిస్తే ఈ ఐదింటిలో అగ్నికి మిగిలిన 4 తత్వాల మీద ఆదిపత్యం ఉన్నది. మన శరీరం భగవంతుని ఆలయంగా మారటానికి, మనిషిని భగవంతుడిగా మార్చటానికి ఒకే ఒక శక్తి అగ్ని ఉపయోగపడుతుంది. ఆ జ్ఞానాగ్ని అంతఃకరణము యొక్క అన్ని తలాల్లో అన్ని కర్మలను భస్మము చేస్తుంది.

అందువలన ఎవరైతే ఈ జ్ఞానాన్ని పొందుతారో వారిని కూడా అగ్ని అంటారు. చేతనత్వాన్ని విస్తృతపరచి ఋషుల ద్వారా ప్రకృతి విధి విధానాలు తెలియజేసే శాశ్వత సనాతన సత్యాలు వైజ్ఞానిక వివేచనను జోడించి విస్తృత అవగాహనకు అగ్ని సూక్తము తోడ్పడుతుంది. తద్వారా ఆత్మను పదార్థాలను కలిపే నూతన దర్శనము ఏర్పడే అవకాశాలు పెరుగుతాయి. మానవుడు శక్తిగా, ఆత్మగా, జీవాత్మగా, పరమాత్మగా అగ్ని ద్వారా 7 శక్తి కేంద్రాల ద్వారా అభివ్యక్తి చెందుతాడు. అగ్ని సూక్తము అవ్యక్తంగా ఆకాశంలో ఉన్న శక్తులను వ్యక్తస్థితిలోకి తీసుకొస్తుంది అందుకని మన కోరికలు తీరతాయి.

అగ్ని సదా ఊర్ధ్వమునే చూపును. కనుక ప్రజ్ఞ నిప్పువలె నిట్ట నిలువుగా వెలగవలయును. ప్రేమ సమానముగా అందరిలోనికి ప్రసరించవలయును. ప్రకాశింపవలయును (Conscious as Vertical Love as horizontals) ఇది అగ్నియోగ మార్గము. అగ్ని వెలుగును, వ్యాప్తిని కలుగచేయును. సాధకుని ద్వారా ఇవి వ్యక్తమగును.

మనలోని వెలుగు, వెలుపల వెలుగు, అంతటా వెలుగు. ఇది అగ్నియోగ పరిపక్వత.

ఈ విధంగా ప్రతి సాధకుడు అనునిత్యం అగ్నిసూక్తము/యోగము ద్వారా ఆత్మదర్శనం పొందాలని సూర్య భగవానుని - అగ్నిని ప్రార్థిస్తున్నాను.

పరమ గురువుల అనుగ్రహం పొందుదురు గాక.

ఇట్లు

**ఆదూరి ఉదయ భాస్కర్**



# విషయ సూచిక


| పుట. | ..................... | పేజి.నెం. |
|---|---|---|
| 1. | అశ్వనీ సూక్తము కథా పరిచయము | 11-12 |
| 2. | అశ్వనీ దేవతల స్తోత్ర మంత్రములు-వివరణము | 13-47 |
| 3. | సూపర్ మైండ్ సాధన | 48-54 |
| 4. | స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు | 55-56 |
| 5. | సూక్ష్మ శరీర నిర్మాణం | 57-58 |
| 6. | అశ్వినీ దేవతలు | 59 |
| 7. | అగ్నిసూక్తము ముందుమాట | 60-64 |
| 8. | అగ్ని సూక్తము-సూక్త వివరణము | 65-86 |
| 9. | అగ్నియోగము | 87-99 |
| 10. | మంత్రపుష్పము-ముందుమాట | 100-102 |
| 11. | మంత్రపుష్పం ద్వారా క్రియాయోగసాధన | 102-107 |
| 12. | మంత్రపుష్పం | 108-116 |
| 13. | స్వరయోగ విజ్ఞానము | 117-120 |
| 14. | కర్మధ్యానము | 121-124 |
| 15. | గ్రహములు-శరీరావయవములు-రోగములు | 125 |
| 16. | సంక్రమణము నెల మధ్యలో వస్తుంది | 126 |
| 17. | మానవ దేహంలో ప్రాణ సంచాలనం | 127 |

# FORWARD



**Dr. G.V. Subbarao,**
Rtd. Principal
Hyderabad, Cell: 9000618908

A few important points about the Ashwini Devatas are presented here to help readers appreciate the significance of this book, **Ashwini Sukatam** and **Agni Sukatam**. The author has undertaken the challenging task of presenting these sacred hymns with the sincere intention of helping devotees improve their physical, mental, and spiritual well-being through faith, prayer, and traditional wisdom.

The author has dedicated immense spiritual effort and devotion to the creation of this, his **37th book**, with the hope that it will benefit countless seekers and devotees.

**Ashwini Devatas-The Divine Healers**

The Ashwini Devatas, also known as the Ashwini Kumaras, are the twin gods of medicine, healing, and health in the Hindu tradition.

Who are they?

**Names:** Nasatya and Dasra-

**Parentage:** Sons of Surya, the Sun God, and Sanjna.

**Role:** Divine physicians of the Devas and patrons of healing, Ayurveda, and rejuvenation.

**Vehicle:** A golden horse=drawn chariot that travels across the sky before dawn.

**Powers:** They are renowned for curing blindness, restoring youth, healing infertility, and reviving life. One of the most famous legends tells how they restored the youth and vitality of Sage Chyavana, after whom the Ayurvedic preparation Chyawanprash is named.

Scriptural References: The Ashwini Kumaras are prominently mentioned in the Rig Veda, which contains more than fifty hymns dedicated to them.

In many ways, they may be regarded as the original divine physicians of the universe. Ayurvedic tradition reveres them as among the earliest teachers of the healing sciences.

**Why worship the Ashwini Kumaras?**



**Devotees pray to the Ashwini Kumaras for blessings related to:**

1. Health and recovery, from illness.
2. Fertility and conception.
3. Eye health and vision.
4. Vitality, strength, and rejuvenation

**Simple Ashwini Devata Pooja**

**Best time:** Brahma Muhurta (approximately 1.5 hours before sunrise). Tuesdays and days associated with Ashwini Nakshatra are considered especially auspicious.

**Preparation:**

- Face east, the direction of Surya.
- Light a ghee lamp with two wicks, symbolizing the divine twins.
- Offer white flowers such as jasmine or lotus.
- If available, place an image or symbol depicting horses or a chariot.

**Offerings (Naivedyam):**

- A mixture of milk, honey and ghee.
- White sweets such as kheer, peda, or sugar crystals.
- Medicinal herbs such as tulsi, neem, or turmeric.
- Fruits such as amla and pomegranate.

**Mantra:**

**Main mantra:**

Om Ashwinau Deva Deveshau
Surya Putrau Mahabalau
Yuvaam Vande Bhishajau Devaav
Aayur Dehi Shriyam Dehi

**Or the simple mantra:**

Om Ashwini Kumarabhyam Namaha

Chant 11, 21 or 108 times according to your devotion and convenience.

**Prayer:**

After chanting, offer a sincere prayer in your own words.

"O Ashwini Devatas, divine physicians of the gods, please bless me and my family with health, strength, vitality, and long life. May all suffering be reduced through your grace".

**Vrat (Optional Fast):**

For those seeking special blessings, a simple fast may be observed on Ashwini Purnima or during the month of Ashwayuja. Traditionally, devotees consume only milk and fruits until sunset.

**Temples Associated with Worship:**

Although standalone temples dedicated exclusively to the Ashwini Kumaras are rare, they are often worshipped alongside Surya or Dhanvantari.

1. Dhanvantari Temple, Arya Vaidya Sala, Kottakkal, Kerala.
2. Surya Narayana Temple, Arasavalli, Andhra Pradesh.
3. Suryanar Kovil, Kumbakonam, Tamil Nadu.
4. Many devotees also worship tem at home through images of the Ashwini Kumaras and Dhanvantari.

**An Important Note:**

Prayer and worship provide faith, hope, and mental strength. However, for any medical condition, professional medical advice and treatment should always be sought. Spiritual practices and modern medicine can complement one another. As the traditional saying reminds us:

**Vaidyo Narayano Harihi:** The physician is a manifestation of the Divine, and Divine grace often works through dedicated medical professionals.

**About the Author:** I would like to express my heartfelt appreciation for Sri Aduri Bhaskar garu, the author of this 37th book. He has dedicated his life to spiritual practice, yoga, and selfless service. Having received the blessings and guidance of many revered Gurus, he remains deeply rooted in the sacred Guru Parampara. Through his teachings, spiritual guidance, and Kriya Yoga instruction, he has helped many devotees on their spiritual journeys. His service is offered with compassion and sincerity, often without expectation of personal gain and frequently at his own expense.We are fortunate to have such a dedicated spiritual teacher living among us in Hyderabad, Telangana, serving humanity with humility, devotion, and affection.

**Closing Wishes:** I extend my best wishes to all readers of this book. May the wisdom, prayers, and spiritual practices contained within these pages bring peace, faith, strength, and divine blessings into your lives. May those seeking health find comfort, those seeking spiritual growth find guidance, and those longing for the blessings of family life receive divine grace according to God's will. May the blessings of the Ashwini Devatas, the Guru Parampara, and the Divine be with all.



# అశ్వనీ సూక్తము

## (కథా పరిచయము)

పూర్వము ధౌమ్యుడను ఋషి కలడు. ఒకనాడతడు ఉపమన్యుడను క్రొత్త శిష్యుని బిలిచి గ్రామములోని కుటుంబములవారి గోవులను కాచుకొని రమ్మనమని ఆజ్ఞాపించెను. అతనికి అన్నము పెట్టలేదు. గోవులను కాచుకొని సాయంకాలము ఎవరి గోవులను వారి కప్పజెప్పి తిరిగివచ్చిన శిష్యుని జూచి "ఈనాడేమి భుజించితివి?" అని ప్రశ్నించెను. "గోవుల పాలు త్రాగితి" నని అతడు బదులు జెప్పెను. "అట్లు త్రాగరాదు, అని మన గోవులు కావు కదా!" అని గురువు హెచ్చరించెను. కాని ఏమి చేయవలెనో చెప్పలేదు. మరునాటి సాయంకాలము శిష్యుడు "దూడలు పాలు త్రాగుతుండగా వచ్చిన పాల నురుగు త్రాగి కడుపు నింపుకొంటిని" అని చెప్పెను. "అది కూడ చేయరాదని" గురువు హెచ్చరించెను. మరునాడు గోవులను కాచుచు ఆకలి కోర్వలేక శిష్యుడు చెట్ల ఆకులను తినెను. అందు జిల్లేడు చెట్టును కూడ విరుచుకొని తినెను. జిల్లేడు పాలు కన్నులకంటి గ్రుడ్డివాడయ్యెను. అట్లే తడవుకొనుచు, గోవుల నదిలించుచు దారిలో నొక పాడుపడిన నూతిలో పడిపోయెను.

సాయంకాలము గురువు మిగిలిన శిష్యులతో అచటికి వెదకికొని వచ్చెను. నూతిలో నున్న శిష్యుని జూచి "అశ్వినీ దేవతలను స్తుతింపుము. నీకు దృష్టి కలుగును. తరుగని ఆహారము కూడ లభించును" అని చెప్పెను. అప్పుడు శిష్యుడు నూతిలో నుండి చేసిన స్తోత్రమే ఈ అశ్వనీ దేవతల స్తోత్రము. దీనికి మెచ్చి అశ్వినులు అమృతమయమైన ఖాద్యము నొకదాని నిచ్చి తినుమనిరి. అతడు తినక గురువునకు సమర్పించెను. గురువు మెచ్చి అనుమతింపగా ఉపమన్యుడు ఖాద్యమును తిని మరల దృష్టిని పొందెను. అమృతమయమైన విద్యనుకూడ పొందెను. ఆ విద్యయే జ్యోతిర్విద్య. అది వేదమునకు నేత్రము. అనగా ఈ విద్యను సక్రమముగ

నుపదేశము పొందినచో వేదమందలి రహస్యము లన్నియు బోధపడును. ఈ స్తోత్ర మంత్రము లన్నిటిలో ఈ విద్య దాగి యున్నది. దీనిని సక్రమముగా నుపదేశము పొంది ప్రతిదినము ఈ స్తోత్రము చేసుకొను వారికి వ్యాధులు నివారణమై ఆరోగ్యము చేకూరును. ఆయువు, ధైర్యము, బలము, జ్ఞానము, సుఖ సంపదలు కలుగును. ముఖ్యముగా కంటి జబ్బులు తగ్గిపోవును.

ఈ స్తోత్రము, ఉపమన్యుని కథయు వేదవ్యాస మహర్షిచే మహా భారతమున ఆది పర్వమునందు మొట్టమొదటి కథాంశములుగా ప్రచురింప బడినవి.

ఈ స్తోత్రమున పంద్రెండు శ్లోకము లున్నవి. అవి వేద మంత్రములు, ఋగ్వేద మందలి మంత్రముల పద్ధతిలోనే వేదవ్యాసుడు వీనిని దర్శించి యిచ్చెను. వ్యాసుని కాలమున ఈ మంత్రములకు కూడ వేదస్వరములతో కూడిన ఉచ్ఛారణము, సామవేద పద్ధతిలో స్వరప్రస్తారముతో గానము, ఋగ్వేద పద్ధతిలో మంత్రాక్షర మహిమ, యజుర్వేద పద్ధతిలో యజ్ఞము నందు ప్రయోగము, అథర్వణవేద పద్ధతిలో వైద్యశాస్త్ర చికిత్సాక్రమము ఉన్నట్లు తోచును. శ్వాసను నడుపుచున్న ప్రాణ స్పందన మనకు సామవేద మనియు కంఠము నుండి వచ్చు వైఖరీ వాక్కునకు ఋగ్వేద మనియు పేరు (ఛాందోగ్యోపనిషత్).

ఈ స్తోత్రమందు అశ్వినీ దేవతలు 'నాసత్యులు' అను పేర రెండు చక్కని పక్షులుగా దర్శింపబడిరి. వీరు సుపర్ణుని నుండి పుట్టిన యిద్దరు సుపర్ణులని చెప్పబడినది. ఋగ్వేద మందలి సుపర్ణ సూక్తమున ఈ సత్యము మొట్ట మొదటగా స్థాపింపబడినది.

ఈ గ్రంథమున ఈ వ్యాసుని స్తోత్ర మంత్రములకు తాత్పర్యములు, రహస్యార్థములును విప్పి చెప్పబడినవి. దీనిని శ్రద్ధతో అధ్యయనము చేసిన వారికి ఋగ్వేదమందలి సుపర్ణ సూక్తములను, అగ్నిసూక్తము మిగిలిన అశ్వినీ దేవతల మంత్రములను గ్రహించుటకు అర్హత కలుగును.



# అశ్వనీ దేవతల స్తోత్ర మంత్రములు

ప్రపూర్వగౌ పూర్వజౌ చిత్రభానూ గిరా వా శంసామి తపసా హ్యనంతౌ ।
దివ్యౌ సుపర్ణౌ విరజౌ విమానౌ అధిక్షిపన్తౌ భువనాని విశ్వా ॥ 1

హిరణ్యయౌ శకునీ సాంపరాయౌ నాసత్యదస్రౌ సునసౌ వైజయంతౌ।
శుక్రం వయంతౌ తరసా సువేమ్నా వధి వ్యయంతావసితం వివశ్వతః ॥ 2

గ్రస్తాం సుపర్ణస్య బలేన వర్తికాం అముంచతామశ్వినౌ సౌభగాయ।
తావత్సువృత్తౌ అనమంత మాయయా వసత్తమాగా అరుణాఉదావహన్॥ 3

షష్టిశ్చగావః త్రిశతశ్చ ధేనవః ఏకం వత్సం సువతీ తం దుహంతి ।
నానా గోష్ఠా విహితా ఏకదోహనాః తావశ్వినౌ దుహతో ఘర్మముక్థ్యమ్ ॥ 4

ఏకాం నాభిం సప్తశతా ఆరాః శ్రితాః ప్రదిష్వన్యా వింశతిరర్పితాఅరాః ।
అనేమి చక్రం పరివర్తతే అజరం మాయాశ్వినౌ సమనక్తి చర్షణీ॥ 5

ఏకం చక్రం వర్తతే ద్వాదశారం షణ్ణాభి ఏకాక్ష మృతస్యధారమ్ ।
యస్మిన్ దేవా అధి విశ్వేవిషక్తాస్తా వశ్వినౌ ముంచతో మా విషీదతమ్ ॥ 6

అశ్వినా విందుమమృతమ్ వృత్తభూయౌ తిరోధత్తామశ్వినౌదాసపత్నీ।
హిత్వా గిరిమశ్వినౌ గా ముదాచరంతౌ తద్వృష్టిమహ్నా ప్రస్థితౌ బలస్య ॥ 7

యువాం దిశో జనయథో దశాగ్రే సమానం మూర్ధ్ని రథయానం నియంతి।
తాసాం యాతమృషయో అనుప్రయాంతి దేవా మనుష్యాః క్షితి మాచరంతి॥ 8

యువాం వర్ణాన్ వికురుథో విశ్వరూపాన్ తేఅధిక్షిపంతే భువనాని విశ్వా ।
తే భానవో అ ప్యనుసృతాశ్చరంతి దేవా మనుష్యాః క్షితిమాచరంతి ॥ 9

తౌ నాసత్యా వశ్వినౌ వామహేమ స్ర జం చయా బిబృథః పుష్కరస్య।
తౌ నాసత్యా వమృతా వృథా వృతే దేవా స్తత్ప్రపదేన సూతే ॥ 10

ముఖేన గర్భం లభేతాం యువానౌ గతాసురేతత్ ప్రపదేన సూతే ।
సద్యోజాతో మాతరమత్తి గర్భ: తావశ్వినౌ ముంచథో జీవసేగాః ॥ 11

స్తోతుం న శక్నోమి గుణైర్భవంతౌ చక్షుర్విహీనః పథి సంప్రమోహః ।
దుర్గే హమస్మిన్ పతితో స్మికూపే యువాం శరణ్యౌ శరణం ప్రపద్యే ॥ 12

# మంత్రముల వివరణము

**మంత్రము-1**

**ప్రపూర్వగౌ పూర్వజౌ చిత్రభానూ**
**గిరావాశంసామి తపసా హ్యనంతౌ ।**
**దివ్యౌ సుపర్ణౌ విరజౌ విమానౌ**
**అధిక్షిపన్తౌ భువనాని విశ్వా ॥**

**తాత్పర్యము:**

జంట పక్షుల రూపమున నున్న దివ్యమూర్తులైన అశ్వినీ దేవతలను నా తపోమయములైన వాక్కులతో శ్రద్ధగా ప్రశంసించెదను. వారు అందరికన్న మొదటివారు, మొదలు పుట్టినవారు. రంగుల, కిరణముల రూపమున ప్రత్యక్షమగువారు. ధూళి అంటని అనంత మూర్తులై ఈ సమస్త లోకముల యందు అధిష్ఠించి లోకములను కదిలించుచు ప్రయాణము చేయుచున్న విమానములవలె నున్నారు.

**వివరణము:**

అందరికన్న ముందున్నవారు, ముందు పుట్టినవారు అనగా సృష్టి ఆరంభముయొక్క వైభవమే వీరి రూపము. చిత్రభానువు లనగా రంగుల కాంతులు. సూర్య మండలములు పుట్టక ముందే, సూర్యులకు గూడ ఉత్పత్తి కారణములైన రంగుల కిరణములుగా దేశము, కాలము రూపమున వెలువడుచున్న దేశకాలాతీతులైన దేవతలు వీరు. వీరు ప్రతిదినము సూర్యోదయమునకు ముందు రంగుల కిరణములుగా మనకు దర్శన మిత్తురు. సువర్ణులు అనగా చక్కని రెక్కలతో నలంకరింపబడినవారు. అహోరాత్రములు, కృష్ణ శుక్ల పక్షములు, ఉత్తర దక్షిణాయనములు, జాగ్రత్ సుషుప్తులు, ఉచ్ఛ్వాస నిశ్వాసములు, జనన మరణములు, సృష్టి ప్రళయములు మున్నగు జంటల రూపమున వీరి రెక్కలు కదలుచుండును. అప్పటికి లోకము లింకను ఏర్పడలేదు కనుక ధూళి అంటదు. విరజములు అనగా రజోగుణము లేనివి అని గూడ అర్థము. విమానములు అనగా



ఆకాశ మార్గమున యానము చేయు సాధనములు, అంతేకాక విశేషములైన మానములను పుట్టించు వెలుగులు. వీరి నుండియే చోటులోని కొలతలు, కాలముల కొలతలు పుట్టుచుండును.

ఋగ్వేదమున అశ్వినీ దేవతల మంత్రములు చాలా కలవు. దాని కన్నిటికిని సమన్వయమైన ఏకత్వమును బోధించునట్టి సుపర్ణ సూక్తమున్నది. (1-164) అందలి మంత్రములలోని దర్శనమునకు పరిపూరకముగా వేదవ్యాసుడు ఈ మహా మంత్రమును మహాభారతమున ప్రసాదించెను. దీనిని అర్థము చేసుకొన్నచో సుపర్ణసూక్తములోని సమస్యలు, సమన్వయ ములు బోధపడును.

**దివ్యౌ సుపర్ణౌ విరజౌ విమానౌ:**

దివ్యౌ అంటే ఆకాశములో సంచరించేది అనే మనలోని ప్రాణమయ కోశము సూక్ష్మ శరీరము ఈ ఒక్క చరణములోనే నిద్రాస్థితి గురించి, ప్రాణమయ శరీరము గురించి, ధ్యాన స్థితి గురించిన రహస్యాలు సూక్ష్మంగా ఈ మంత్రంలో ఉన్నాయి. వాటిని వివరంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. సుపర్ణౌ అంటే పగలు, రాత్రి ఏలా ఉపయోగించుకోవాలో ఉంది అదే నిద్రాస్థితి.

**నిద్రాస్థితి:** మీరు పీల్చుకునే 'శ్వాస' మొత్తం మీ జీవితాన్ని మార్చేస్తుంది అన్నది మీకు ముందు తెలవాలి. అదే 'విశ్వాసం' అంటే విశేషమైన శ్వాస పరిజ్ఞానము కలవాడు అని అసలు అర్థం. ఇప్పుడు విశ్వాసం మీ ప్రాణం మీద మీ శ్వాస మీద మీకు ఉండాలి. తద్వారా ప్రాణ రహస్యం మీ యొక్క సూక్ష్మదేహ పరిజ్ఞానము మీకు అనుభవంలోకి వస్తుంది.

**ఫస్ట్ స్టెప్:** సాధనలో ప్రాణాయామంలో మీరు మొట్టమొదట నేర్చుకోవలసినది ఏమిటంటే నిద్రపోతున్నప్పుడు మీ శ్వాస వేగం ఎలా ఉంటుందో ఆ వేగంతో శ్వాస పీల్చుకోవటం పగలు కూడా నేర్చుకోవాలి. ప్రతి వాళ్ళకి వాళ్ళ రిధమ్ ఉంటుంది. అందుకే మనం వేరు వేరుగా జన్మించాము.

అంచేత ఇప్పటి నుంచైనా మీ శ్వాసను మార్చుకోండి. డీప్ శ్వాస తీసుకుని నెమ్మదిగా గాలి వదలటం అన్నది నేర్చుకోండి. ఈ ప్రయత్నంలో సాధన చేయగా చేయగా లోపలికి వెళ్ళే శ్వాస బయటకు వచ్చే శ్వాస సమానం అవ్వాలి. అంటే అర్థం సమాన ప్రాణంగా మారాలి. నాభి వరకూ మీ ప్రయత్నం లేకుండానే వచ్చి వెళ్తు ఉండాలి. అది గమనించండి.

నిద్రాస్థితిలో మెలకువగా ఉండేవాడు రాముడు. నిద్రాస్థితిలో హాయిగా నిద్రపోయే మనమందరం కుంభకర్ణులమే. నిజానికి ఆధ్యాత్మిక సాధన కాని, వైజ్ఞానిక సాధన కాని (పగలు, రాత్రి సైంటిస్ట్ కష్టపడుతున్నాడు అంటాం) నిద్రాస్థితిలోనే ఎక్కువగా జరుగుతుంది.

**జాగ్రద్-స్వప్న- సుషుప్తి/నిద్రాస్థితి:**

సహజంగానే మనం జాగ్రదవస్థకి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తాం. అది ఉచితమేమో కూడ. కాని ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞులు ఆ నిద్రాస్థితిని కారణజగత్తు అంటారు. నిద్రాస్థితే ఈ సంపూర్ణ సృష్టికి కారణం, The cause. దేన్నయితే మనం నిద్ర అంటున్నామో, దేన్నయితే మనం అజ్ఞానం అంటున్నామో, దేన్నయితే మనం చీకటి అంటున్నామో ఆ స్థితే అన్నిటికీ మూలకారణం The root cause. కనుక సాధకులు ఈ మూడు అవస్థలలో నిద్రాస్థితికి ప్రాముఖ్యత నివ్వాలి.

చాలామంది సైంటిస్ట్‌ల యొక్క జీవిత చరిత్రలలో ఇలా వ్రాసు కున్నారు. వాళ్ళు కనిపెట్టిన అమోఘమైనటువంటి రీసెర్చ్‌లు అన్నీ నిద్రలోనే కనిపెట్టాము అని. ఈ స్థితినే మన ఋషులు యోగ దర్శనం అన్నారు. ఆధ్యాత్మిక జగత్తులో మనం చేసే తప్పు ఏమిటంటే భౌతిక జగత్తులో మేలుకొని చేస్తున్నాం. అది సాధన అంటున్నాము. అది సరిపోదు. కనుక మీ సాధన మీ నిద్రలోకి వెళ్ళాలి. నిద్రలోకి వెళ్ళని సాధన సాధన కానేకాదు. దీన్నే భగవద్గీతలో

**యానిశా సర్వ భూతానాం తస్యాం జాగర్తి సంయమీ**
**యస్యాం జాగ్రతి భూతాని సానిశా పశ్యతో మునేః** **2-69**



సామాన్యులకు రాత్రి చీకటిగా ఉంటుంది. కానీ జ్ఞాని దానియందు మెలకువగా ఉంటాడు. సామాన్యులకు మెలకువలో నుండు ప్రపంచాలు స్థిత ప్రజ్ఞుడికి అంధకారమైన రాత్రితో సమానం.

**సంయమం:** దాన్నే ఏకాగ్ర చిత్రం అనండి. కాన్సన్‌ట్రేషన్ అనండి. సమాధి అనండి. మీరు ఏ పని ఎప్పుడు చేస్తున్నారో దాన్ని ఏకాగ్రతతో చేయండి. దాని మీద మాత్రమే మీరు కాన్సన్‌ట్రేషన్ పెట్టండి.

సంయమి అంటే సమ్యక్ శ్రవణం అన్నారు బుద్ధభగవానుడు. ముందు మనం ఎదుటి వాడు చెప్తున్నదేదో జాగ్రత్తగా విని తర్వాత దాన్ని పరిశీలిద్దాం అనేది సంయమి అనే పదం యొక్క అర్థం. ముందే ఏర్పడుచున్న అభిప్రాయాల్ని కొంచెం ప్రక్కన పెట్టండి.

ఈనాడు ఉన్నటువంటి మొత్తము బాధలకి కారణము ఏమిటంటే, నిద్రాస్థితిని మనం కరెక్ట్‌గా ఉపయోగించుకోవటంలేదు.

నిద్రాస్థితి అంటే, మనం బాహ్య జగత్తుతో సంబంధం పెట్టుకునే ఇంద్రియాలన్నీ కూడా అంతర్ముఖం అయిపోయినప్పుడు, బాహ్య జగత్తు యొక్క స్మృతి మనలో లేనప్పుడు ఆకాశమార్గంలో అంటే సూక్ష్మంగా సంకేతాలు, సూచనలు అందుతాయి గురువుల ద్వారా/దేవతల ద్వారా.

పురాణాలలో ఉన్నటువంటి కథల్ని కనుక మనం జాగ్రత్తగా అర్థం చేసుకోగలిగితే, అవి సంకేతాలుగా మారి మన నిద్రాస్థితిలో ఉన్నటువంటి సంస్కారాలను మారుస్తాయి.

**అసలు మొత్తం మన వేదం ఆధ్యాత్మిక శాస్త్రం ఆ సంకేతాలలో ఉంది.** సంస్కారాలను మనం సంకేతాలుగానే పట్టుకుంటాం తప్ప యధాతథంగా పట్టుకోలేము.

**అధిక్షిపన్తౌ భువనాని విశ్వా:**

సమస్తమయిన లోకాలను అధిష్టించి కదిలించుచున్న శక్తులే అశ్వనీ దేవతలు. మనకున్న భువనాలు మొత్తము 14 లోకాలు. వీటినే చతుర్దశ

భువనాలు లోకాలు అంటారు. పురాణాల్లో చెప్పుకునే ఆ 14 లోకాలు బయట వున్నట్లుగానే మానవ శరీరంలోనే ఉన్నాయి. మీకు కంటికి కనిపించే బాహ్య జగత్తులో ఏమున్నాయో అవి అన్ని మన శరీరంలోనే ఉన్నాయి అనేది బాగా గుర్తుంచుకోండి. ఆ 14 లోకాలు మనలో ఈ విధంగా ఉన్నాయి. 5 కోశాలు, 6 చక్రాలు, 3 గ్రంధులు (5+6+3=14) ఈ మూడింటికి కావలసిన విజ్ఞానం దొరుకుతూ ఉంటే అది ఒక ఆధ్యాత్మిక పుస్తకం అన్నది గుర్తుంచుకోండి. ఈ సైన్స్‌ని తెలుసుకునే ప్రయత్నం చేయండి. ఇదే మన సిలబస్.

పంచకోశాలు అంటే అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలకు సంబంధించిన జ్ఞానం రావాలి.

షట్చక్రాలు గురించి మీకు తెలియాలి. ఇక్కడ షట్ చక్రాలంటే 5 ఇంద్రియాలు+ మనస్సు. ఈ ఆరింటిని పైవి కంట్రోలు చేస్తాయి. మూడు గ్రంధులు గురించి తెలవాలి. గ్రంధులు అంటే Bonds. ముడి మనమే అజ్ఞానంలో అల్లుకున్నవి. లలితా సహస్రంలో ఈ గ్రంథుల గురించి ఉన్నాయి.

**బ్రహ్మగ్రంధి:**

మూలాధారైక నిలయం బ్రహ్మగ్రంధి విభేదినీ, దీన్నే మూల బంధం అశ్వనీముద్ర అంటారు. దీని లక్షణం క్రొత్త క్రొత్త పరిస్థితులను సృష్టించే గుణం. The bond of creativity.

**విష్ణుగ్రంధి:**

మణిపూరాంత రుదితా విష్ణుగ్రంధి విభేదిని. ఉన్న పరిస్థితిని పరిపోషించే గుణం. The desire to rule.

**రుద్రగ్రంధి:**

ఆజ్ఞాచక్రాంతరాళస్థా రుద్రగ్రంధి విభేదిని. ఉన్న పరిస్థితిని నాశనం చేసే గుణం. The desire to destroy. పై మూడు గుణాల్ని బ్రేక్ చేయటమే



గ్రంధి భేదము. వీటినే ఇంకొక విధంగా చెప్పాలి అంటే సత్త్వ రజస్తమో గుణాలు అంటారు.

మొత్తం ఆధ్యాత్మికత ఈ 14 మీదే తిరుగుతూ ఉంటుంది. దానికి ఎవరు ఎన్ని పేర్లు పెట్టినా వీటి గురించే మనం తెలుసుకుంటాం అని గుర్తుంచుకోవాలి.

జీవితాన్ని సమగ్రంగా తెలుసుకోవటం/అర్థం చేసుకోవటం అంటే ఏమిటంటే అనంతాన్ని పూర్తిగా అర్థం చేసుకోవటం అని స్వామి వివేకానంద నిర్వచించారు.

అశ్వినీ దేవతలు అంటే శ్వాస అని చెప్పుకున్నాము. ఈ శ్వాస మీరు పీలుస్తున్నప్పుడు మీకు కావలసిన అలవాట్లు చేసుకోవటం ఎంత సింపులంటే, కళ్ళు మూసుకుని కూర్చుని శ్వాస లోపలకి వెళ్తున్నప్పుడు గాలితోపాటు ఆ భావన లోపలకి వెళ్ళాలి. నాలో జ్ఞాపకశక్తి పెరుగుతోంది. నాలో అద్భుతమైన ధారణ జరుగుతోంది అనే భావన చేసుకోవాలి. ఇదంతా చేసుకోవటం కష్టం కనక డైరెక్టుగా గాయత్రి మంత్రాన్ని భావనతో చేసుకుంటే ఇదంతా జరిగిపోతాయి.

అందుకే దానిని వేదమాత, దేవమాత, విశ్వమాత అన్నారు. ఇందులో చెప్పే కొన్నే కాకుండా అన్నీ మీలో దూరిపోవాలి అంటే గాయత్రి మంత్రం యొక్క భావాన్ని అనుకుంటూ ఆ శ్వాసను పీల్చుకో గలిగితే మొత్తం మార్పు వస్తుంది. నా మనోవాక్కాయ కర్మలలో ఆ శ్రేష్ఠమైన సవితా తేజస్సు అజ్ఞానాంధకారాన్ని పోగొట్టే ఆ దివ్యమైన శక్తిని ధారణ చేస్తున్నాను అని గాలి పీల్చుకోండి. తర్వాత నాలో ఉన్న చీకటిని, నాలో  ఉన్న వ్యసనాలను, నాకు నచ్చని గుణాలను వదిలేస్తున్నాను. **ఈ ప్రక్రియ ప్రాణాయామం అంటాం.** యజ్ఞ ప్రక్రియలో ముందు ప్రాణాయామ మంత్రాలు చదువుతాం. నిజంగా ఈ భావంతో రోజు మూడుసార్లు చెయ్యండి. నిద్రలేవగానే దీనిని అనుకోండి శ్వాసకి భాష తెలియదు. మీ భావం తెలుస్తుంది.

రంగులు, కిరణముల రూపములో ప్రత్యక్షమగువారు, ధూళి అంటని వారు, అనంత మూర్తులూ, సమస్త లోకములను అధిష్టించి లోకములను కదిలించుచూ ప్రయాణము చేయుచున్న విమానముల వలె ఉన్నారు. మొదటి శ్లోకంలో రెండు చెయ్యాలి. 1. శివ ప్రిన్సిపుల్. సమయాన్ని బాగా వినియోగించడం నేర్చుకోండి. సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం, ఇంద్రియాలను ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకోవటం, తర్వాత ఆలోచనలను ఎలా కంట్రోల్‌లో ఉంచుకోవాలో నేర్చుకోవాలి. అసలు అవసరం లేనప్పుడు ఆలోచించటం మానుకోగలగాలి. 2. డబ్బుని సవ్యంగా ఉపయోగించటం నేర్చుకుంటూ, శ్వాస ద్వారా మంచి భావనలను తీసుకెళ్తూ మనలో ఉన్న చెడు భావనలను వదిలేయాలి అనే సాధన మొదటి సూక్తంలో ఉంది.

**మంత్రము-2**

**హిరణ్మయౌ శకునీ సాంపరాయౌ**
**నాసత్యదస్రౌ సునసౌ వైజయంతౌ ।**
**శుక్రం వయంతౌ తరసా సువేమ్నా**
**వధి వ్యయంతా వసితం వివస్వతః ॥**

**తాత్పర్యము:**

నాసత్యుడు, దస్రుడు అనబడు అశ్వినీ దేవతలు బంగారు రంగుగల పిట్టల జంటగా ఎగురుచుందురు. ముక్కులు అందముగా నుండును. వీరు విజయమును సూచించు శకునములు. తమ రెక్కలే మగ్గమునందలి పడుగు పేకలుగా కదలించుచు, సూర్యుని వలన కలుగునట్టి వెలుగు నీడలను, తెల్లని నల్లని నూలు పోగులతోడి వస్త్రములవలె నేతపని చేయుచున్నారు.

**వివరణము:**

నాసత్యులు అనగా (న+అ+సత్) సృష్టి అస్తిత్వమునందు, నాస్తిత్వము నందు కూడ అస్తిత్వము కలవారు. భావము, ఆభావము అను రెండింటికిని



మూలమైన ఆకాశము వంటివారు (సత్యము, అనృతము కలసి మా దృష్టిలో సత్యము' అని వేదమార్గము. దీని నెరుగనిదే సృష్టి యొక్క సనాతనత్వముగాని, అంతర్యామి యొక్క శాశ్వతత్త్వముగాని భోధపడవు. వేదములేని వేదాంతము ఇటుకలు లేని మేడ).

**దస్రుడు అనగా విభాగములు చేయువాడు.**

సాంపరాయులు అనగా (సం+పర+అయ) తమకన్న వేరుగా లోకములను వెలువరించునట్టి ప్రయాణము కలవారు.

నాసత్యుడు, దస్రుడు అశ్వినీ దేవతల పేర్లు. నాసత్యుడు అనే అశ్వినీ దేవతాశక్తి సాయంత్రం కనిపిస్తుంది. దస్రుడు అంటే ప్రొద్దున్న పనిచేసే అశ్వనీదేవత. రాత్రి పనిచేసే అశ్వినీదేవత నాసత్యుడు అనేది అర్థం తెలియక సత్యము వైపు ప్రయాణించటమే ఆధ్యాత్మికత అనే ఒక తప్పుడు అవగాహన మనస్సులో ఉంది. తప్పు ఒప్పు అనేది మానవులకు మాత్రమే ఉంది. మిగతా జీవ జంతువులకు తప్పు, ఒప్పు అన్న ప్రశ్న లేదు. ఈ గందర గోళమంతా మనమే సృష్టించుకుని దాంట్లో (తప్పు, ఒప్పు) మనం పడిపోతున్నాం. తప్పు, ఒప్పు రెండు కూడా సత్యం యొక్క భాగాలే అని తెలిసున్న వాళ్ళకే వేదాలు అర్థమవుతాయి తప్ప, సత్యమైన మార్గాన్ని ప్రయత్నిస్తాను అంటే అసత్యమైన భాగాన్ని వదిలేసినట్టు కదా. సత్యమైన మార్గాన్నే ప్రయాణము చేస్తాను అనే నియామాన్ని కనక మీరు తీసుకుంటే దాని అర్థం ఏది మీరు సత్యం కాదు అనుకుంటున్నారో, ఏది అసత్యమని మీరు అనుకుంటున్నారో ఆ భాగాన్ని వదిలేసినట్టే అవుతుంది. అది పూర్ణత అవదు. ఋషులు చెప్పే ఆ సత్, అసత్ అనేది అగ్ని దేవతల స్థాయిలో చెప్తున్నారు. వేదవిజ్ఞానంలో మీరు మొట్టమొదట నేర్చుకోవలసింది ఇది. తప్పు ఒప్పు రెండు ముఖ్యం కాదు. ఏది అవసరమో అది ముఖ్యం. అవసరం అనేది పరిస్థితులను బట్టి మారిపోతూ ఉంటుంది.

## అశ్వినీ దేవతల ద్వారా ఏర్పడు సూర్యోదయ సూర్యాస్తమయాల ప్రాముఖ్యత

ప్రతిరోజు కొత్త రోజు ఏర్పడుతూ ఉంటుంది. ఈ సూర్యోదయం అనేది సనాతనమైన, శాశ్వతమైనది. నిరంతరం జరిగే ప్రక్రియ. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం లోపల జరిగే శ్వాసలో మార్పులను అశ్వినీ సూక్తంలో చదువుకుంటున్నాము.

సూర్యోదయ సూర్యాస్తమయాల్లో మానవ శరీరంలో కలిగే మార్పు అశ్వినీ దేవతల వల్ల ఎలా జరుగుతుందో ఈ శ్లోకం ద్వారా వివరించారు వ్యాసుల వారు మనకి. మన మనవ దేహంలో ప్రధానమైన అంశం "మానవ మెదడు" (Human Brain). మానవ మెదడును "సర్వ శక్తిమంతుడైన దేవుడు (ఈశ్వరుదు) అని కూడా అంటారు. పాలపుంత మిల్కీవేలో ఏర్పడిన మెర్క్యురీ కణాలు మానవుల మధ్య మెదడులోని ఆత్మ అణువు లేదా అంతరిక్ష అణువును (Single Atom) ఏర్పరుస్తాయి. మానవ శరీరాన్ని సృష్టించేది ఆత్మ అణువు. అయితే ఆత్మ అణువులు వాస్తవానికి అంతరిక్షంలో ఏర్పడతాయి. మన తల మెదడును రక్షిస్తుంది. ఆత్మ అణువు మెదడులో నివసిస్తుంది. అయితే దాని గతికి శక్తి అయస్కాంత తరంగాల నుండి పొందబడుతుంది. ఆత్మ అణువు లక్షలాది పాదరసం కణాలతో కూడిన స్థల అణువు. ప్రతి పాదరసం కణం అనంత అయస్కాంత శక్తితో ఏర్పడింది. అత్యున్నత పాదరసం శక్తినే "ప్రేమ" అని పిలుస్తారు. భగవంతునిలో ఉన్నది ఆ ప్రేమయే. దాన్నే అనుగ్రహం అని కూడా అంటాం. దైవత్వం అంటే తీవ్రమైన అద్భుతమైన అయస్కాంత శక్తి తప్ప మరొకటి కాదు.

అత్యున్నత పాదరస శక్తిని "ప్రేమ" అని పిలుస్తారు. కాబట్టి మాతృత్వం అంటేనే "ప్రేమ". ప్రేమ మాత్రమే అయిన అయస్కాంత శక్తి తల్లికి బిడ్డను నవ మాసాలు మోయడానికి మరియు ప్రసవించడానికి అవసరమైన శక్తిని ప్రకృతి అందిస్తుంది, ప్రేమరూపంలో.



మన దేహంలోని ప్రదాన భాగమైన మెదడు (Brain) కేసుకోసం ఇందనం సూర్యోదయానికి ముందు భూమికి చేరుకునే ఖనిజ శక్తిలో సమృద్ధిగా కనిపిస్తుంది.

The fuel for the soul derived 48 minutes before sunrise is transformed as the energy for the cranium or brain case. Therefore it is quite natural that infacts stay awake at this time. In order to receive this abundant energy.

సూర్యోదయానికి 48 నిమిషాల ముందు మనలోని ఆత్మకోసం పొందిన ఇంధనం మెదడు కేసు కోసం శక్తిగా రూపాంతరం చెందుతుంది. అందువల్ల ఆ సూర్యోదయం ముందు అందరూ ఆ అనంతమైన సహజసిద్ధమైన శక్తిని పొందటం కొరకు మేల్కొని ఉండడం చాలా మంచిది. ఉదయం సూర్యుని ద్వారా భూమికి అందే ఈ కాల్షియంలో ప్రధాన భాగం ఖనిజమైన వెండి నుండి పొందబడుతుంది. మరియు సూర్యోదయ సమయంలో పాదరసంలో ఖనిజశక్తి సమృద్ధిగా కనిపిస్తుంది. అది మన కళ్లకు చాలా మంచిది.

Similarly, 48 minutes before sunset (Evening) the calcium mineral energy reaches the earth. However, this energy will be a derivate from mineral gold. The calcium mineral energy serves as the fuel for two types of functionalities namely the fuel for the skull as well as for the bones in the body. This calcuim energy is responsible for the rise in earth's temperature.

So morning sunrise energy is useful for our brain skull. The evening sunset energy is useful for our bones in the body.

సూర్యాస్తమయానికి 48 నిమిషాల ముందు కాల్షియం ఖనిజశక్తి భూమికి చేరుకుంటుంది. ఈ సూర్యాస్తమయశక్తి ఖనిజ బంగారం యొక్క ఉత్పన్నానికి దోహదపడుతుంది. సూర్యునిలో ఈ రెండు రకాల కాల్షియం ఖనిజ శక్తి ఉందని గమనించాలి. ఒకటి ఖనిజమైన వెండి ఉదయ సూర్యోదయం వల్ల మన మెదడుకి ఉపయోగపడుతుంది. సాయం

సూర్యాస్తమయ శక్తి మన ఎముకలకి ఇంధనంగా ఉపయోగపడుతుంది. ఈ రకంగా కాల్షియం ఖనిజ శక్తి రెండు రకాల కార్యాలకు ఇంధనంగా పని చేస్తుంది. ప్రకృతి ద్వారానే మనిషికి కావలసిన ఖనిజాలు అందేలా ఏర్పాటు చేశాడు భగవంతుడు. అదే భగవత్ అనుగ్రహం.

మానవ మెదడు ఆత్మ పరమాణువు యొక్క సీటు లాంటిది. కపాలం గట్టిగా మరియు ధృడంగా ఉంటే ఆత్మ పరమాణువు మెదడులో బాగా రక్షించబడుతుంది. ఆత్మకణాలు మెదడులో సులభంగా ప్రయాణిస్తాయి. కపాలం తగినంత బలంగా ఉన్నప్పుడు, జ్ఞానం మరియు బుద్ధి సమృద్ధిగా పుడుతుంది. ఆత్మ పరమాణువు నుండి అయస్కాంత శక్తి శరీరం యొక్క మిగిలిన భాగాలకు కూడా ప్రయాణించగలుగుతుంది.

కనుక ఈ మానవ శరీరానికి కావలసిన మరియు భూమికి కావలసిన పాదరసం, ఖనిజములు సూర్యోదయ, సూర్యాస్తమయాల వల్ల అశ్వినీ దేవతల వల్లనే ఈ ప్రక్రియ జరుగుతుంది. ఆ సమయంలో ఈ స్తోత్రాన్ని పఠించడం ద్వారా మన శారీరక ఆరోగ్యాన్ని సంపూర్ణంగా పొందవచ్చు.

**మంత్రము-3**

**గ్రస్తాం సుపర్ణస్య బలేన వర్తికాం**
**అముంచతా మశ్వినౌ సౌభగాయ।**
**తావత్సువృత్తౌ అనమంత మాయయా**
**వసత్తమాగా అరుణా ఉదా వహన్ ॥**

**తాత్పర్యము:**

సుపర్ణుని సామర్థ్యమున ఈ జీవుల ప్రవర్తన అంతయు దీపపు వత్తి కాలిపోయినట్లు నిద్రలోనికి లీనమగుచున్నది. అట్టి జీవుల ప్రవర్తనను మరల లోక సౌభాగ్యమునకై వ్యక్తము చేయువారుగా అశ్వినీ దేవతలు ప్రవర్తించుచు ఆనందముతో సద్వృత్తము గలవారై దర్శన మిచ్చుచున్నారు. జీవులకు చక్కని వసతులు కల్పించుట కొరకై ఎర్రని కిరణముల మూర్తులై పై కెగురుచు, మరల దిగువకు వంగుచు పరుగెత్తుచున్నారు.



**వివరణము:**

సుపర్ణుడు అవ్యక్తము నుండి వ్యక్తము లోనికి సృష్టిని వెలువరించుటకై అంతర్యామిని తన రెక్కలపై కొనివచ్చుచున్నట్లు సుపర్ణ సూక్తమున వర్ణింపబడినది. అతని సామర్థ్యమున జీవుల ప్రవర్తనములు మరల దేవునిలో లీనమగును. అట్టి సృష్టి స్వభావములను మరల వెలువరించుటకు అశ్వినులు ఎర్రని కిరణముల రూపమున పిట్టలై ఆనందముతో నెగురుచున్నారు. వారు లోక సౌభాగ్యమూర్తులు, చక్కని వృత్తము కలవారు. వృత్త మనగా ప్రవర్తనము, అంతేగాక వృత్తాకారమైన సూర్యోదయాస్తమయముల గమనము, గ్రహగతు లన్నియు వృత్తాకారములై ఉదయాస్తమయములను పొందుచున్నవి.

ఈ గ్రహములు ఉదయమున తూర్పున నుండి మీదికి ఆరోహించుచున్నారు. సాయంకాలమున గూటికి చేరు పిట్టలవలె వంగి పడమటి దిక్కుగా పరుగెత్తుచున్నారు. వర్తిక అనగా ప్రవర్తన మనియు, వృత్తి అనియు గూడ అర్థము.

ఈ అశ్వినీ సూక్తము మనల్ని వ్యక్త స్థితినుంచి అవ్యక్త స్థితిలోకి తీసుకువెళ్తుంది.

**"ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే ।**
**స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః ॥ భ.గీ. 4.28**

యజ్ఞము అంటే వ్యక్తముగా ఉన్నది అవ్యక్తముగా మారుట, అవ్యక్తముగా ఉన్నది వ్యక్తముగా మారుట. ఇది మీరు ఎప్పుడు అర్థం చేసుకోగలుగుతారో అప్పుడే అగ్నిని మీరు ఉపయోగించుకుంటారు తప్ప లేకపోతే అగ్నిని ఉపయోగించుకోలేరు. వంటలో కూడా మీరు చేసేది అదే. ఆ ఉదాహరణే చాలా సార్లు ఎందుకిస్తానంటే నిజమైన అవ్యక్త స్థితిలో ఉన్నదానిని వ్యక్తస్థితిలోకి తెచ్చేది అదే. మీరు రకరకాల వంటలు ఊహిస్తారు. సూక్ష్మ జగత్తంటే మీ ఊహాలే. మీ ఆలోచనలనే ఋషులు సూక్ష్మజగత్తని చెప్పారు. ఏదో ఒక వంటకం చేద్దామనుకున్నారు. అది వ్యక్తస్థితిలోకి

రావాలంటే మీరు అగ్నిని ఉపయోగించుకోవాల్సిందే. అంతేకాదు మీరు ఏ వంటను తయారు చేయాలనుకున్నారో దానికి తగిన కాలాన్ని కూడా ఉపయోగించాలి. అర్థమయ్యింది కదా, వ్యక్త స్థితిలోది అవ్యక్తానికి, అవ్యక్త స్థితిలోది వ్యక్త స్థితిలోకి రావటానికి చేసే ప్రయత్నమే ఇదంతా. సత్యయుగము అనేది ఎక్కడో లేదు అవ్యక్తస్థితిలో అంతరిక్షంలోనే ఉంది.

ద్వాపర యుగము ఎక్కడో లేదు. అంతా కూడా అవ్యక్త స్థితిలో ఉన్నప్పుడు లీనమైపోయిందంటాం. వ్యక్త స్థితిలోకి వచ్చినప్పుడు ప్రత్యక్షమైన దంటాం. సృష్టి ఆరంభించింది అంటాం. రాత్రిళ్ళు కూడా మనము అవ్యక్త స్థితిలోకి వెళ్ళిపోతున్నాం. ప్రతి వ్యక్తి నిద్రపోయినప్పుడు అతడొక్కడికే సృష్టి లేదు మళ్ళీ లేవగానే సృష్టి అంతా వస్తుంది. లేచిన మరుక్షణమే సృష్టి వస్తుంది. పడుకుంటాడు, లీనమైపోతాడు అవ్యక్త స్థితిలోకి వెళ్ళిపోతాడు. మళ్ళా నిద్రలేవగానే వ్యక్త స్థితిలోకి వస్తాడు. అవ్యక్త స్థితిలోకి, వ్యక్త స్థితిలోకి వెళ్ళటానికి సూర్యోదయ, సూర్యాస్తమయమపుడు వచ్చే రెండు రంగు లున్నాయి. వాటినే అశ్వినీ దేవతలు అంటాం. ఇందాక చదివాం అశ్వినీ దేవతలు రంగులు, వెలుగులు, ధ్వనుల రూపంలో బయట కొస్తాయని. అంచేత సూర్యోదయమవుతున్నప్పుడు ఉండే రంగు, అప్పుడు వచ్చే పక్షుల యొక్క కిలకిలా రావములు, అప్పుడు కనిపించే రకరకాల రంగులు మీరు అప్పుడు ఆకాశం వంక చూస్తే అశ్వినీ దేవతల భాష మీకు అర్థమవుతుంది. దానివల్ల మీరు నిద్రపోతున్నా అవ్యక్తస్థితిలో ఉన్న మీ చేతనత్వము మెల్లగా వ్యక్తస్థితిలోకి వస్తుంది.

**మంత్రము-4**

**షష్టిశ్చగావః త్రిశతశ్చ ధేనవః**
**ఏకం వత్సం సువతీతం దుహంతి ।**
**నానాగోష్ఠా విహితా ఏకదోహనాః**
**తా వశ్వినౌ దుహతో ఘర్మ ముక్థ్యమ్ ॥**



**తాత్పర్యము:**

మూడు వందల అరువది గోవులు, ఒకే దూడను ప్రసవించి పాలిచ్చుచున్నవి. అశ్వనీదేవతలు ఆ గోవులను అనేక గోష్ఠముల యందు గుంపులుగా తీర్చి ఒకే పొదుగు నేర్పరచి ఎండ వేడిమిని ఆహారముగా పిండుచున్నారు.

**వివరణము:**

గోవు లనగా నీరు త్రాగి క్షీరము లిచ్చునవి యని నిర్వచనము. అట్లే నీటిని ఆవిరి చేసి మేఘములను వర్షింపచేయు ధర్మము వలన సూర్య కిరణములు వేదఋషుల పరిభాషలో గోవు లనబడుచున్నవి. "గచ్ఛతి ఇతి గౌః" అని యాస్కమహర్షి నిరుక్తమున ఉపదేశించెను. సూర్యుని చుట్టును ఏర్పడుచున్న వెలుగుల దారు లనియు, గ్రహముల గమనమునకు కక్ష్య లేర్పరచునవి అనియు దీని భావము. అట్టివి 360 భాగాలు మన చుట్టునున్న చోటులో ఏ బిందువు నందైనను దాగియుండును. ఈ దాగి యుండుట సాధ్యులనబడు స్థితి, అట్టి సాధ్యులు సిద్ధు లనబడు దేవతలుగా వ్యక్త మగుటయే ఆకాశమున సూర్యగోళ మేర్పడుట. ఏర్పడిన సూర్యుని చుట్టును 360 చైతన్య విభాగములు దేవతలుగా పనిచేయును. వానినే వేద శాస్త్రమున గోవులు అందురు. పామరులు వానినే కోణములు అందురు. Angle అను పదమునకు కూడ Angel అను పదము మూలమని భాషాచరిత్ర చెప్పుచున్నది. ప్రాచీనుల శాస్త్రము నుండి మాటుబడిన నవీన విజ్ఞానమున దేవతలు అను సృష్టి ప్రజ్ఞలను దర్శించు శక్తి పోయినది. వేదభాషలో చెప్పబడిన ఈ 360 గోవులే ఒక వత్సము (దూడ) ను ప్రసవించుచున్నవి. ఇచ్చట వత్స మనగా వత్సరమని చమత్కృతి. గిత్తనుండి ఆవు ద్వారమున దూడను పుట్టించునది అని వత్సరమని పదమునకు అర్థము. అంతర్యామి నుండి భూమి కేంద్రముగ సృష్టిని పుట్టించునది యని సంవత్సరమునకు అర్థము. "పురుషుని నుండి విరాట్ అను అండము పుట్టుచున్నది. అండము నుండి మరల పురుషుడే సృష్టిగా పుట్టుచున్నాడు. ఈ యజ్ఞమును దేవతలు

నిర్వహించుచున్నారు. యజ్ఞము నుండి యజ్ఞమును (అంతర్యామియైన తండ్రినుండి సృష్టియైన బిడ్డను) తరతరములుగా దేవతలు కొనివచ్చు చున్నారు" అని పురుష సూక్తము చెప్పుచున్నది.

అశ్వినీ దేవతలు ఈ గోవులను అనేక గోష్ఠములలో కట్టుచున్నారు. అనగా అయనములుగను, ఋతువులుగను, మాసములుగను, పక్షములు గను, వారములుగను, అహోరాత్రములుగను సంవత్సరమును విభజించి ఇచ్చుచున్నారని అర్థము. ఇన్నిటికిని ఒక్కటే పొదుగు. అదే సూర్యుడు. దానినుండి ఎండ అను పాలు పిండబడు చున్నవి. అది జీవులకు ఆహార మగుచున్నది. అనగా సూర్య చైతన్యమే ఆత్మలుగా నేర్పడుతున్నది. మరియు సూర్యరశ్మి చెట్టు కాహారము కాగా-చెట్లు మరియు సూర్యరశ్మి మిగిలిన వానికి ఆహార మగుచున్నవి.

సుపర్ణ సూక్తమున 48-వ మంత్రమున ఈ 360 భాగలు సంవత్సర చక్రమునకు చువ్వలుగా వర్ణించబడినవి.

**షష్టిశ్చగావ:** ఈ ప్రాణమయకోశంలో మనం కుండలినిలో చెప్పే టటువంటి ఆరు చక్రాలున్నాయి. భౌతికంలో ఏమీలేవు. మీరు కళ్ళు మూసుకుని భౌతికంలో చూశారంటే క్రిందకు దిగిపోయినట్టే. వీటిని కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. భౌతిక శరీరం ఉంది భౌతిక తలం ఉంది. అలాగే ప్రాణమయ శరీరం ఉంది, ప్రాణమయ తలం ఉంది, అది పట్టుకోవాలి మీరు. ఇది **ఎప్పుడైతే మీరు చెయ్యగలుగుతారో ఇంక మీకు మృత్యువు ఉండదు.** ప్రాణ ఉంది అంటే ఇంక చావరుగా. అంచేత ఈ శరీరం నుంచి 3,4 అంగుళాలు మీరు జీవితాన్ని మార్చుకోగలిగితే మీకు మృత్యువు లేదు. అదే మొత్తం గాయత్రి చెప్పేది. అది పట్టుకోవాలి.

నువ్వు తినగానే అన్నము ఐదురకాలుగా మారుతుంది. మొట్టమొదట ఆహారం ప్రాణంగా వెళ్ళుతుంది అది నీకు శక్తినిచ్చేది. అపాన నీకు పనికిరానివి తోసేస్తుంది. తర్వాత ఈ రెండు కలిశాక అవి మన శరీరంలో సమానంగా ఉండాలి. మనం బి.పి అదీ టెస్ట్ చేసుకుంటాం అది ఆ



సమానం లెవల్‌లో ఉంటే నార్మల్. అంతకంటే ఎక్కువున్నా, తక్కువున్నా, అనారోగ్యం. ఈ ప్రాణాలు అంతే. ఒక లెవల్‌లో ప్రాణంగా ఉంటాయి. ఇలా సమానము (ఈక్వల్) అయిన ప్రాణము శరీరమంతా వెళ్తుంది. మొత్తం శరీరం వెళ్తుంది. ఫిజికల్‌లో కాదు, ఫిజికల్‌లో ఉన్నది కేవలం నరములు, రక్త కణాలు, అక్కడ ప్రాణం ఏమీలేదు. **ప్రాణం ప్రాణమయ శరీరంలో ఉంటుందన్నది, మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.**

అందుకే చాలామందికి ధ్యానం అదీ చేస్తున్నప్పుడు విస్తరించిన తలంపు వస్తుంది, కారణం అదే. వాళ్ళకు తెలియకుండానే ఫిజికల్‌లో లేరు, కాస్త బయట పడ్డారు అందువల్ల ఆ ఫీలింగ్ వస్తుంది. ఏదో బయటకు వెళ్తున్నట్టు, పొడుగు అయినట్టు, కానీ సైంటిఫిక్‌గా తెలిస్తే దానిని తేలికగా అర్థం చేసుకోగలరు. అందుకే ఇదంతా చెప్పేది.

ఇప్పుడు ఈ ప్రాణాల్ని మనం ఎలా రక్షించుకోవాలి? "గయాన్ త్రాయతి ఇతి గాయత్రి" ప్రాణాలను రక్షించేది గాయత్రి. గయాన్ అంటే ప్రాణాలు అని అర్థం. గయ అంటే ఆవు అని కూడా అర్థం ఉంది. అంచేత ఎప్పుడైతే మనుష్యులకు ప్రాణశక్తి గురించి అర్థమవుతుందో అప్పుడు ఆచరణలోకి వస్తుంది. అందుకే ఆవు అంటే అంత ప్రాముఖ్యత అంతేకానీ ఏదో పూజలు అవి ఏం కాదు. నీకు ప్రాణాలుండాలంటే ఆవు ఉండాలి. మీకు ఆక్సిజన్ కావాలి అంటే చెట్లు ఉండాలి.

అలాగే నీకు ప్రాణం ఉండా లంటే ఆవు ఉండాల్సిందే ఇంకోటి లేదు. మనకి ఉప్పు ఉంది. అమెరికాలో కూడా ఉప్పు కావాలంటే ఉప్పు నుంచే వస్తుంది. అలాగే ప్రాణం రావాలంటే ఆవు నుంచే వస్తుంది. అది ఫిక్స్‌డ్. అక్కడ అంత సెంటిఫిక్‌గా ఉంది. అందుకే కృష్ణుడి దగ్గర ఆవు ఉంటుంది, ప్రాణశక్తి లేకపోతే ఏమీ చెయ్యలేరు. ఉప్పు కావాలంటే భౌతికంగా ఉప్పు అనే పదార్థం ఉంది అలాగే ప్రాణం యొక్క భౌతికం ఆవు. ప్రాణము అన్నది ఆవులో ఉంది. అందుకే మన ఆధ్యాత్మిక జగత్తులో ఆవులకి అంత ప్రాముఖ్యత.

ప్రాణము, అపానము అనే రెండు ప్రాణశక్తులూ సమానవాయువులో ప్రవేశించాలి. ఈ సమాన వాయుస్థితిలో సృష్టి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు జరుగుతాయి కనక స్త్రీలకు విశేషంగా బొడ్డు చుట్టూ నొప్పి రావటం అనేది సహజం. దానికి కారణం ఏమిటంటే సమానవాయువు యొక్క విశేషమైన శక్తి ఆ క్షణంలో ప్రసరింపచేస్తోంది. ఆ నొప్పి యొక్క కారణం అర్థం చేసుకోండి.

ఈ అశ్వినీ సూక్తం తర్వాత సమానవాయు స్థితిలోకి మనం వెళ్ళాలి అంటే, ప్రాణము, అపానము, సమానము, వ్యానము, ఉదానము గురించి తెలియాలి. వ్యానము, ఉదానము అవ్యక్తస్థితిని తెలుపుతుంటే ప్రాణము, అపానము వ్యక్త స్థితిని తెలుపుతాయి. ఈ సృష్టిలో కొత్తదేదీ లేదు అని యోగవిద్య, ఋషులు తెల్పుతున్నారు. కొన్ని కొన్ని వాతావరణాలు అవ్యక్త మయిపోతూ ఉంటాయి. మళ్ళా కాల ప్రవాహంలో తిరిగి వ్యక్తమవుతూ ఉంటాయి. వ్యక్తముగా ఉన్న దానిని అవ్యక్తముగా మార్చటానికి, అవ్యక్తముగా ఉన్న దానిని వ్యక్తము చెయ్యటానికి ఉపయోగపడేదే యజ్ఞవిద్య. కంటికి కనిపించే హవనసామాగ్రి మన చేతిలో ఉంది. అగ్నిలో వేశాం అది అవ్యక్తముగా మారిపోతుంది. సూక్ష్మీకృతం అయిపోతుంది. నీళ్ళు ఉన్నాయి సూర్యకిరణాల ప్రభావం వల్ల అగ్ని ప్రభావం వల్ల ఆవిరైపోతాయి. తడిబట్టలు ఆరేస్తాం కొంత సేపటికి ఆరిపోతాయి అంటే నీరు అవ్యక్తస్థితికి వెళ్ళింది. ఎక్కడికీ పారిపోలేదు. అంచేత వ్యక్త స్థితి నుంచి అవ్యక్త స్థితికి, అవ్యక్త స్థితి నుండి వ్యక్త స్థితికి తీసుకునే విద్య యజ్ఞవిద్య.

**మంత్రము-5**

**ఏకాం నాభిం సప్త శతా ఆరాఃశ్రితాః**
**ప్రధిష్వన్యా వింశతి రర్పితా అరాః ।**
**అనేమి చక్రం పరివర్తతే అ జరం**
**మాయాశ్వినౌ సమనక్తి చర్షణీ ॥**



**తాత్పర్యము:**

ఒకే కన్నము చుట్టును 720 అరలు ఇముడ్చబడియున్నవి. వాని సందులందు మిగిలిన విభాగము లమర్చబడి యున్నవి. అట్టి చక్రమును అశ్వినులు ఆనందమునకై అమర్చి త్రిప్పుచున్నారు. ఆ చక్రమునకు పరిధి లేదు. అది పాతబడదు.

**వివరణము:**

360 దినముల తోడి సంవత్సరమును ప్రాచీన శాస్త్రజ్ఞులు 'సావన' సంవత్సరము అందురు. అనగా సవనము అనబడు సృష్టి యజ్ఞమును నడుపుచున్న సంవత్సరము. సూర్యుని లెక్కలతోడి సంవత్సరమునకు 365 దినములు ఉండును కదా! మరి 360 దినములతో సంవత్సర మెట్లు అంతమగునని అడుగవచ్చును. 360 భాగలకును 360 దినములు ముఖ్యములు. ఇవి సంవత్సరమందలి భాగములు.

మిగిలిన 5 దినములు ప్రతి సంవత్సరము చివరకు కొసరుగా కలుపబడును. వానిని "పంచాహములు" అందురు. ఇవి శూన్యదినముల వంటివి. మరియు జీవుల వయస్సు లెక్కించునప్పుడు 360 దినములే ఒక సంవత్సరము. స్త్రీ గర్భము నందలి మాసములు లెక్కించునపుడు 30 దినములే ఒక మాసము. ఇట్లు సావనముననే లెక్కింపవలెనని జ్యోతిశ్శాస్త్రము, ఆయుర్వేదము చెప్పుచున్నవి. వీనిని గమనింపకపోవుట వలననే జాతకములు చెప్పునపుడు ఆయుర్దాయము, దశాంతర్దశలు లెక్కలు తప్పుచున్నవి.

ఈ సావన సంవత్సరమున 360 సూర్యోదయములు, 360 సూర్యాస్తమయములు-మొత్తము 720 విభాగములు ఏర్పడుచున్నవి. ఇవియే ఈ మంత్రమున చెప్పబడిన 720 అరలు. వీనివలన 360 పగళ్ళు, 360 రాత్రులు జంటలు జంటలుగా నేర్పడుచున్నవి. వీనిని అర్ధగర్భములు అందురు. వీని అహోరాత్రముల జంటలే అశ్వినీ దేవతలు లేక సుపర్ణుని రెక్కలు. ఇవియే సుపర్ణ సూక్తమున 11-వ మంత్రమున వర్ణింపబడినవి.

అచట ఈ విభాగములు 720 మంది అగ్నిహోత్రుని పుత్రులుగా వర్ణింపబడినవి. ఇంకను సందులలో మిగిలిన విభాగము లున్నవని చెప్పబడినది. అవి దినమందలి 60 గడియలు, విఘటికలు, హోరలు, జాములు మొ॥వి.

ఒకే కన్నము చుట్టూ 720 అరలు ఇమడ్చబడి ఉన్నవి. సూర్యుడు ఒక గోళము అని చెప్పుకుంటూ ఉంటాం. మన ఋషి సాంప్రదాయంలో ఏ విద్యను నేర్చుకున్నా ఆ విద్య సూర్యుడు చుట్టూనే తిరుగుతూ ఉంటుంది. అంచేత ఇక్కడ కూడా ఆ సూర్యవిజ్ఞానం గురించే చెప్పబడుతున్నది. ఒకే కన్నము చుట్టూ (నిజంగా సూర్యుడిని చూస్తే ఒక కన్నమే అక్కడ గట్టిగా పదార్థమేమీ లేదు) కొన్ని వాయువులు ఒకచోట చేరి మండుతున్నాయి. అంచేత సూర్యుడు ఒక కన్నము మాత్రమే కనక, ఒక కన్నము చుట్టూ 720 అరలు అమర్చబడి ఉన్నాయి. మన జీవితాలలో 720-అరలు ఎలా అమర్చబడి ఉంటాయంటే 360 రోజులున్నాయి. వేదశాస్త్ర ప్రకారం మన లెక్క ప్రకారం 365 రోజులు ఇంకొన్ని గంటలు ఉన్నాయి కానీ మనం ఆ 5 రోజుల కొన్ని గంటలు ప్రక్కన పెట్టుకుందాము.

360 రోజులలో పగలు, రాత్రులు 360×2=720 అవుతాయి. ఋషులు చెప్పేదేమిటంటే 720 అరలలో ఒక్క మనిషి తప్ప మిగతా అన్ని జీవజంతువులు, మిగతా గ్రహాలు, మిగతా దేవతా శక్తులు ఒకే పరిధిలో తిరుగుతూ ఉన్నారు. ఆఖరికి నేటి విజ్ఞానం కాంతి తిన్నగా సరళరేఖగా వెళ్తుందని చెప్తున్నా, అది కూడా ఐన్‌స్టీన్ థియరీ వచ్చిన తర్వాత ఆ కాంతి కూడా తిన్నగా వెళ్ళటం లేదు, చివరకి ఒక వృత్తాకార మార్గంలో వెళ్ళి, ఎక్కడ నుండి బయలుదేరిందో చివరకి అక్కడికే చేరుకుంటుంది ఆ కాంతి రేఖ అని చెప్తుంది. అంచేత ఈ చక్రములకు పరిధిలేదు. 720 అరలు అంటే 360 పగళ్ళు, 360 రాత్రుళ్ళు ఉన్నాయి. ఈ 360 పగళ్ళు, 360 రాత్రుళ్ళు ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవటమే అశ్వని సూక్తం యొక్క లక్షణం. మనం వాటిని అసలు ఉపయోగించుకోవటమే లేదు.



లెక్కపెట్టడమే లేదు. మనకి 1 సంవత్సరాలో 720 ఖానాలు (గడులు) ఉన్నాయి. 720 గడులంటే పగలు ఒక గడి, రాత్రి ఒక గడి అలా మొత్తం 720 గడులున్నపుడు ఆ గడులను మీరు ఎలా ఉపయోగించుకుంటున్నారు? దానిని ఉపయోగించుకోవటానికి మీ వద్ద అసలేదైనా విధానం ఉందా? అసలు ఆ కోణంలో మనం ఆలోచిస్తున్నామా?

పుట్టాము, శరీరం వదిలేస్తున్నాం. పుట్టినపుడు శ్వాసతో పుడుతున్నాం, శరీరం వదిలేసినప్పుడు శ్వాసను వదిలేస్తున్నాం. అంచేత ఆ శ్వాసను మనం అర్థం చేసుకోవాలి. అసలు మనం ఎందుకు ఊపిరి పీలుస్తున్నాము, ఊపిరి పీల్చటానికి వెనకాతల ఉన్న కారణం ఏమిటి? ఆ ఊపిరిని మీరు కరెక్టుగా అర్థం చేసుకోగలిగితే 'గయాన్ త్రాయతి ఇతి గాయత్రి' ప్రాణాలను రక్షించేది గాయత్రి అంటే మన ప్రాణాలను రక్షించేది ఊపిరే కదా. మిగతావన్నీ తర్వాత చూద్దాం సూర్యుడు రక్షిస్తున్నాడో, గురువులు రక్షిస్తున్నారో, లేకపోతే డాక్టర్లు రక్షిస్తున్నారో అన్నది వేరే విషయం, కానీ మనల్ని రక్షించే సరైన శక్తి ఏదంటే ఊపిరే. ఈ ఊపిరి అంటూ లేకపోతే ఇంక ఎవరు దిగొచ్చినా ఎవరూ ఏమీ చెయ్యలేరు. 720 అరలు మన శ్వాసలో ఎలా ఏర్పడుతున్నాయో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోటానికి ప్రయత్నించాలి.

దీనికి ఈ సూక్తములో ఏం చెప్తున్నారంటే 720 అరలు ఉన్న చక్రమును అశ్వినులు ఆనందమునకై అమర్చి త్రిప్పుచున్నారు. ఎందుకు 720 అరలు అమర్చబడి ఉన్నాయంటే మనం ఆనందమయకోశము అని చెప్పుకుంటూ ఉంటాం. ఈ ఆనందమయ స్థితిలోనే అశ్వనీదేవతల యొక్క ప్రభావం, అశ్వినీ దేవతల యొక్క ఉపయోగం కనిపిస్తూ ఉంటుంది. అంచేత ఈ చక్రమునకు పరిధిలేదు. **దీనినే వివేకానంద ఒకచోట చెప్తాడు. 'సెంటర్ ఎవ్రివేర్ సర్‌కమ్‌ఫరెన్స్ నోవేర్' అని.** అశ్వినీ దేవతల ద్వారా సంచాలిత

మౌతున్నటువంటి ఒక కేంద్ర బిందువు. మనలో ఉన్న ఆ కేంద్రబిందువు పనిచేస్తున్నంత వరకు ఈ ఉచ్ఛ్వాస, విశ్వాసల క్రమము. ఈ క్రమము రావటం వల్ల రాత్రి, పగలు ఏర్పడుతున్నాయి. దీనినే భగవద్గీతలో కృష్ణపక్షము, శుక్లపక్షము అని పెట్టారు. వీటినే 24 గంటలని, గంటకు 60 నిమిషాలని, నిమిషానికి 60 సెకండులని, ఒక సెకండుకు 60 ఘడియలు అంటాము. ఈ ఘడియలు అనే ఈ కాల ప్రమాణాలలో, లేదా ఇడ-పింగళ మార్గములో శ్వాస ప్రసరణ మొత్తము కూడా నడుస్తోంది, తిరుగుతోంది చక్రమువలె. ఈ చక్రము పాతబడదు. ప్రతివారికి వారి శ్వాస కొత్తదే. ఇప్పుడు వెళ్తున్న శ్వాసకి మళ్ళా వస్తున్న శ్వాసకి కొత్తదనం ఉండాలి. నిత్యనూతనమైనది భగవంతుడి సృష్టి గనక ప్రతి శ్వాసలోను కొత్త కొత్త విషయాలు మనలోకి ప్రవేశించకపోతే, కొత్త కొత్త జ్ఞానం మనలోకి ప్రవేశించక పోతే మనకి అశ్వినీ సూక్తము చదవటం మాత్రమే మిగులుతుంది. అంచేత అశ్వినీ సూత్రానికి ఇంత ప్రాముఖ్యత ఇస్తున్నాం.

అశ్వినౌ అన్న మాటలోనే రెండు అశ్వినీ దేవతలు ఉన్నాయి. ఈ అశ్వినీ సూక్తము మొట్టమొదట మీకు ఇచ్చేది ఏమిటంటే ద్వంద్వాలను దాటిస్తుంది. అవి ఏవంటే సుఖము-దుఃఖము, "సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ" అన్నది గీత. అలా ఈ ద్వంద్వాలు ఎక్కడెక్కడ ఉంటాయో వాటన్నిటినీ దాటించటమే కాకుండా ఇంకొక విశేషం ఉన్నది అని చెప్తున్నారు ఋషులు. కన్నులు, చెవులు, ముక్కులు, చేతులు, కాళ్ళు, ఊపిరితిత్తులు మున్నగు అవయవములు జంటలై ఉన్నాయి. వానికి అనారోగ్య స్థితి కలిగితే ఈ స్తోత్రము రోగవిమోచనము కలిగిస్తుంది. అశ్వినులు ముఖ్యముగా వెలుగుల రూపమున, రంగుల రూపమున, ధ్వనుల రూపమున సృష్టిని కల్పించుచున్నారు గనుక కన్నులకు, చెవులకు, ఉచ్ఛారణమునకు సంబంధించిన బాధలు కలవారు అతి త్వరలో విముక్తి చెందుదురు అనగా నేత్ర వ్యాధులు, చెముడు, గొంతుక మొదలగు బాధలు కలవారికి ఈ స్తోత్రము నివారణ కలిగిస్తుంది.



**మంత్రము-6**

**ఏకం చక్రం వర్తతే ద్వాదశారం**
**షణ్ణాభి ఏకాక్ష మృతస్యధారమ్ ।**
**యస్మిన్ దేవా అధి విశ్వేవిషక్తాస్తా**
**వశ్వినౌ ముంచతో మా విషీదతమ్ ॥**

**తాత్పర్యము:**

పంద్రెండంచులు గలిగి ఆరు సుడిగుండములతో, ఒకే ఇరుసు కన్నముతో ఒక చక్రము వృత్తాకారముగా తిరుగుచున్నది. ఋతము ఆ చక్రమునకు అంచుగా నున్నది. దానియందు సర్వదేవతలును ఆసక్తితో అంటుకొని వెలువడుచు, లీనమగుచు తిరుగుచున్నారు. అట్టి చక్రమును నిర్వహించుచున్న అశ్వినీ దేవతలు నా దుఃఖమును పోగొట్టి నన్ను విముక్తుని చేయుదురు గాక!

**వివరణము:**

పంద్రెండు మాసములు గల సంవత్సర చక్రమున ఆరు ఋతువు లున్నవి. ఒక్కొక్క ఋతువును పుట్టించుట కొక్కొక్క గ్రహము చొప్పున సూర్యుని చుట్టును ఆరు గ్రహములు తిరుగుచున్నవి. అందు భూమిపై మనము ఉన్నాము గనుక భూమి కేంద్రముగా స్వీకరింపబడును. అది యొక గ్రహముగా పనిచేయక, దాని చుట్టును తిరుగు చంద్రుడే గ్రహముగా పని చేయును. కనుక చంద్రునితో కలిసి ఆరు గ్రహములు సూర్యుని చుట్టును తిరుగుచున్నట్లు ఏర్పడును. ఒక్కొక్క గ్రహము తన చుట్టును తాను తిరుగుచున్నది గనుక సుడిగా వర్ణింపబడినది.

ఇన్నిటికిని ఇరుసుగా పనిచేయుచున్న కన్నము ఒక్కటే. అదే సూర్యుడు. సూర్యుడు గోళము కదా! కన్న మెట్లగు నన్న సందేహము కలుగవచ్చును. సూర్యుని యందు వెలుగే కాని ద్రవ్యము లేదు. చోటులో వెలుగుల నూలుపోగులతో అల్లుకొన్న వస్త్రమువంటి భాగము సూర్యుడు. కనుకనే వివస్వతుడు అనబడెను. అనగా విశేషముగా నేత నేసికొనుచున్న వస్త్రము కలవాడని అర్థము. అందున్నది ఆకాశమే గాని ద్రవ్యము కాదు.

మన కన్ను గోళమువలె నుండును గనుక కంటికి సూర్యుడు గోళముగా కనిపించును. మన దేహములో మన మున్నట్లు ఈ కన్పించు గోళాకారములో సూర్యుడు ప్రజ్ఞామయుడైన కన్నముగా ఉన్నాడు. దాన్నే Black Hole అన్నారు. ఈ చక్రమునకు ఋతము అంచుగా నున్నది. ఋత మనగా అప్రయత్నముగా వెలువడుచున్న సత్యము. ఇందలి వర్ణనము సుపర్ణ సూక్తమున 11-వ మంత్రములోనిది.

అవ్యక్తము సంవత్సరాత్మకమైన చక్రముగా వ్యక్తమగుటకై తిరుగుచున్న కాలాత్మకమైన చక్రమిచ్చుట వివరింపబడినది. అవ్యక్తము నుండియే సమస్తము వ్యక్తమగుచున్నది. వ్యక్తమైన సూర్యుని చుట్టును గ్రహములు తిరుగుచున్నవి. భూపరిభ్రమణము వలన భూమి చుట్టును సమస్తము తిరుగుచున్న చక్ర మేర్పడుచున్నది. అందు పండ్రెండు మాసము లేర్పడు చున్నవి. ఇవి పూర్ణిమలు, అమావాస్యలు అను విభాగములచే నేర్పడు చున్నవి. ఈ పండ్రెండు మాసములే ఈ చక్రము యొక్క అరలు. ఈ చక్రము జీర్ణమైపోదు. అనగా భూమి, సూర్యుడు పోయినను కాల దేశాతీతమైన ఋతమునందు సాధ్యస్థితిలో ఇమిడి యుండును. ఒక్కొక్క సౌర కుటుంబము పుట్టినపుడెల్ల దానియందు సిద్ధమై ప్రత్యక్షమగును. అంతర్యామియైన అగ్ని సూర్యుడై ప్రత్యక్షము కాగా కిరణములై అగ్నిపుత్రులు విభాగములుగా చుట్టును వర్తించుచున్నవి. పండ్రెండు మాసముల యందును 360 అహోరాత్రములు వర్తించుచున్నవి. అందు 360 సూర్యోదయములు, 360 సూర్యాస్తమయములు జంటలుగా వర్తించు చున్నవి. ఈ మొత్తం 720.

**మంత్రము-7**

**అశ్వినా విందు మమృతమ్ వృత్తభూయో**
**తిరోధత్తా మశ్వినౌ దా సపత్నీ।**
**హిత్వాగరి మశ్వినౌ గా ముదాచరంతో**
**త ద్వృష్టి మహ్నే ప్రస్థితో బలస్య ॥**



**తాత్పర్యము:**

అశ్విను లిద్దరును వృత్తాకారమైన గమనమను కల్పించి,చంద్రుని పుట్టించుచు మాయము చేయుచుండుటలో అమృతత్త్వమును సాధించు చున్నారు. భూమి చుట్టును కనిపించు గ్రహగోళముల మార్గమును రెండు సమభాగములుగా (సౌర, చాంద్ర విభాగములు) విడదీయుచున్నారు. దానివలన కిరణస్వరూపులై గ్రహములు తూర్పున ఉదయించి మీదికి ఆరోహించుట, పడమట అస్తమించుట చేయగలుగు చున్నారు. ఇట్టి గమన సామర్థ్యమును, దానికి కావలసిన బలమును అశ్వినులు తమయందు కల్పించి ఈ భూమి జీవులపై కిరణములను వర్షమును ప్రసరించజేసి పోషించుచున్నారు.

**వివరణము:**

చంద్రుడు నెలపొడుపు నాడు దర్శనమిచ్చి పూర్ణిమ వరకును పెరుగుట, ఆ మరునాటి నుండి తరిగిపోయి మాయమగుట నిరంతరము జరుగుచున్నవి గనుక దర్శ పూర్ణిమాసాత్మకమైన ఈ సూర్య చంద్రాత్మక గమనము వృత్తాకారమై అమృతత్త్వము గలిగి యున్నది. అనగా నిరంతరము మారుచున్నను అంతయు లేక వర్తించునదై యున్నది. దీనితో జీవులు జనన మరణములు పొందినట్లు కనిపించినను, ఈ సృష్టి మొత్తము శాశ్వతముగ జరుగుచున్నది. జనన మరణములు పొందినట్లు కనిపించు చున్న జీవి అవిలేని శాశ్వతుడై ఆత్మదర్శనము చేయుచున్నాడు. మరియు చంద్రుని కిరణములను దేవతలు అమృతముగా గ్రోలుచుండుట, దానితో చంద్రుడు తరిగిపోయి అమావాస్య కలిగినను మరల శుక్ల పక్షమున చంద్రకిరణముల రూపమున అమృతము కూడబెట్టబడుట జరుగుచున్నది. ఇందు చంద్రకిరణముల నుండి సోమము అనబడు జీవరసము పుట్టి భూమిని, అందలి ఓషధులను, వాని మూలమున జీవరాసులను పోషించు చున్నది. ఈ సోమరసమునకు అధిపతి సోముడు. అతని ప్రభావము వలన సూర్యునినుండి కిరణరూపమున దిగివచ్చు దేవతలు చంద్రుని

మీదుగా ప్రతిబింబించి పితృదేవతలై దిగివచ్చు చున్నారు. వీరు గర్భ పిండోత్పత్తికిని, విత్తనములు మొలచుటకును అధిదేవతలు. ఇట్టి సోమ లోకములను కల్పించుటకై అశ్వినీ దేవతలు సూర్య చంద్ర గమనములతో అమృత మయమైన మాసమును పక్షద్వయముగా నేర్పరచిరి. దాని ప్రభావమున భూమిపై జీవులకు పగటివేళ సౌరము (Solar Consciousness) రాత్రివేళ చాంద్రము (Lunar Consciousness) అను రెండు భాగములుగా నేర్పడినవి. తత్ప్రభావమున గ్రహము లన్నియు ప్రతిదినము భూమి జీవులకు తూర్పున ఉదయించి పడమట అస్తమించుచు సౌర చాంద్రములైన రెండు విధములను ప్రభావములను కలిగించుచున్నవి. అందు సౌరము ఆత్మ దర్శనమునకు, చాంద్రము దేహ కల్పనమునకు వినియోగపడుచున్నవి. దీని ననుసరించి దేహమున నేర్పడిన చైతన్యపు దారులు వెన్నెముక కటునిటు చాంద్రములు, సౌరములుగా నేర్పడినవి. సూర్యుడు, గ్రహములు ఉదయించి అస్తమించు దారికి ఛాయాగ్రహణముగా తల్లి గర్భమున వెన్నెముక ఏర్పడుచున్నది. అందు అన్ని గ్రహముల ప్రజ్ఞలు, శక్తులు, పంచేంద్రియ వృత్తులుగా పుట్టునట్టి కేంద్రము లిమిడి యున్నవి. ధ్వనుల విత్తనములు గూడ అందిమిడి యున్నవి. ఈ కేంద్రములే షట్చక్రములు.

**మంత్రము-8**

**యువాం దిశో జన యథో దశాగ్రే**

**సమానం మూర్ధ్నిరథయానం వియంతి ।**

**తాసాం యాత మృషయో అ నుప్రయాంతి**

**దేవా మనుష్యాః క్షితి మాచరంతి ॥**

**తాత్పర్యము:**

మీరిద్దరును మొట్టమొదటగా పది దిక్కులను పుట్టించు చున్నారు. నెత్తిపై మధ్యాహ్నమును కల్పించి సరియైన కొలతలతో సూర్యుని రథమున ప్రయాణము చేయుచున్నారు. ఋషులును, దేవతలును ఆ దారి వెంటనే



నడచుచున్నారు. మనుష్యులు మాత్రము భూమిపై ఇష్టము వచ్చినట్లు అన్ని దిక్కులలో చరించుచున్నారు.

**వివరణము:**

చోటులో తూర్పు, పడమర మున్నగు దిక్కులు ఉండవు. ఇద్దరు ఎదురు బదురుగా నిలబడినచో పరస్పరము దిక్కు లేర్పడి ముందు, వెనుక మున్నగు భేదములు ఏర్పడును. అశ్విను లిద్దరును సూర్యోదయ సూర్యాస్తమయములచే తూర్పు పడమరలను, అర్ధరాత్ర మధ్యాహ్నములచే ఊర్ధ్వాధస్సులను మొదలుగా భూమి జీవులకు పది దిక్కులను కల్పించిరి. ప్రతి జీవికిని నెత్తికి సూటిగా మధ్యాహ్నమును కల్పించిరి. ఈ వేళలును, దిక్కులును వ్యక్తుల ప్రజ్ఞలనుండి ఉద్భవించుచున్నవి గాని పరిసరములకు లేవు. మధ్యాహ్నమునకు అటు ఇటు సమానమైన కొలతలతో అహస్సు నందలి సూర్యగతిని ఒక రథముగా కల్పించిరి. ఈ రథము భూమధ్యరేఖకు సూటిగా భూమి చుట్టును తిరుగుచుండును. దానిలో భాగములై, దానితో తిరుగుచు దేవతలు సృష్టి ధర్మములను కల్పించుచున్నారు. ఋషులు కూడ ఆ మార్గములనే చరించుచు జ్ఞానమునకు, శాస్త్రాది గ్రహణమునకు, మంచి చెడ్డలను తెలిసి కొనుటకు, వేదమును దర్శించుటకు, బంధ విమోచనము పొందుటకు కావలసిన ప్రజ్ఞలుగా జీవుల మనో ధర్మములను కల్పించు చున్నారు. ఇందరికిని ఆధారమైన రథముగా మానవ శరీరము కల్పింప బడినది. కాని మానవుడు సృష్టి ధర్మముల కన్న భిన్నముగా, స్వచ్ఛందముగా నానా దిక్కులకు గమనము చేయుచు కర్మబంధమును కల్పించు కొనుచున్నాడు. ఇచట మనుష్యు లనగా మనువు సంతతి లేక మనస్సుపై నాధారపడి జీవించువారు. దేవతలు స్వధర్మములపై నాధారపడియున్నారు గనుక వారికి మనస్సుండదు.

మనుష్యులు క్షితి యందు చరించుచున్నారని చెప్పబడినది. క్షితి యనగా భూమి. అంతేగాక క్షీణించునది, విడిపోవునది యని అర్థము. మనస్సుతో జీవించుటకు మనుష్యులకు భౌతిక దేహములు కావలెను.

అవి మట్టి యందలి ఖనిజముల సమ్మేళనమున దేవతలచే నిర్మింపబడి మరల విడదీయ బడుచుండును. ఈ విడిపోవుటనే క్షీణించుట లేక మట్టిలో కలియుటగా గమనించు చున్నారు. దీనినే మృత్యువు అనుచున్నారు. దేవతలను, ఋషులను సూర్యరథ మార్గమున తమ పని తాము యజ్ఞార్థముగా నిర్వర్తించుచు మృత్యువు లేకున్నారు. దేహబద్ధులైన మనుష్యులు మాత్రము జనన మరణములకు నడుమ మాత్రమే అస్తిత్వమును పొంది ఇష్టము వచ్చినట్లు చరించుచున్నారు.

**మంత్రము-9**

**యువాం వర్ణాన్ వికురుధో విశ్వరూపాన్**
**తే ధిక్షిపంతే భువనాని విశ్వా ।**
**తే భానవో అ ప్యనుసృతాశ్చరంతి**
**దేవా మనుష్యాః క్షితి మాచరంతి ॥**

**తాత్పర్యము:**

ఓ అశ్వినులారా! మీ రిద్దరును వర్ణములను సృష్టించి వాని వికారములుగా సృష్టి రూపములను కల్పించుచున్నారు. ఈ వర్ణములేఈ సమస్త సృష్టిని అధిష్ఠించి వెలువరించుచున్నవి. ఆ వర్ణములనే అనుసరించుచు కిరణములును, దేవతలును చరించుచున్నారు. మనుష్యులు మాత్రము తమ ఇష్టము వచ్చినట్లు నానా దిక్కులలో తిరుగుచున్నారు.

**వివరణము:**

వర్ణము లనగా రంగులకును, ధ్వనులకును మూలములైన ఆకాశధర్మములు. వాని నుండియే రంగులు, ధ్వనులు గమనింపబడును గనుక వర్ణమను పదమునకు అక్షర ధ్వని యనియు, రంగు అనియు అర్థములు వాడుకలోనికి వచ్చినవి. ఈ మూలకారణములైన వర్ణములు ఆకాశమున ఉచ్ఛారణ గుణములై (వెలువరించునట్టి విత్తనముల వంటివై) సృష్టికి బీజములుగా దాగియుండును. అవి సాధ్య స్థితిలో నుండగా సుపర్ణుని యందు ముడుచుకొనిన రెక్కల ఈకలవలె నున్నట్లు వర్ణింప బడినవి. సుపర్ణుని రెండు సగముల మూర్తులైన ఈ అశ్వినీ దేవతలను



పిట్టలు ఈ వర్ణములను వెలువరించును. వాని వికారములై సమస్త సృష్టి లోకములును వెలువడుచుండును. రంగులనుబట్టి కంటితో వస్తువులు గుర్తింపబడు చున్నవి. కంఠధ్వనులను బట్టి ఆకలిదప్పులు, కష్ట సుఖములు గుర్తింపబడు చున్నవి. శ్వాసయందు గూడ కంఠ ధ్వనులకు మూలములైన వర్ణము లిమిడి యున్నవి. వాని మొత్తము శ్వాసగా నిమిడి యున్నది. అదియే ప్రణవము యొక్క వర్ణస్థితి. దాని నుండి "సోహం" అను వర్ణములు రెండును శ్వాసగా వెలువడును. వాని నుండి కంఠధ్వని మొదటి వైఖరీ వాక్కు యొక్క వర్ణముగా వెలువడును. అది స్వరపేటికల రాపిడికి పుట్టును గనుక మొదటి రేఫము. దీనినే ఋగ్వేద మనియు, ఋషభ మనియు చెప్పుదురు. దాని నుండి మిగిలిన అక్షర ధ్వనులు పుట్టగా పదములు, పేర్లు, చుట్టరికములు ఉచ్చరింపబడి వాక్యము లేర్పడును. దానితో సృష్టిజీవులు ఒకరినొకరు గుర్తించుకొనుచున్నారు. ఈ రెండు విధములైన వ్యవహారములకును కారణములైన వర్ణములను అశ్వినీ దేవతలు వెలువరించుచున్నారు. అందు రంగుల మార్గము ననుసరించి కిరణములు ప్రయాణము చేయుచున్నవి. ఆ మార్గముననే దేవతలు ప్రయాణము చేయుచు సృష్టిని వెలువరించు చున్నారు. మనుష్యులు మాత్రము తమ ఇష్టము వచ్చినట్లు నానా దిక్కులలో తిరుగుచున్నారు.

**మంత్రము-10**

**తౌ నాసత్యా వశ్వినౌ వా మహేమ**
**స్ర జం చయా బిభృథః పుష్కరస్య ।**
**తౌ నాసత్యా వమృతా వృథా వృతే**
**దేవాస్త్రత్పపదేన సూతే ॥**

**తాత్పర్యము:**

నాసత్యు లనబడు అశ్వినుల మహిమను స్తుతించుచున్నాను. వారు అమృతమును కల్పించి దానియందు వర్ధిల్లుచు దాని పొరలనే ఆవరింపబడి తిరుగుచున్నారు. కలువలు, తమ్మిపూలు గల దండను ధరించి యున్నారు. వారు తమ వెనుక కాళ్ళతో దేవతలకు ప్రసూతిని కల్పించుచున్నారు.

**వివరణము:**

కలువపూలు చంద్రకిరణములకు, తమ్మిపూలు సూర్యకిరణములకు విచ్చుకొనును. ఆహోరాత్రముల యందు సౌర, చాంద్రమయ మూర్తులై కిరణములచే నలంకరింపబడి విహరించు చున్నారని అర్థము. పుష్కర మనగా పోషించునది, పుష్టిని కలిగించునది. సూర్యచంద్ర కిరణములే పుష్టికరములైన అమృత భాగములుగా లోకములను పోషించు చున్నారని అర్థము. ఈ కిరణములే అల్లుకొని పరమాణువులు మొదలుగా సృష్టి ఏర్పడుచున్నది. గనుక వారి వలననే వర్ధిల్లుచు అవియే పొరలుగా రూపము లేర్పడుచున్నవి.

ప్రపదం అనగా వెనుక కాలు లేక కాలి మడమ అని అర్థము. వెనుక భాగమని తాత్పర్యము. సూర్యు డస్తమింపగా అతని వెనుక భాగము చీకటితో, రాత్రితో, నిద్రతో నిండును. కిరణమునకు వెనుక భాగమనగా రాత్రియందు భూమిపై నేర్పడు క్రీనీడ. దానియందు దేవతలు జీవులను ప్రసవించుచున్నారు. అనగా గర్భధారణము అనబడు రహస్య ప్రక్రియను కల్పించి, దానికి రాత్రిని కల్పించి, అందు చీకటిని కల్పించి కామము, వ్యామోహము అనువానిని కల్పించి, జీవులను గర్భస్థులను చేసి, గర్భము నందు నిద్రవంటి స్థితిని కల్పించి జీవులను ప్రసరింపజేయు చున్నారని అర్థము. మరియు దేహ నిర్మాణమున ముందు సగము భాగము శిరస్సునకును, హృదయమునకును, మనస్సునకు, పంచేంద్రియములకు, ఆత్మజ్ఞానమునకు స్థానముగా కల్పింపబడినది. వెనుక భాగమైన రెండవ సగము కామమునకు, నిద్రకు, మృత్యువునకు కల్పింపబడినది.

కనుక జీవుల దిగువ భాగమున దేహముల ప్రసవము జరుగు చున్నదని సృష్టి ధర్మములలో నొకదానిని సూచించుచున్నారు.



**మంత్రము-11**

**ముఖేన గర్భం లభేతాం యువానౌ**
**గతా సురే తత్ ప్రపదేన సూతే ।**
**సద్యోజాతో మాతర మత్తి గర్భః**
**తా వశ్వినౌ ముంచథో జీవసేగాః ॥**

**తాత్పర్యము:**

మీరిరువురు నోటితో గర్భధారణము కల్పించి సృష్టిని పుట్టించు చున్నారు. ఈ సృష్టి చనిపోయి మడమతో ప్రసవించుచున్నది. అప్పుడే పుట్టిన గర్భము తల్లిని తినుచున్నది. ఇట్టి కల్పనలు చేయుచున్న మీరు నా జీవనము కొరకు గోవులకు విమోచనము కల్పింతురు గాక!

**వివరణము:**

చెట్లను, నీటిని, ఖనిజములను ఆహారముగా గొనుటకు నోరేర్పడినది. ఆహారము నుండి సప్తధాతుమయమగు దేహము నిర్మాణ మగును. అందు ఏడవ ధాతువు శుక్రము, దానివలన జీవులు గర్భస్థు లగుచున్నారు. ఈ విధముగా నోరు కారణముగా గర్భధారణము జరుగుచున్నది.

గర్భము ధరించుట గర్భపు పొరల వలన నేర్పడుచున్నది. ఈ పొరలు అచేతనమైన భౌతిక ద్రవ్యమేగాని, గర్భస్థుడు కాడు. కనుక చనిపోయిన భాగము జీవుని ప్రసవించుచున్నది. మావి పొరలలో గర్భము రక్షింపబడి యుండును. ఆ పొరలు జడములేగాని జీవునిలోని భాగములు కావు. అవి చిరుగుట వలననే గర్భము ప్రసవించబడు చున్నది.

అప్పుడే గర్భమున పడిన జీవి తల్లి దేహమందలి ధాతువుల నాహారముగా గొని పెరుగును. కనుక తల్లిని దినుచున్నాడని చెప్పబడినది. ఆకాశమునుండి వాయువు పుట్టుచున్నదనగా ఆకాశ భాగమే వాయువుగా మారుచున్నది. అట్లే పంచభూతము లన్నియును అంతకుముందున్న స్థితిని ఆక్రమించి పుట్టుచున్నవి. కనుక పుట్టి తల్లిని తినుచున్నదని చెప్పబడినది. శిశివు తల్లిపాలు త్రాగుట మున్నగు స్వభావ ధర్మము లన్నియు ఇందు సూచింపబడినవి.

అశ్వినులు ఒక స్థితిలో పిట్టలుగను, మరియొక స్థితిలో గుఱ్ఱములు గను వర్ణింపబడిరి. గర్భధారణ సమయమునకు ముందు కామమునకు సూచకముగా పిట్టలు ముక్కులు ఆనించి రాచుకొనును. గుఱ్ఱములు ముట్టి లానించి సకిలించును. నరులు, కొన్ని జంతువులును చుంబనము మున్నగు చేష్టలు చూపుదురు. ఈ ధర్మము లన్నియును కావ్యపద్ధతిలో సూచింప బడినవి.

**మంత్రము-12**

**స్తోతుం న శక్నోమి గుణైర్భవంతౌ**
**చక్షుర్విహీనః పథి సంప్రమోహః ।**
**దుర్గే హమస్మిన్ పతితో స్మికూపే**
**యువాం శరణ్యౌ శరణం ప్రపద్యే ॥**

**తాత్పర్యము:**

మీ మహిమాను గుణములను స్తుతించుట కేవిధముగను సమర్థుడను గాను. కన్నులు పోయినవాడను. దారి తప్పి ఈ బావిలో పడియున్నాను. పైకెక్కి రాలేని వాడను. శరణు కోరదగిన మీ ఇద్దరను శరణంటిని.

**వివరణము:**

ఈ కథా సందర్భమును ఆధారముగా జేసుకొని వ్యాసుడు సంసారబద్ధులైన మానవులకు తరుణోపాయమైన శరణాగతిని ఈ స్తోత్రము రూపమున ప్రసాదించుచున్నాడు. ఎక్కి రాలేని పాడు బావి వంటిది దేహేంద్రియ బద్ధమైన సంసార జీవితము. కామక్రోధాదులచే మార్గము కనలేని స్థితియే గ్రుడ్డితనము (దీనికి అర్థవాదముగా, ప్రధాన కథలో ధృతరాష్ట్రుని పాత్ర యున్నది). దారి తప్పుట యనగా ధర్మము తప్పి ప్రవర్తించుట. అట్టి స్థితిలో అంతర్యామికి శరణాగతియే మార్గము. అంతర్యామిని కర్తవ్య నిర్వహణము, సత్కర్మాచరణము ఆలంబనములుగా కర్మనాశము పొందవలెను. దానికి విశ్వరూప సందర్శన మనబడు సగుణోపాసనమే గతి. విశ్వరూపుని అన్ని రూపములలో సూర్యచంద్రులు, అహో



రాత్రములు, ఉదయాస్తమయములు, జనన మరణములు, జ్ఞానాజ్ఞానములు మున్నగు జంటల కధిదేవతలే అశ్వినీ దేవతలు. వారియందు విశ్వరూపుని అంతర్యామిత్వమును సేవించినపుడు మాత్రమే ద్వంద్వముల నుండి విమోచనము కలుగును.

ఇంకొక విశేషమున్నది. కన్నులు, చెవులు, ముక్కులు, చేతులు, కాళ్ళు, ఊపిరితిత్తులు మున్నగు నవయవములు జంటలై యుండును. వానికి అనారోగ్య స్థితి కలుగగా ఈ స్తోత్రము రోగ విమోచనము కలిగించును. అశ్వినులు ముఖ్యముగా వెలుగుల రూపమున, రంగుల రూపమున, ధ్వనుల రూపమున సృష్టిని కల్పించుచున్నారు గనుక కనులకు, చెవులకు, ఉచ్చారణమునకు సంబంధించిన బాధలు కలవారు త్వరగా విముక్తి చెందుదురు. అనగా నేత్రవ్యాధులు, చెముడు మున్నగు బాధలు, నత్తి, ముద్దమాటలు, బొంగురు గొంతుక, కీచుగొంతుక మున్నగు బాధలు కలవారి కిది ప్రత్యేక నివారణ కలిగించు స్తోత్రము.

బ్రహ్మచర్యదీక్ష వహించి, నేలపై పండుకుని, సాత్వికమైన పుష్టికరమైన ఆహారమును ఒక పూటనే భుజించి ఈ స్తోత్రమును నిత్యము సూర్యోదయ సూర్యాస్తమయములయందు పారాయణ చేయువారికి తప్పక వ్యాధి నివారణ మగును. పారాయణ చేయుటలో అర్థము తెలిసి, అందు వర్ణింపబడిన రూపములను భావించుచు ధ్యానింపవలెను.

ఈ అశ్వినీ సూక్తము సకలరోగ నివారిణి. ఈ సకల రోగనివారిణి యొక్క విద్య మొత్తము శ్వాస మీద ఆధారపడి ఉంది. ఈ స్తోత్రం వెనకాతల ఉన్న చిన్న కథ చివరి శ్లోకంలో చెప్పబడి ఉంది. 12వ శ్లోకం చూడండి. మీ (అశ్వనీ దేవతలు) మహిమను, గుణములను స్తుతించుటకు ఏ విధముగాను నేను సమర్థుడును కాదు. కన్నులు పోయిన వాడను, దారితప్పి ఈ బావిలో పడి ఉన్నాను, పైకెక్కి రాలేని వాడను, శరణు కోరదగిన మీ ఇద్దరను శరణుకోరుచున్నాను.

ఈ శ్లోకం యొక్క అర్థం ఏమిటంటే కళ్ళతో ఈ ప్రపంచాన్ని చూస్తున్నాం. ఈ శరీరంలో ఉండి "దుర్గే హమస్మిన్" దుర్గము అంటే ఈ శరీరము, ఈ ప్రపంచాన్ని అంతా చూస్తున్నాను. "చక్షుర్విహీనః" కళ్ళు లేని వాడిగానే ఉంటున్నాను. ఈ ప్రపంచంలో నాకు కనిపిస్తున్న వస్తువులనయితే చూస్తున్నాను తప్ప వసువుల వెనకాతల ఉన్నటువంటి దేవత్వాన్ని, దివ్యత్వాన్ని నేను చూడలేక పోతున్నాను. ప్రతి వస్తువు వెనకాతల కూడా ఒక దివ్యత్వం ఉంది. దేవత్వాన్ని, దివ్యత్వాన్ని చూడ లేకుండా ఉన్నాను కనుక కళ్ళు ఉండి కూడా నేను చూడలేని వాడిగా ఉన్నాను. 'స్తోతుం న శక్నోమి గుణైర్భవంతౌ' అనంతమైన నీ గుణాలు ఉన్నాయి. ఆ గుణాలను నేను ఏ విధంగాను కూడా స్తుతించలేను.

సూర్యభగవానుడు ప్రొద్దున్నే ఉదయిస్తాడు. మీరు నిద్రలేచారో లేదో తను పట్టించుకోడు తన టైమ్‌కి తను లేచిపోతాడు. మొట్టమొదట మనం అది నేర్చుకోవాలి. మన టైమ్ ప్రకారం మనం చేసుకుపోవటమే తప్ప వీళ్ళు వచ్చారా, రాలేదా, వీళ్ళెందుకు రాలేదు అనేటటువంటి మానసిక ప్రవృత్తి వదిలేయాలి. వదిలేసిన తర్వాత ఈ శరీరంలో ఉండే ఈ రెండు చక్షువులే కాకుండా ఒక జ్ఞానచక్షువు అనే ఇంకో కన్ను ఉంది. మంత్రము, యజ్ఞము ద్వారా ఆ జ్ఞాన చక్షువుని తెరవటానికి ఉపయోగించే విద్యనే మన ఋషులు మనకందించింది. దానినే ఉపనయనము అని కూడా అంటాం. అవగాహన లేకుండా ఉపనయనం అని అనేస్తాం. నయనము అంటే కళ్ళు, ఉప అంటే దగ్గరగా ఉన్న కళ్ళు. భగవంతుడికి దగ్గరగా ఉన్న కళ్ళు ఇస్తున్నాను. అంచేత పిల్లవాడికి మనం ఉపనయన సంస్కారం చేస్తున్నపుడు మనకి శక్తి ఉంటే, ధైర్యం ఉంటే భగవంతుడికి దగ్గరగా ఉండి చూడగలిగేటటువంటి కళ్ళు ఇస్తే అది ఉపనయనం అవుతుంది తప్ప, ఓ మూడు తాళ్ళు ముడివేసేసి, చేతులు పైకెత్తించేసి, ఓ 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టేసి మా అబ్బాయికి మేము ఉపనయన సంస్కారం



చేశాము అంటే 'చక్షుర్విహీనః' మనం కళ్ళు లేని వాళ్ళమే అని అర్థం. మనం జ్ఞానం పొందాలి అంటే ముందు మనకి తెలియదు అని ఒప్పేసుకుంటే సగం దూరం వచ్చేసినట్లే

'చక్షుర్విహీనః'– ఇది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. మనకి ఒక విషయం అర్థమయ్యింది అంటే అది ఆచరణలో పెట్టగలిగినప్పుడే అర్థమైనట్లు లెక్క. మనం ఆచరణలో పెట్టలేకపోయాం అనుకోండి మనకి అర్థమయ్యింది అనే భ్రమ మనకి కలుగుతుంది. అంచేత 'చక్షుర్విహీనః' అంటే కళ్ళు లేనివాడు అని కాదు, కళ్ళు ఉన్నా కూడా మనం చాలా విషయాలు పట్టించుకోం. ఎదురుగుండా సూర్యుడు ఉదయిస్తున్నాడు. సూర్యుడు అస్తమిస్తున్నాడు. మనకి కావలసిన శక్తులు అంతా ఇస్తున్నాడు, పంటలు ఇస్తున్నాడు. రోజు తర్వాత రోజు వెళ్ళిపోతూ ఉంది. గాయత్రి మంత్రం యొక్క మొట్టమొదటి గొప్పతనం ఏంటంటే ఏ మంత్రోపాసన మనం చేస్తున్నామో ఆ మంత్రాది దేవతను ప్రత్యక్షం చేసుకోటానికి మీరేమి కష్టపడక్కర్లేదు. ప్రతిరోజు అందరికీ ప్రత్యక్షమవుతూనే ఉన్నాడు ఆయన. అందుకే అశ్వినీ సూక్తం వ్రాసిన ఋషుల బాధ అది.

ఏ మంత్రోపాసన మీరు చేస్తున్నారో ఆ మంత్రోపాసన చేస్తున్న దేవత ప్రత్యక్షమవుతున్నప్పటికీ కూడా ఇంక ఏ దేవుడు ప్రత్యక్షమవ్వాలని మీరు గాయత్రి ఉపాసన చేస్తున్నారు? మొట్టమొదట గాయత్రి మంత్రాన్ని ఇవ్వటానికి కారణం ఏమిటంటే, చిన్నపిల్లలకే 5,6 ఏళ్ళ వాళ్ళకే ఉపనయన సంస్కారం ఎందుకు చేసేస్తామంటే దేవతలను ప్రత్యక్షం చేసుకునే స్థాయికి ఇంకా వాళ్ళ మనస్సు ఎదగదు కనక ప్రత్యక్షంగా కనిపిస్తున్న దేవతనే (సూర్యుడిని) దేవుడిగా ఉపయోగించారు వాళ్ళు. గాయత్రి మంత్రంలో ఉన్న మొదటి లాభం అది. అశ్వినీ దేవతల అనుగ్రహం అందరికి కలుగుగాక.

# సూపర్ మైండ్ సాధన

## యాజ్ ఎబౌ సో బిలో

### ఓంకార సాధన-1

కారణ జగత్తులో కానీ, విజ్ఞానమయకోశంలో కానీ మార్పు రావటానికి మనం ప్రయోగించే సూక్తము (ఫార్ములా) అశ్వినీ సూక్తము. ముందు రెండు నిమిషాలపాటు ఆ ప్రయోగం చేద్దాం. వినాయకుడి తొండము అంటే మీ శ్వాస లోపలికి మెల్లిగా వెళ్ళి అలాగే బయటకు రావాలి. మీకు అశ్వినీ సూక్తం ఆ శక్తిని ఇస్తుంది. మీరు బి కాంప్లెక్స్ మాత్ర రోజు వేసుకుంటుంటే ఎలాగయితే మీకు బలాన్ని ఇస్తుందో, మీ శ్వాస 12 అంగుళాల పొడవు అయ్యే శక్తి అశ్వినీ సూక్తం ఇస్తుంది. అంచేత అశ్వినీసూక్తం చదివే ముందు 3,4 సార్లు లోతుగా గాలి పీల్చి వదలండి, మామూలుగా పీల్చకండి. లోతుగా లోపలికి వెళ్ళిపోవాలి. తర్వాత మెల్లిగా వదలండి. శ్వాస పద్ధతి ఇలాగే ఉండాలి. నెమ్మదిగా గాలి లోపలికి వెళ్ళి నెమ్మదిగా గాలి వదలటం అనేది 24 గంటలు చెయ్యాలి. 24 గంటలు మీరు ఆ స్థితిలోనే అంటే, శ్వాస యొక్క స్థితి అలాగే ఉంటే అప్పుడు అశ్వినీ దేవతల యొక్క ప్రభావం మన మీద పడి జంట జంటలుగా మన శరీరంలో ఏవైతే ఉన్నాయో (రెండు కళ్ళు, చెవులు, కిడ్నీలు, లంగ్స్, చేతులు, కాళ్ళు) వాటికి ఏ రోగము రాదు. ఒకవేళ వచ్చిన చాలా తొందరగా నయమైపోతుంది. ఎంచేతంటే అశ్వినీ దేవతలని దేవతల యొక్క డాక్టర్లు అంటాం. శ్వాస విధానం 24 గంటలు జరగాలి.

ఓంకారంతో మొదలెట్టే ఏ ప్రయత్నమైనా స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలలోకి వెళ్ళాలి అనే భావన మనకి గుర్తురాకపోతే ఓంకారం ఉత్తినే నోటితో ఉచ్చారణ చేసినట్టే అవుతుంది. వేదాలన్నిటికీ మూలము ఓం అనే చెప్పుకున్నాం. వేదాలు అంటే జాగృదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థలను మూడింటినీ ఉపయోగించుకోవటం నేర్చుకోవాలి. అంచేత 'ఓం' అని ఉచ్చారణ చేసినపుడు ఈ మూడింటి మీదా మీ దృష్టి ఉంచుకోండి. మీ



జాగృదావస్థ అయినా మారుతూ ఉండాలి, మీ స్వప్నావస్థ అయినా మారుతూ ఉండాలి, లేకపోతే మీ సుషుప్తి అయినా మారుతూ ఉండాలి. దీనినే ఇంకో భాషలో స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు అని చెప్తున్నాము.

### సాధన-2

మనము పలికే వాక్కునకు హద్దైన ఆకాశ మెక్కడ నున్నది.

**సమాధానము:** అనగా వాక్కు ఎచ్చట పుట్టుచున్నదో ధ్యానము చేయమని ఉపదేశము. వాక్కు కంఠ ద్వారమున వెలువడుచున్నది గాని, కంఠమున పుట్టుటలేదు. ఊపిరితిత్తులలోనూ పుట్టుటలేదు. ఊపిరితిత్తులలో గాలి యున్నదే గాని ఉచ్చారణము సంకల్పమున పుట్టుచున్నది. మరి ఈ సంకల్పము హృదయమున పుట్టుచున్నది. గుండెకాయ భౌతిక మాత్రమే అందుండి మానసిక సంకల్పము ఎట్లు పుట్టును. కనుక గుండెకాయలోని చోటులో హృదయముండును. గుండెకాయలో దహర ఆకాశముండును. చోటు ఖాళీ స్థలములో ఇల్లు కట్టగా ఇంట్లో చోటు వేరుగా ఏర్పడినట్లు గుండెకాయలో చోటు హృదయమై జీవుడుగా మేల్కొనుచున్నది. ఊపిరితిత్తులచే శ్వాస పీల్చించుచున్నది. శ్వాసచే కంఠధ్వని వెలువడు చున్నది. అనగా ఆకాశము మేల్కొని, శబ్దమై కదలి వచ్చుచున్నది. దాన్నే శబ్ద బ్రహ్మము అన్నారు. అదియే మనలోని వాక్కునకు ఉత్పత్తి స్థానము, పరమావధి కూడ, ఇచ్చట పరమావధి ఈ వాక్కును వినునట్లు చెవి, అనగా దేహము నందు చెవి ద్వారమున వినుచున్నవాడు. ఆకాశము వాక్కు నాచరించు వాడుగా, మేల్కొని వాక్కుగా వ్యాపించి వినువాడుగా లీనమగు చున్నది. ఇట్లు వాక్కునకు సృష్టి, స్థితి, లయములు ఈ బ్రహ్మము నందే ఏర్పడుచున్నది. మనయందలి హృదయాకాశము నుండి వాక్కులు పుట్టి చెవిలోని ఆకాశమునందు లీనమగుచున్నది.

ఈ లక్షణమే శబ్దము నుండి వ్యక్తమగుచున్నది. కనుక ఆకాశము శబ్ద గుణకము అన్నారు. ఇట్లే ఈ సృష్టి కూడ ఆకాశము నుండి

ఉచ్ఛరించబడి తరంగములుగా వర్తించి ఆకాశమున మాయ మగుచున్నది. కనుక బ్రహ్మమే వాక్కునకు ఆవలి హద్దైన ఆకాశమని చెప్పబడినది.

## సాధన-3

ఏది చదివినా, ఏ సూక్తాలు చదివినా వేదాలకు సంబంధించిన విజ్ఞానం అందులో ఉంది, అంటే రెండు రకాలైన సమన్వయం కుదరాలి. అది మీ శరీరంలోను ఉండాలి శరీరం బయట ఉండాలి. దానినే పైథాగరస్ అనే మహాగురువు "యాజ్ ఎబౌ సో బిలో" అని చెప్పాడు. అంతరిక్షంలో ఏం జరుగుతూ ఉంటుందో మన శరీరంలో కూడా అదే జరుగుతుంది. అంచేత పిండాండ బ్రహ్మాండ సమన్వయం మనకి అర్థమవ్వాలి. అంటే శరీరం అనే ప్రయోగశాలని నిరోగంగా, ఆరోగ్యంగా ఉంచుకుంటూ ఉండాలి.

ఏ ఒక్కటీ తెలిస్తే అన్నీ తెలుస్తాయో అనేటటువంటి యోగవిద్య తెలుసుకోవాలి మీరు. అంచేత యోగవిద్య దేని గురించి చెప్తుందో మీకు అర్థమవ్వాలి.

నేను మూడు పదాలు మీకు నిరంతరం చెప్తూ ఉంటాను. 1. లైఫ్-జీవితం, 2. కాన్షస్‌నెస్-చేతనత్వం, 3. పదార్థము. ఈ మూడు ఉన్నాయి. లైఫ్‌ని స్పిరిట్ అని కూడా అనుకోవచ్చు. మొదటిది మన వ్యవహారిక భాషలో ఆత్మ అంటాం. రెండో దానిని పదార్థము అంటాం. ఆధునిక విజ్ఞానవేత్తలు, రాజనీతిజ్ఞులు, బిజినెస్ పీపుల్ అంటే మానవజాతిని నిర్దేశము చేసే స్థాయిలో ఉన్న వ్యక్తులకు పదార్ధ విజ్ఞానము (మెటీరియల్ సైన్స్) మాత్రమే తెలుసు. ఒక ఇంజనీర్ కావచ్చు, ఒక డాక్టరు కావచ్చు, ఓ ఐన్‌స్టీన్ కావచ్చు, బిల్‌క్లింటన్ కావచ్చు, బిల్‌గేట్స్ కావచ్చు.

"పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణమేవా వశిష్యతే" ఆత్మస్థాయిలో కష్టాలేలేవు. ఇంక పరిష్కారం ఎందుకు? ఇంక అసలు కథ చేతనత్వంలో జరుగుతుంది అన్నది అర్థ చేసుకోండి.



ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో, ఆ సైన్స్ ఏమిటి అంటే చేతనత్వం విజ్ఞానం. ఇక్కడ చేతనత్వం అంటే పరిపూర్ణమైనటువంటి ఆత్మ పదార్ధముతో చర్య జరుపుకున్నప్పుడు చేతనత్వం ఆవిర్భవిస్తుంది. చేతనత్వమంటే ఆ నియమాన్ని అర్ధం చేసుకోండి. ఆత్మ ఉంది. అది స్వయంప్రకాశమైనది, నిత్యమైనది, శాశ్వతమైనది, సనాతనమైనది, సర్వశక్తివంతమైనది. "అజోపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోపి సన్", అది ఎప్పుడైతే పదార్థము మీద చర్య జరుపుతుందో చేతనత్వం వస్తుంది. ఈ చేతనత్వంలో మూడుస్థాయిలు మనకు తెలుసు.

మొదటిస్థాయి ఖనిజాలు, అది ఆత్మే కానీ ఖనిజాల రూపంలో ఉంది, రాళ్ళ రూపంలో ఉంది. అది కూడా ఆత్మచేతనత్వమే. అది ఒక స్థాయి. సైంటిస్టులకి తెలుసు అంటే ఏ స్థాయిలో ఉన్నామంటే పదార్థము యొక్క ప్రతిక్రియ ఆత్మతో జరుపుకున్నప్పుడు ఏర్పడిన ఖనిజాల గురించి మనకు పరిపూర్ణముగా తెలుసు. చేతనత్వం యొక్క రెండోస్థాయి వృక్షజగత్తు.

వీటి గురించి మనం ఏం ఆలోచించాలంటే సూర్యుడు, నీరు లేకుండా వృక్షాలు బ్రతకలేవు. ఖనిజాలు ఉండగలవు. వృక్షాలకు సూర్యుడు, నీరు కావల్సిందే. అప్పుడు భారతీయ ఆయుర్వేద విజ్ఞానం ఆ యాంగిల్‌లోనే వెళ్ళింది. దాని గురించి కూడా సైంటిస్టులకి కావలసినంత తెలుసు. వృక్షముల యొక్క సముదాయము చేతనత్వాన్ని మార్చగలదు అని మీరు గుర్తుంచుకోండి. అందుకే వృక్షాల క్రింద సాధన చేయటం. ఇదంతా మీ చేతనత్వాన్ని మార్చగలవు.

ఇంక మూడో స్థాయి జంతువులు. జువాలజీ జంతుశాస్త్రము దీని గురించి అవస్థ పడుతున్నాం. ఖనిజజగత్తులో గ్రోత్ లేదు. మూమెంట్ లేదు. వృక్ష జగత్తులో గ్రోత్ ఉంది, మూమెంట్ ఉంది కానీ ఉన్నచోటు నుంచి కదలలేదు. జంతుజగత్తులో ఉన్నచోటు నుంచి కదలగలదు. మనిషి దగ్గరకొచ్చే సరికి యోగవిద్య తెలుసున్న వ్యక్తుల సముదాయము రావాలి.

దీనినే ఋషులు అన్నాం, యోగులు అన్నాం, సన్యాసులు అన్నాం భారతీయ చేతనత్వ విజ్ఞానంలో రకరకాల పేర్లతో పిలుస్తాం.

అంటే ఖనిజజగత్తు చేతనత్వము, వృక్షజగత్తు చేతనత్వము, జంతు జగత్తు చేతనత్వము కాకుండా దేవమానవ చేతనత్వము అరవిందో దానినే సూపర్ మ్యాన్ అంటాడు. ఈ మూడు స్థాయిలలో ఉండే లోపాలను వదిలేసుకుని ఖనిజజగత్తుని చింతామణిగా, వృక్షజగత్తుని కల్పవృక్షముగా, జంతు జగత్తుని కామధేనువుగా మార్చుకోగలుగుతాం. అదీ లక్ష్యం. కానీ ఈ లక్ష్యము లోపల ఉన్న సైన్స్ ఏమిటి అంటే మీ యొక్క చేతనత్వము ప్రణాళికాబద్ధంలో ఉండాలి. మన జీవితాలు ప్రణాళికాబద్ధంగా ఉండాలి. ఖనిజ చేతనత్వం మారితే వృక్ష చేతనత్వం వస్తుంది. వృక్ష చేతనత్వం మారిపోయి జంతు చేతనత్వం వస్తుంది. జంతు చేతనత్వం మారిపోయి కల్చర్ (సంస్కృతి), సివిలైజేషన్ (సభ్యత) ఏర్పడతాయి. ఈ సంస్కృతులన్నీ ఏర్పడిపోయిన తరువాత ఋషుల యోగమానవుల చేతనత్వం వస్తుంది. ఈ ఋషుల చేతనత్వము యొక్క గొప్పతనము ఏమిటి అంటే ప్రతి ప్రశ్నకి వాళ్ళ దగ్గర జవాబు ఉన్నది. ఏ ఋషి దగ్గరకు వెళ్ళినా మీకు సొల్యూషన్స్ వచ్చేస్తాయి. మీ సమస్యలకు యోగపరమైన సమాధానాలు ఇవ్వగలిగే వ్యక్తులున్నారు. వాళ్ళు నేర్చుకున్న విద్య ఏమిటంటే చేతనత్వ విజ్ఞానము.

ఆ ఆత్మ యొక్క ఏకైక శక్తే అనేక చేతనత్వ కోణాలుగా ప్రతిబింబిస్తూ ఉంటుంది. ఇది అవగాహన చేసుకుని మీరు కష్టపడగలిగితే ఒక సంవత్సరం లోపల మీరు గురువులుగా మారవచ్చు. ఒక సంవత్సరం చాలు సిలబస్ తెలిస్తే. ఆ సిలబస్ ఏంటో, దేని గురించి చెప్తున్నానో అర్థం చేసుకోండి. మీ చేతనత్వం మారాలి. మీ కాన్షియస్‌నెస్ మారాలి. మరి ఈ చేతనత్వం ఎలా మార్చుకోవాలి?

వృక్షజగత్తులో కొన్ని చెట్లు చూస్తాం అశ్వర్థము–శ్రీకృష్ణ చేతనత్వము వైపు, మారేడు చెట్టు–దత్తాత్రేయ చేతనత్వం వైపు తీసుకువెళ్ళుతాయి. ఒక్కొక్క చెట్టు మిమ్మల్ని ఒక్కొక్క స్థాయిలోకి తీసుకెళ్తుంది. ఇక్కడ కూడా



శ్రీరామకృష్ణ పరమహంస అందరి గురువుల కంటే ముందుకెళ్ళిపోయాడు. ఐదు చెట్లు పంచవటి, నాకు తెలిసి ఏ ఋషుల ఆశ్రమాలలోను పంచవటులు ఉన్నాయని నేను చదవలేదు.

వృక్షముల యొక్క చేతనత్వ విజ్ఞానాన్ని మనం పట్టుకోగలిగితే జంతుస్థాయిని ఉపయోగించుకోకుండా దేవతల స్థాయికి వెళ్ళిపోగలరు. రహస్యం అది. ఈ జంతుస్థాయి నుండి బయటపడాలి అంటే ఇద్దరి సహాయం మీరు తీసుకోవచ్చు. ఇటు దేవతల సహాయమైనా తీసుకోవచ్చు లేదా అటు వృక్షముల సహాయమైనా తీసుకోవచ్చు. మనకు వృక్షాల సహాయం తీసుకోవటం సులభం. అదే పూర్వకాలంలో ఋషులు చేశారు. ప్రస్తుతం మనం దేవతల సహాయం తీసుకుంటున్నాము. కానీ ప్రపంచమంతా ఎక్కువ శాతం వృక్షాల సహాయం తీసుకుంటున్నారు. ఆఖరికి రామకృష్ణ పరమహంస కూడా అదంతా చేశాక దేవతాశక్తిని పొందారు. పంచవటిలో చాలా సాధనలు చేశాడు ఆయన. అంచేత మీలో కొంతమందైనా ఆ పంచవటి అనేదాని మీద మనసు పెట్టి (5 చెట్లు) మీ ఇళ్ళల్లో వేసుకోండి. కానీ ఈశాన్యంలో మాత్రం వేయకండి. ఆశ్రమంలో వేయించవచ్చు. పార్కుల్లో వేయించవచ్చు.

యోగవిద్య అసలైన యోగము ఒకటే అది చేతనత్వంలో మార్పు. చేతనత్వాన్ని మూడు శ్రేణులుగా విభజించవచ్చు. 1) గాఢనిద్రలో ఉన్న చేతనత్వాన్ని శివుడని, 2) స్వాప్నిక జగత్తులో ఉన్న చేతనత్వాన్ని విష్ణువని, 3) జాగ్రదావస్థలో ఉన్న చేతనత్వాన్ని బ్రహ్మ అని అంటాం. ఈ మూడు రకాల చేతనత్వ విజ్ఞానాన్ని కలిపి చెప్పగలిగే వాణ్ణి గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః అనే చేతనత్వం యొక్క పరాకాష్ట గురుపూర్ణిమనాడు జరుగుతుంది.

కొంచెం సూర్యుడిని, కొంచెం నీళ్ళని ఉపయోగించుకోండి. దానినే సంధ్యావందనం అంటాం. సూర్యుడి మంత్రాలు, సూర్యచేతనత్వానికి సంబంధించిన గాయత్రి, ఇదంతా కాకుండా ఆ బీజాలను ప్రోది చేయగలిగే

వరుణుడు వీటన్నిటినీ కలిపి ఏర్పరచినటువంటి సంధ్యావందనాన్ని కనుక పట్టుకోగలిగితే గురుచేతనత్వాన్ని డైరెక్టుగా పట్టేసుకుంటాం. ఇప్పుడు బీజం ఉంది, అది ఏ చెట్టో మీకు తెలియకపోవచ్చు.

చేతనత్వ విజ్ఞానంలో ఉన్న మూడు సూత్రాలు పట్టుకోండి. ఈ మూడు సూత్రాలు ఎవరైతే చేసుకోగలుగుతారో వారు చేతనత్వ విజ్ఞానంలోకి ఖచ్చితంగా ప్రవేశించగలరు. మూడు రకాల చేతనత్వాలు ఉన్నాయని చెప్పుకున్నాం. అవి జాగృత, స్వప్న, సుషుప్తి. ఖనిజ, వృక్ష, జంతు వాటికి సంబంధించిన సంధ్యలవి. సంధ్యలంటే తలుపులు, రోడ్డుకి ఆశ్రమానికి మధ్య ఉన్న సంధ్య తలుపు. అంచేత మీరు ఆ సంధ్యలో ప్రవేశిస్తే తప్ప వెళ్ళలేరు. అది అర్థం చేసుకోండి.

అర్ధరాత్రి పూట ఒక అద్భుతం జరుగుతుంది. దానిని తురీయసంధ్య అంటాం. ఖనిజజగత్తులో నుండి మీరు డైరెక్టుగా తురీయస్థితిలోకి వెళ్ళిపోతారు. అంటే నిద్రాస్థితి నుండి సమాధిస్థితిలోకి వెళ్తారు. అసలు యాక్చువల్‌గా నాలుగు సంధ్యలు. ఈ చేతనత్వ విజ్ఞానం యొక్క సైన్స్ అర్థం చేసుకోండి మొదటిది త్రికాల సంధ్యావందనం, రెండోది దేహమే దేవాలయము అనేది నిరంతరం జ్ఞప్తికి ఉండాలి.

సూర్యుడు ఎర్రగా ఉన్నప్పుడే అశ్వినీ సూక్తం చదవండి. ప్రకృతికి అనుకూలంగా మీరు మారాల్సిందే తప్ప, మీకు అనుకూలంగా ప్రకృతి ఎప్పుడు మారదు అన్నది ఎప్పుడూ గుర్తుంచుకోండి. మీరు ప్రకృతికి అనుగుణ్యంగా మీ జీవితాలు మార్చేసుకోగలిగితే అసలు రోగాలే రావు. సూర్యోదయమప్పుడు ఆ ఎర్రటి సూర్యకిరణాలు ఉషోదయ కిరణాలు వచ్చేటప్పుడు అశ్వినీ సూక్తం చదవండి. సాయంత్రం అపుడు కూడా సూర్యుడు ఎర్రగా ఉన్నప్పుడు చూసి చదువుకోండి. దానినే సంధ్యాకాలము అంటాం.



# స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు

**భారతీయ యోగ, వేదాంత శాస్త్రాల ప్రకారం మానవుడు మూడు శరీరాల సమ్మేళనం:** భౌతిక శరీరం (స్థూల), జ్యోతిష్య/సూక్ష్మ శరీరం, మరియు కారణ శరీరం. ఇవి వరుసగా అన్నమయ కోశం, ప్రాణమయ/మనోమయ కోశాలు, మరియు ఆనందమయ కోశంతో సంబంధం కలిగి ఉండి, ఆత్మ చుట్టూ ఉండే పొరలుగా పనిచేస్తాయి.

1. **భౌతిక శరీరం (స్థూల శరీరం Physical Body):**

**నిర్వచనం:** మాంసం, రక్తం, ఎముకలతో కూడిన కంటికి కనిపించే దేహం.

**లక్షణాలు:** పుట్టడం, పెరగడం, మార్పు చెందడం, నశించడం (షడ్వికారాలు) దీని సహజ గుణాలు.

**కోశం:** ఇది అన్నమయ కోశం.

**పాత్ర:** ప్రపంచాన్ని అనుభవించడానికి, కర్మలు చేయడానికి ఇది సాధనం.

2. **జ్యోతిష్య శరీరం (సూక్ష్మ శరీరం –Astral/Subtle Body):**

**నిర్వచనం:** మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం, మరియు పంచప్రాణాలతో కూడిన శక్తి రూపం.

**లక్షణాలు:** భౌతిక శరీరం చనిపోయినా ఇది నశించదు. కలలలో, మరణానంతరం ఇది ప్రయాణిస్తుంది.

**కోశం:** ప్రాణమయ, మనోమయ మరియు విజ్ఞానమయ కోశాలు.

**పాత్ర:** ఆలోచనలు, కోరికలు, అనుభూతులకు ఇది కేంద్రం. దీనినే Heartfulness జ్యోతిష్య శరీరం అని పేర్కొంది.

**3. కారణ శరీరం (Causal Body):**

**నిర్వచనం:** ఇది అత్యంత సూక్ష్మమైనది. స్థూల, సూక్ష్మ శరీరాలకు మూలకారణం (బీజం).

**లక్షణాలు:** ఇది కేవలం అజ్ఞానం (అవిద్య) మరియు పూర్వ జన్మ వాసనల (కర్మ ఫలాలు) నిలయం.

**కోశం:** ఆనందమయ కోశం.

**పాత్ర:** నిద్రలో (సుషుప్తి) మనం అనుభవించేది ఇదే.

**నిర్వచనం:** ఇది అత్యంత సూక్ష్మమైనది. స్థూల, సూక్ష్మ శరీరాలకు మూలకారణం (బీజం).

**పాత్ర:** నిద్రలో (సుషుప్తి) మనం అనుభవించేది ఇదే. వాసనలు పూర్తిగా నశించే వరకు ఇది ఆత్మను బంధించి ఉంచుతుంది.

**ముఖ్యమైన తేడాలు (సారాంశం):**

**స్థూల శరీరం:** పదార్థం (అన్నం) – కంటికి కనిపిస్తుంది.

**సూక్ష్మ శరీరం:** శక్తి (ప్రాణం/మనస్సు) – కంటికి కనిపించదు (Astral).

**కారణ శరీరం:** బీజం (అజ్ఞానం/వాసన) – ఆత్మకు సమీపంలో ఉంటుంది.

వీటిని అధిగమించి (ముక్తి), ఆత్మ సాక్షాత్కారం పొందడమే యోగ సాధన లక్ష్యం.

**Key Differences Summary:**

Sthula: Dies at death

Sukshma: Travels to another body at death

Karana: Remains until liberation (Moksha)



# సూక్ష్మ శరీర నిర్మాణం

మనలో వుండే సూక్ష్మ శరీర నిర్మాణానికి రెండు రకములైన ఆటుపోట్లు వుంటాయి. ఒకటి, సూక్ష్మశరీరం నుండే భౌతిక శరీరానికి ప్రాణము అందుతూ వుంటుంది. ప్రాణం మనలో ఉచ్ఛ్వాస నిశ్వాసలు గాను, ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన అనే ప్రాణ ప్రవృత్తులు గాను, గుండె, ఊపిరితిత్తులు, శ్వాస అవయవములు కదలడముగాను గోచరిస్తుంది. సూర్యరశ్మినుండి ప్రాణం సూక్ష్మ శరీరంలో వుండే చక్రముల ద్వారా భౌతిక శరీరంలో ఉండే గ్రంథుల నుండి భౌతిక శరీరానికి అందింప బడుతుంది. అసలు ప్రాణం ఎట్లా మన లోపలికి వస్తుందో తెలియాలి కదా!

మన పరిసరాలలో ప్రాణశక్తి వున్నది. ఆ ప్రాణశక్తిని మన ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా లోపలికి అందుకుంటాం. సూక్ష్మ శరీరం ఏం చేస్తుందంటే, పరిసరములలోని మహా ప్రాణాన్ని, తనలోని రెండు కేంద్రముల ద్వారా (వెన్నెముక యందు రెండు భుజముల నడుమ గల గూడువద్ద, అనాహతము పైన విశుద్ధి క్రింద గల కేంద్రము ద్వారాను, ప్లీహమునకు సంబంధించిన సూక్ష్మ కేంద్రము ద్వారాను) ప్రాణాన్ని తాను అందుకుంటుంది. తానందుకొని, తనలో వుండే ప్రజ్ఞా కేంద్రముల ద్వారా భౌతికంగా వుండే గ్రంథులకి అందిస్తుంది. ఈ గ్రంథుల నుండి శరీరములోని సమస్త భాగములకు అందింప బడుతూ వుంటుంది. ఆ విధంగా సూక్ష్మ శరీరం ప్రాణాన్ని స్థూల శరీరానికి అందిస్తూ వుంటుంది. అలాగే **తెలివిని కూడ సూక్ష్మ శరీరం స్థూల శరీరానికి షట్చక్రముల ద్వారా అందిస్తూ వుంటుంది.**

రెండు, సూక్ష్మ శరీరం సరాసరి వెలుగును అందుకొని, ఆ వెలుగుని మనలో ప్రతిబింబింప జేస్తుంది. ఈ శరీరం ఆధారంగానే మనకు భౌతిక శరీరం ఏర్పడి ఉంది. ఈ శరీరం కనుక ఎప్పటికీ మన యందు పటిష్టంగా వున్నట్లయితే, భౌతిక శరీరం రాలిపోయినా కూడ సూక్ష్మ శరీరంలో

వుండడానికి అవకాశం ఏర్పడుతుంది. అటువంటి శరీర ధారులనే "దివ్య శరీరధారులు" అంటారు. దివ్య శరీరధారుల్నే "విదేహులు" అని కూడ అంటారు. 'విదేహు' అంటే విశిష్టమైన దేహము కలవారు అని అర్థం. విదేహు లంతా యోగులు. అటువంటి యోగులకు నాయకుడు జనక మహారాజు. అందుకే శ్రీ కృష్ణమూర్తి భగవద్గీతలో "జనకాదయః", జనకుడు ఆదిగా కలిగినటువంటివారు ఈ విధంగానే నిర్వర్తించుకున్నారు అనే ఉదా జనకుణ్ణి ఎన్నుకున్నాడు. కనుక విశిష్ట దేహములను మనం ధరించడం ద్వారా మరణమును దాటి, ఆ తర్వాత బ్రహ్మత్వమును పొందుటకు ప్రయత్నించవచ్చు. కనుక ఆ పద్ధతులలో జీవించడానికి కావలసిన సాధనంతా ఈ సూక్ష్మ శరీరము యొక్క పటిష్టతను బట్టి వుంటుంది.

ఈ సూక్ష్మ శరీరానికి రెండు రకాల ఆటు పోట్లుంటాయి. ఒకటి, మనలో వుండే కోరికలు అసంబద్ధంగాను, ధర్మానికి వ్యతిరేకంగాను, ధర్మాన్ని అతిక్రమించి వుంటే, కామ శరీరం అనే తుప్పు, ఈ సూక్ష్మ శరీరం చుట్టూ చేరుతుంది. అందుకే మహాత్ములంతా "కోరికలను సరిచూసుకో" అని చెప్తారు. ఇదంతా దేనివలన? కామం వలన. మరి కామం వుండ కూడదా? ఉండవచ్చు. అది ధర్మసమ్మతంగ, ప్రకృతి సిద్ధంగ, సహజంగా వుండాలి. అసహజంగాను, అతిగాను, మితిమీరిన కోరికలు కోరడంగాను వుండరాదు. ఈ రోజుల్లో భక్తులు చాలా వరకు వారి వారి వ్యక్తిగత కోరికలు తీరడం కోసం దైవాన్ని గాని, గురువును గాని ఆశ్రయించడం జరుగుతోంది. ఇది సత్యం. మనలో వుండే కోరికల మేరకు మన భక్తి కనిపిస్తూ వుంటుంది. ఎక్కడ పనులౌతుంటే అక్కడికి వెళ్తుంటారు. సద్గురువుని వాడుకొనే కాలం కాబట్టి, ఇది కలికాలం. నిజంగా మనకి భక్తి పెరిగితే, దానితో బాటు వైరాగ్యం పెరగాలి. కోరికలు తగ్గి, ధర్మసమ్మతమైన కోరికలు వుండి, క్రమంగా అవి కూడా తగ్గుతూ వుండి, బహుకొద్ది కోరికలు మాత్రమే వుండి, కోరికలు లేని స్థితి రావాలి. అదే సరియైన సాధన.



# అశ్వినీ దేవతలు

(Tathastu Devatas)

అశ్వినీ దేవతలు(అశ్వినీ కుమారులు) సూర్యపుత్రులైన కవల దైవాలు. వీరిని పురాణాలు ఆది వైద్యులుగా, ఆరోగ్య ప్రధాతలుగా వర్ణించారు. వీరు ఎప్పుడూ దయార్ద్ర హృదయంతో సంచరిస్తూ, సాయంత్రం సంధ్యాసమయంలో ప్రజలు కోరుకునే మంచి కోరికలను "తథాస్తు" (అలాగే జరుగు గాక) అని ఆశీర్వదించే "తథాస్తు దేవతలు" గా ప్రసిద్ధి చెందారు.

**జన్మవృత్తాంతం:** సూర్యుడు, సంజ్ఞాదేవి అశ్వ (గుర్రపు) రూపంలో ఉండగా జన్మించిన కారణంగా, వీరికి గుర్రపు ముఖాలు, మానవ శరీరం ఉంటాయి.

**వైద్య దేవులు:** ఆయుర్వేదాన్ని భూలోకానికి పరిచయం చేసిన వారిగా, దేవ వైద్యులుగా వీరు ప్రసిద్ధులు.

తథాస్తు దేవతలు (Tathastu Devatas) వీరు సాయంత్రం సమయంలో (ముఖ్యంగా యజ్ఞ యాగాదులు సంధ్యోపాసన, శుభకార్యాలు జరిగే చోట) సంచరిస్తు, మనం ఆ సమయంలో చేసే మంచి ఆలోచనలను, కోరికలను వెంటనే నెరవేరుస్తారని నమ్మకం.

సూక్తములనగా కొన్ని మంత్రముల సమూహమగు పాఠములు, అశ్వినీ సూక్తము ఈ వేదమంత్రములను స్వయముగా నధ్యయనము చేయవలెను. అనాదిగా వచ్చునట్టి సంప్రదాయము ఒకటి యున్నది. దాని నెఱిగిన పెద్దల దగ్గర నేర్చుకొని అనేక పర్యాయము లర్థముతో సమన్వయించుకొనుచు పఠన పాఠనములు చేయవలెను. అప్పుడు ఈ వేదమంత్రము లనబడు భాగములన్నియు దేహ భాగములుగా గల ఒక పురుషుడు మనలోనే ఉన్నాడనియు వాని దేహ వ్యాప్తియే ఈ సృష్టి యనియు, అందు బీజ రూపములైన భాగములుగా జీవుల మున్నామనియు తెలియును.

# అగ్నిసూక్తము-ముందుమాట

"వేదము గొప్పదని గర్వించుట కన్న వేద సంప్రదాయము ననుసరించి, జీవించుట శ్రేష్ఠమని" కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె.) మనకు ఉపదేశించిరి.

అగ్ని యొక్క తత్త్వము నెరిగిన మహర్షులనేకులు తాము దర్శించిన అగ్ని తత్త్వములను సూక్తములుగా మనకు అందచేశారు. ఈ అగ్నిసూక్తము ఋగ్వేదము-ప్రధమ మండలములోని ప్రధమ సూక్తము. ఇది మధుచ్ఛంద విశ్వామిత్రుని సాధన, శోధనాలఫలము.

ఈ అగ్నిసూక్తము లందు స్తుతించబడిన దైవము అగ్ని. అట్లే యుగయుగాలుగా వివరింపబడిన యోగము ఒక్కటే (అదే అగ్ని యోగము). అది అతి ప్రాచీనమైన మార్గము రాజయోగము. భవిష్యత్కాలములో నిదే రాజయోగము 'అగ్నియోగ' మనెడి పేర వ్యవహరింపబడును.

అగ్ని ఒక్కటే రెండు పనులు చెయ్యగలదు. వ్యక్త స్థితిలో ఉన్న దానిని అవ్యక్త స్థితిలోకి తీసుకెళ్ళగలదు, అంటే కంటికి కనిపిస్తున్న దానిని మాయం చేయగలదు. అవ్యక్తంలో ఆకాశంలో ఉన్న శక్తులను వ్యక్త స్థితిలోకి తీసుకు రాగలదు. ఏ ద్వారం నుండి అవ్యక్తస్థితిలోకి వెళ్తున్నామో పదార్ధాలు, ఆ ద్వారం నుండే తిరిగి పదార్థాలు వ్యక్తస్థితిలోకి వస్తాయి. ఆ ద్వారం అన్నది సమాన వాయువు మన శరీరంలో ఉన్నది నాభి దగ్గర ఉంది. దాన్నే మణిపూరక చక్రము అంటారు, అది అగ్ని తత్త్వము.

అగ్నిలోకి ఎవరైతే ఆహుతులు వేస్తున్నారో వారికి అగ్ని నవరత్నాలు ప్రసాదిస్తాడు. రత్నాలు అంటే సూర్యుడి యొక్క కిరణాలు అని అర్థం. అవి ఒక విశిష్టమైన కోణములో భూమిమీద పడినప్పుడు భూమిలో ఉన్న బీజము రత్నముగా మారుతుంది. ఈ అగ్ని సూక్తమును ఉపయోగించుకుని ఆ జ్ఞానాగ్నితో మనమందరము మార్పుచెంది పరమ గురువుల ప్రణాళికలో భాగస్థులుగా పాలుపంచుకుందాము.



దివ్యజ్ఞాన మహాత్ములు మానవాళికి నిర్దేశించిన రాజయోగ మార్గమే అగ్నియోగము. జీవాత్మగా నున్న మానవుడు విశ్వాత్మగా వికసించుట- ఇందలి ముఖ్య లక్షణము. లక్ష్యము, అనగా నిప్పు రవ్వ. అసలు దాని మూలమైన అగ్నిగా యగుట. అనగా పరిమిత తత్త్వము నుండి అపరిమిత తత్త్వమగుట.

మనలో ప్రాణశక్తి యున్నది. దానిని ప్రాణాగ్ని అని అందురు. దీనినే అశ్వమని వేదద్రష్టలు సంకేతించి యున్నారు. మనలో నిట్టి అశ్వములు రెండు గలవు. ఒకటి శ్వేతాశ్వము (తెల్లని గుఱ్ఱము). రెండవది-ఎర్రని గుఱ్ఱము. శ్వేతాశ్వము మానవునిలోని ఆధ్యాత్మికాగ్నికి సంకేతము. ఎర్రని గుఱ్ఱము సౌరాగ్నికి (Solar Fix) చిహ్నము.

ఈ 9 సూక్తాలు రోజు పారాయణం చేసుకోండి. అవగాహన చేసుకోండి. ఈ 9 సూక్తాలు చదివిన వాళ్ళ జీవితాలలో వాళ్ళు నిజంగా ఏ కోరికను మనఃస్ఫూర్తిగా కోరుకుంటారో ఆ అగ్నిదేవుడు ఖచ్చితంగా జరిపిస్తాడు. అది వేదమంత్రాల యొక్క శక్తి. రత్నధాతమమ్ నవరత్నాలు ప్రసాదిస్తాడు అగ్ని. అటువంటి అగ్ని దేవుడికి నా పాదాభివందనాలు.

**అగ్నిసూక్తము:** ఈ అగ్ని సూక్తములో చాలా ముఖ్యమైనది 6వ మంత్రము. **యదఙ్గ దాసు షేత్వమగ్నే భద్రం కరిష్యషి ।**
**తవేత్ తత్ సత్య మఙ్గిరః ॥**

ఓ అగ్ని దేవుడా! నీవు ఈ శరీరమును మాకు దానం చేసినావు. ఈ శరీరము అవ్యక్తము నుండి వ్యక్తమునకు వచ్చినది. అవ్యక్తము వ్యక్తములోకి రావాలంటే ఒక్క అగ్ని తప్ప ఇంక ఏ విధానము లేదు. అందుచేత ఏదైనా సరే వ్యక్త స్థితిలో ఉంది అంటే ఇదంతా కూడా అవ్యక్తస్థితిలో నుండి వచ్చిందే. దీనికి మూలకారణము అగ్ని. దీనినే మోడరన్ సైన్స్ హీట్ (Heat) అంటుంది. రకరకాల పేర్లతో ఆధునిక విజ్ఞానం కూడా దీనిని ఒప్పుకుంటుంది. ప్రతి వస్తువుకి కూడా తనదైనటువంటి ఒక విశేషమైన శక్తి ఉంటుంది. శక్తి అన్నా, అగ్ని అన్నా పెద్ద తేడా లేదు.

చక్రం ఎప్పుడు ఉపయోగపడుతుందంటే మీరు వెళ్ళవలసిన చోటుకు తొందరగా వెళ్ళటానికి కాదు. సమయాన్ని మీరు ఉపయోగించుకోవటానికి. సమయాన్ని ఎలా పొడిగించగలరు, సమయాన్ని ఎలా దాటగలరు. ఇది చాలా ముఖ్యమైనది. చక్రం సమయాన్ని సూచిస్తుంది. సమయాన్ని దాటాలంటే, కలలు కనటం మర్చిపోయారు. ప్రతి సైంటిస్ట్‌కీ కలలలోనే సమస్యలకి సమాధానం దొరికిందని వారు వారి డైరీలో వ్రాసుకున్నారు. ఏదైనా ఒక విషయాన్ని ఇదివరకు ప్రకృతిలో లేనటువంటి విషయాన్ని మీరు పట్టుకున్నారు అంటే అది కలల ద్వారానే వస్తుంది. కలలలో టైమ్ చాలా త్వరగా కదిలిపోతుంది. ఓ 10, 15 సం॥ల అనుభూతిని మీరు కలలలో కొన్ని నిమిషాలల్లో అనుభవిస్తారు. అనుభూతి చెందుతారు. దీని తరువాత ఇంకో కాన్షియస్‌నెస్ వుంది. మీ మనస్సును మార్చుకోవాలి. మీరు ఇంజనీర్ అవ్వాలన్నా, డాక్టరవ్వాలన్నా మీ మనస్సు మారితే కాని మీరు అవ్వలేరు. మీ డ్రీమ్ కాన్షియస్‌నెస్ మారాలి. మారితేనే మీరు అనుకున్న డాక్టరవుతారు, ఇంకేదైనా కూడా మీరు కోరుకున్నది అవుతారు.

కనుక మొదటగా మీ ఆలోచనలలో మార్పు రావాలి. మెడిటేషన్ ద్వారా ఆలోచనా విధానంలో మార్పు మీకు సంభవిస్తుంది. మన శరీరంలో 6 చక్రాలు వున్నాయి అని చెప్పితే చక్రాల గురించి ఆలోచిస్తారే (అవి ఉపయోగపడితేనే ఒక వస్తువు చూడగలవు అన్న సంగతి మీకు అర్థమవటం లేదు. నరముల ద్వారా బ్రెయిన్‌కి సమాచారం వెళ్ళాలి).

అక్కడ వున్న నీ గత అనుభవాలను విశ్లేషణ చేసుకొని మళ్ళా సక్రియ గతిన చక్రం దగ్గరకు రావాలి. మనకు 5 ఇంద్రియములు ఉన్నాయి. వీటన్నింటినీ కంట్రోల్ చేసేది మనమనస్సు. మనస్సు కనుక ఇంద్రియాల వెనకాతల లేకపోతే ఇవి ఏవీ పని చేయవు. 5 చక్రాలు, 5 ఇంద్రియాలు వీటిమీదే మీ జీవితం నడుస్తుంది. ఇందులో ఎక్కడయినా ఒక చక్రం బ్రేక్ అయితే ఆ చక్రం మీకు ఉపయోగపడదు. 5 చక్రాల మీద ఉన్నటువంటి ఈ శరీరాన్ని మీరు మీ మనస్సు అనే చక్రం వలన మీకు నచ్చింది ఒకలాగ



కన్పిస్తుంది, నచ్చనిది ఒకలాగా కనిపిస్తుంది. పృధ్వి, జల, అగ్ని, వాయువు, ఆకాశం మీరు జాగ్రత్తగా గమనిస్తే ఈ ఐదింటిలో అగ్నికి మిగిలిన 4 తత్త్వాల మీద ఆధిపత్యం వున్నది. ఆ ఆధిపత్యంతోనే మీరు ఈ మ్యాజిక్‌లన్నీ చేయగలుగుతున్నారు.

చక్రాల గురించి ఋషులు చెప్పారు. అగ్ని ఒకే చక్రము గల రథము నడుస్తున్నది. ఈ ప్రపంచాన్నంత నడిపిస్తున్నది అని చెప్పుకుంటూ వచ్చారు. అగ్ని యొక్క లక్షణాలు, అగ్ని యొక్క అన్ని రకాల స్థాయిలు, అగ్నిని ఎలా ఉపయోగించుకోవచ్చో ఆ 9 శ్లోకాలలో చెప్పేశారు. అగ్ని ఒక్కటే రెండు పనులు చెయ్యగలదు. వ్యక్త స్థితిలో ఉన్న దానిని అవ్యక్త స్థితిలోకి తీసుకెళ్ళగలదు. మనం ఏ తలుపు నుండి బయటకు వెళతామో ఆ తలుపు నుండే లోపల కొస్తాం. ఏ ద్వారం నుండి అవ్యక్త స్థితిలోకి వెళ్తున్నామో పదార్థాలు, ఆ ద్వారం నుండే తిరిగి పదార్థాలు వ్యక్త స్థితిలోకి వస్తాయి. ఆ ద్వారం అన్నది సమాన వాయువు. మన శరీరంలో ఉన్నది. నాభి దగ్గర ఉన్న ఆ ద్వారాన్ని మణిపూరక చక్రం అన్నారు. దాని యొక్క అధిదేవత అగ్నితత్త్వము. అందుచేత మీరు భగవంతుడు ఎక్కడో ఉన్నాడు, ఆ భగవంతుడిని మీరు సాధించాలి అనేటటువంటి గందరగోళంలో పడి పోకండి. ఈ శరీరమే భగవంతుడి యొక్క ఆలయం, దేహో దేవాలయం. మనమే దేవతగా-భగవంతుడిగా మారాలి. మన శరీరమే భగవంతుని ఆలయంగా మారటానికి ఒకే ఒక్క శక్తి ఉపయోగపడుతుంది. మనిషిని భగవంతుడిగా మార్చే శక్తి అగ్ని. భగవంతుడు చేసే మ్యాజిక్కులన్నీ. ఒక ఆత్మలో నుంచి ఇంకో ఆత్మలోకి ప్రవేశించుటం.

ఈ 9 సూక్తాలకి మన జాతకాన్ని, జీవితాలను శాసించేటటువంటి 9 గ్రహాలకి చాలా దగ్గర సంబంధం వుంది. ఈ 9 సూక్తాలు చదివిన వాళ్ళ జీవితాలలో వాళ్ళు నిజంగా ఏ కోరికను మనఃస్ఫూర్తిగా కోరుకుంటారో అవి ఖచ్చితంగా జరుగుతాయి. అది వేదమంత్రాల యొక్క శక్తి.

# అగ్నిసూక్తము

**(ఋగ్వేదము, మండలము-1, సూక్తము-1, ఛందస్సు-గాయత్రి; ఋషి-విశ్వామిత్ర పుత్రుడగు మధుచ్ఛందుడు)**

ఈ సూక్తమున 9 మంత్రము లున్నవి. అవి:

1. అగ్ని మీళే పురోహితం
   యజ్ఞస్య దేవ మృతిజమ్ । హోతారం రత్న ధాతమమ్ ॥
2. అగ్నిః పూర్వే భిర్‌ఋషి భిరీడ్యో నూత నైరుత ।
   స దేవాగ్ం ఏహవక్షతి ॥
3. అగ్ని నారయి మశ్నవత్
   పోషమేవ దివే దీవే । యశ సం వీర వత్తమమ్ ॥
4. అగ్నేయం యజ్ఞ మధ్వరం
   విశ్వతః పరిభూరసి । సఇద్ దేవేషు గచ్ఛతి ॥
5. అగ్నిర్హోతా కవి క్రతుః
   సత్య శ్చిత్ర శ్రవ స్తమ । దేవో దేవేభి రాగమత్ ॥
6. యదఙ్గ దాసు షేత్వమగ్నే భద్రం కరిష్యషి ।
   తవేత్ తత్ సత్య మఙ్గిరః ॥
7. ఉపత్వాగ్నే దివే దీవే
   దోషా వస్తర్ధి యావయమ్ । నమో భరన్త ఏమసి ॥
8. రాజన్త మధ్వ రాణాం
   గోపామృతస్య దీదీవిమ్ । వర్ధమానం స్వేదమే ॥
9. సనః పితేవ సూనవే గ్నే ।
   సూపాయనో భవ । సచస్వానః స్వస్తయే ॥



# సూక్త వివరణము

**1. అగ్ని మీళే పురోహితం**
**యజ్ఞస్య దేవ మృతిజమ్ ।**
**హోతారం రత్న ధాతమమ్ ॥**

**టీక:** అగ్నిం = అగ్నిహోత్రుని; పురోహితం = పురోహితుని; యజ్ఞస్య = యజ్ఞమునకు; దేవమ్ = దేవుని; ఋత్విజమ్ = ఋత్విక్కును; హోతారమ్ = హోమము చేయు వానిని; రత్న = రత్నములను; ధాతమమ్ = ధరించి యున్న వారిలో ఉత్తముని; ఈళే = స్తోత్రము చేయుచున్నాను.

**తాత్పర్యము:** పురోహితుడును, యజ్ఞమునకు దేవుడును, ఋత్విక్కు, హోత అయి యుండి రత్నములను ప్రసాదించు వారిలో ఉత్తముడగు అగ్నిని స్తోత్రము చేయుచున్నాను. "హోతారం రత్న ధాతమమ్" ఎవరైతే ఈ యజ్ఞం చేస్తున్నారో వారికి ప్రపంచంలో ఉన్న రత్నాలన్నీ దొరుకుతాయి.

**వివరణము:** అగ్ని రెండు విధములుగా నుండును. ఒకటి చోటులో నిహితమై యుండును. దాని వ్యక్తరూపమే మంట (Flame). రెండవది అంగముల యందు నిహితమై యుండును. దానినే 'అంగిరసుడు' అని కూడా అందురు. శరీరము శవము కాకుండా శివముగా నుండుటకు కారకు డీతడు.

"అగ్రే నియతి ఇతి అగ్నిః"–ముందుండి నడుపువాడు. అనగా సృష్టి సమస్తమునకు ముందున్నవాడు (అగ్నీ ప్రథమః). ఇతడు నిష్కామ కర్మ స్వరూపమును, యజ్ఞ స్వరూపమును అగు దేశ కాలమయ మూర్తి, సంవత్సరము లేక మాసము లేక అహోరాత్రములు యజ్ఞ స్వరూపములే! "యజ్" అను ధాతువునుండి యజ్ఞమను పదము పుట్టినది. అనగా ఆరాధించుట. మనలోనున్న ప్రజ్ఞ ఆ స్థాయికి వచ్చుటకు ఆరాధించు చున్నాము. పూర్వకాలంలో పుత్రకామేష్టి యజ్ఞం చేస్తున్నపుడు స్వయంగా యజ్ఞదేవుడే ప్రత్యక్షమై దశరథుని భార్యలకు కావలసిన ప్రసాదం ఇచ్చాడు,

పురోహితుడు–'పురస్తాత్ హితః'–ముందుగా హితమును కోరువాడు యని అర్థము. క్రమశః ఇది పురుషునకు హితము కోరువాడుగా మారి, అటుపై అర్చన, ఉపనయన, వివాహాది శుభకార్యములను జరిపించు వానిగా మారినది. అగ్ని సూర్యునిగా తూర్పుదిక్కున మన హితము కోరి అనుదినము ఉదయించువాడు. తూర్పు దిక్కును యజ్ఞవేదిక అనికూడ అందురు. ఎక్కడినుండి మనకు వ్యక్తమైన వెలుగు వెలువడునో, దానిని వెలుగుల దిక్కు లేక తూర్పు అని అనవచ్చును. అందుండి ఉదయించు వానిని 'మిత్రు' డందురు. అనగా మానము చేయువాడు (కొలతలు కొలుచు వాడు) అని అర్థము.

అహోరాత్రములు యజ్ఞమున కొక చక్కని ఉదాహరణము. యజ్ఞము నందు ప్రధానముగా నలుగు రుందురు, వానిని ఋత్విక్కులని వ్యవహ రింతురు. ప్రస్తుత క్రతుశాస్త్రములో వారిని Ritualists అని, Columns అని, Builders అని పేర్కొందురు. ఇవి గుప్త నామములు. వీని రహస్యార్థములను క్రతుశాలలోనే వివరించ వలెనని పెద్ద లందురు. ఈ నలుగురు ఋత్విక్కులలో ఒకరు హోత– హోమము చేయువాడు. ఒకరు ఉద్గాత– పైకి గానము చేయువాడు. ఒకరు అధ్వర్యుడు–నిర్దేశము చేయువాడు. ఒకరు బ్రహ్మ–పై ముగ్గురి ద్వారా (ఇతడు) కర్మకాండను నిర్వహించు వాడు. ఈ నలుగురు ప్రధాన ఋత్వికులను 'Master Builders' అందురు.

ఋత్విజుడు అనగా ఋతమును యజ్ఞముగా నిర్వహించువాడు అని అర్థము. సృష్టికి ముందు శాశ్వత సత్యము లుండును. అవి సృష్టిలో ప్రవర్తించునపుడు ఋతము అనబడును. 'సృష్టి యుండును' అనునది సత్యము (BE-NESS), 'సృష్టి యుండుట' (BEING) అనునది ఋతము. ఈ ఋతము యజ్ఞ స్వరూపమైనది. కార్యకారణములు రెండును తనలో నిముడ్చుకొనినది యజ్ఞము. ఈ సృష్టి యుండుట అను ఋతమును యజ్ఞముగా నిలబెట్టువాడు అగ్ని. (ఈ అగ్నియే సృష్టిగా వ్యాపించునపుడు 'అగ్నా– విష్ణవు' అనబడు స్థితిని చెందును).



సనాతన భారతీయ విజ్ఞానములో 'సంవత్సరము' యజ్ఞముగా భావించబడినది (యజ్ఞః సంవత్సరః). యజ్ఞములో నలుగురు ప్రధాన ఋత్విక్కులు సంవత్సర చక్రమందలి ఉత్తర దక్షిణ విషువములుగా పని చేయుచుందురు. వీరినే వరుసగా Winter Solstice, Summer Solstice, Vernal Equinox, Autumn Equinox అని జ్యోతిశ్శాస్త్రములో అందురు. యజ్ఞములోని హోత, అధ్వర్యుడు, ఉద్గాత, బ్రహ్మ అనువారు వరుసగా అగ్ని, వాయు, సూర్య, సోముల శక్తికి ప్రాతినిధ్యము వహించిన వారుగా వ్యవహరింతురు.

దిన చక్రములో వీరు సూర్యోదయ, సూర్యాస్తమయ, మధ్యాహ్న, అర్ధరాత్రములుగా పనిచేయుచుందురు. సంవత్సరములో ఋతువుల ధర్మములలో జీవులను పుట్టించి కోరికలు తీర్చుచుందురు. కనుక వీరికి ఋత్విక్కు లని పేరు వచ్చినది.

రత్నములనగా స్వయం ప్రకాశకములైన వెలుగులు. రత్నాలు అంటే సూర్యుని యొక్క కిరణాలు అని అర్థము. ఉదా॥ మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము మున్నగు సామాన్యమైన వెలుగులు; చిత్తవృత్తి నిరోధము, వివేకము, శమదమాది మున్నగు విశేషమైన వెలుగులు.

హోత అనగా హోమము చేయువాడు. ఇతడు భూలోకమున (Plane of Matter) ఖనిజములు మున్నగు పదార్థములను దగ్ధము చేయుట అను క్రియచే పవిత్రముచేసి, మరల సృష్టికి సంసిద్ధము చేయుచున్నాడు. సూర్యుని మార్గమున పనిచేయుచున్న ఇతని కిరణము లనబడు రత్నములచే చని పోయిన జీవుల శరీరములు అనశనములుగను, అంకురించుచున్న జీవుల శరీర నిర్మాణమునకు సాశనములుగను పనిచేయుచుండుట పురుష సూక్తమునందు కీర్తింపబడినది (సాశనానశనే అభి). ఈ రెండును తన ఉచ్ఛ్వాస నిశ్వాసములు. ఉత్తర, దక్షిణాయన రూపమున పనిచేయుచున్న సంవత్సరమూర్తినే 'ప్రజాపతి' అని ఋషులు కీర్తించిరి. ఇందు జరుగుచున్న కర్మపరిణామ చక్రము మొత్తమున కంతకును అగ్నియే కారణము. ఇందు

అగ్ని అనగా సమస్తాత్మకుడైన స్వయంప్రకాశకుడైన సనాతనుడనియు, అందినంత వరకు దేవుడని పిలువబడు వాడనియు అర్థము, **వాని (అగ్ని) ఉచ్ఛారణకు ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా జీవుల శరీరములను నిలుపుచు అందు ప్రణవముగా, ప్రాణముగా వెలుగొందును.**

(ఇచ్చటనే కౌంట్ డి సెయింట్ జర్మన్' అను మహాత్ముడు వివరించిన రహస్యార్థము నుటంకించుట ఉచితము. "The I AM in us is the cause of our breath". ఈ 'I AM' నే అగ్ని–ప్రాణాగ్నిగా వ్యవహరింతురు. ఈ ప్రాణాగ్నిచే స్పందింపబడిన ఉచ్ఛ్వాస నిశ్వాస ప్రక్రియల ద్వారా వాక్కు అనునది వెలువడుచున్నది. ఆ వాక్కు మనలోనున్న 'వాని' వాక్కు (The I AM in us). దానిని యథాతథముగా నుచ్చరించుటను సూనృతమని, దానిని విరుద్ధముగా పలుకుట అనృతమని అందురు.

మనము చేసిన తప్పిదములను, దుర్భావములను, దురుద్దేశములను, దుష్ట సంస్కారములను–ఇత్యాదులన్నిటిని మనలోని 'నేను' (I AM) అనబడు అగ్నిలో హుతము చేయవలెను. అప్పుడు మనము పురోహితునిచే పునీతు లగుదుము. ఇది అంతర్యాగ ప్రక్రియ. దీనికి బహిర్యాగ ప్రక్రియ–భౌతిక పదార్థములను అగ్నిలో ఆహుతి చేయుట; మరొక ప్రక్రియ–హారతి వెలిగించుట. కరుడు కట్టిన కరుకు భావములు మొదలగు వాటిని (దీనిని ముద్దకర్పూర మన వచ్చును) అగ్గిపుల్లతో వెలిగించినచో అవి వెలుగుల ముద్దగా మారును. అట్టి శక్తి అగ్నికి మాత్రమే గలదు).

**2. అగ్నిః పూర్వే భిరృషి భిరీడ్యో నూత నైరుత ।**
**స దేవాగ్ం ఏహవక్షతి ॥**

**టీక:** అగ్నిః = అగ్నిని; పూర్వేభిః = పూర్వుల చేతను; ఋషిభిః = ఋషుల చేతను, ఉత = మరియు; నూతనైః = క్రొత్తవారి చేతను; ఈడ్యః = స్తుతింపబడుచున్న వాడుగా (స్తుతింపదగిన వాడుగా); ఇహః = ఇచ్చటకును; దేవాన్ = దేవతలను; వక్షతి = ఆహ్వానము చేయుచున్నాడు.



**తాత్పర్యము:** అగ్ని పూర్వులైన ఋషులచేతను. నవీనులైన ఋషుల చేతను కూడా స్తుతింపబడినవాడై దేవతలను ఇచ్చటకు అనగా యజ్ఞమునకు ఆహ్వానించును గాక! అగ్నిదేవుడిని ఆహ్వానించటం అంటే మనం ఏపని మొదలు పెట్టినా ముందు జ్యోతిని వెలిగిస్తాం, దేవతలందరిని ఆహ్వానిస్తాం.

**వివరణము:** మా పూర్వులు ఏది తెలుసుకొందామని యత్నించినా ఆ తెలుసుకొనబడేది అగ్నితో చేయబడినదే. మనము పుట్టినపు డొక ఇల్లు ఉన్నది. దీని నెవరు కట్టిరి? ఎపుడు కట్టిరి? ఇత్యాది విషయములు మనకు తెలియునా? తెలియదు. భగవద్గీతలో "ఈ ఋషులు, దేవతలు నా పుట్టుక తెలియజాలరు. ఎందుకనగా వారందరూ నా యందు పుట్టినవారే కదా!" అని భగవానుడు చెప్పెను. అయినప్పటికి వీరందరు అగ్నిని గురించి ఊహించిరి.

అగ్నిని పూర్వులు, నవీనులు స్తోత్రము చేయుచున్నారు. ఈ నవీనులైనవారు కొంతకాలమునకు పూర్వులౌతారు. అనగా ఈ అగ్నియొక్క ప్రాశస్త్యము తెలిసినవారందరు ఆ నామ స్తోత్రము చేసిరి. ఇది అనుస్యూతముగా జరుగుచున్నది. ఇట్లు జరుగుచునే యుండును. ఎవరినుండి, ఎవరితో తయారు చేయబడితిమో, ఎవరిచేత వృద్ధి చెందుచున్నామో, చివరికెవరిలో లీనమగుచున్నామో వారిని స్తుతించక తప్పదు. అది కృతజ్ఞత. అది సంస్కార విశేషము. ఈ స్ఫురణ, స్మరణ అనునవి లేనిచో మానవుడు మృగతుల్యుడే!

అగ్నియొక్క ప్రభావము, ప్రకాశము, ప్రజ్ఞ మనపై పనిచేయుచున్నవి. కనుక వానిని స్తుతించుట ధర్మము.

ఈ సృష్టికి ప్రారంభమున నున్నవాడు బ్రహ్మ. అతడు కూడా అగ్నినే స్తుతించును. ప్రారంభము అనబడు Ignition ను అగ్ని యందురు. అది ప్రారంభమైన తర్వాత మాత్రమే బ్రహ్మ పుట్టును. ఈ సృష్టికి ముందుకూడ అసంఖ్యాకమైన సృష్టులు పుట్టినవి. వానికి బ్రహ్మలున్నారు. వారందరును పూర్వులే! వారికన్న కూడ ముందున్నవాడు అగ్ని

నవీనులు అనగా క్రొత్తవారు. ఇన్ని కోటానుకోట్ల సృష్టులు జరిగి పోయినవి. ఇంకను ఎన్నియో సృష్టులు రానున్నవి. అన్నిటికిని స్థూల ప్రక్రియ (Pattern) ఒకటిగనే యున్నను, ఒకదానికన్న మరియొకటి క్రొత్తగా నుండును. కోట్లమంది బిడ్డలు పుట్టి మాటలు నేర్చుచునే యున్నారు. ప్రతిబిడ్డ ముద్దుపలుకులు ఎప్పటికప్పుడు క్రొత్తగనే యుండును. ఎన్నో సూర్యోదయ ములు జరిగిపోవుచున్నను ప్రతి సూర్యోదయము నందును ఉత్తేజము నిత్యనూతనముగా నుండును. ఈ నూతనత్వము లేక నవీనత్వము అనబడు ప్రజ్ఞను నిర్వహించు వారందరికిని ఆధారమైనవాడు అగ్నియే. ఒక్క ఉదాహరణతో అగ్ని నిర్వహించు నవీనత్వమును అర్థము చేసుకొన వచ్చును. ప్రతిరోజూ రెండు పూటలు తినుచున్న ఆహారమే యైనను, ఆకలిగా నున్నపుడు క్రొత్తగానే యుండును. ఈ ఆకలిని నిర్వహించువాడు 'వైశ్వానరు' డను పేరుగల అగ్ని).

ఈ స్తోత్రము దేనికి? గాత్రశుద్ధికి, గాత్రమనగా దేహమని, స్వరమని అర్థములున్నవి. ఎవరి అతులిత కల్యాణగుణములను స్తోత్రము చేయు చున్నామో, ఆ స్తోత్రము ద్వారా వానిలో మన ముంటున్నాము. కనుక అతడు మనలో ఉంటున్నాడు. స్మరణచే ఈ స్ఫురణ కలుగును. ఈ స్ఫురణయే సుకృత్యము. దీనివలన శరీరము శుద్ధి యగుటయే గాకు మన స్వరము పునీత మగును.

మన కంఠమునుండి ఏ వాక్కు వచ్చుచున్నదో దానినే స్తుతించు చున్నాము. అనగా వాక్కును వాక్కుచే స్తుతించుచున్నాము. వాక్కును గొంతెత్తి నోరార పలుకుట; పలుకుచూ దానిని వినుట. ఈ పద్ధతిలో మనము, అది ఒకటి అగుచున్నాము. మనలో ప్రాణాగ్ని పనిచేయుచున్నది. ఉచ్ఛ్వాస, నిశ్వాసలు జరుగుచున్నవి. ఈ ప్రక్రియల ద్వారా లోనున్న వాక్కు వెలువడు చున్నది. వాక్కు నుచ్చరించుట యనగా దానికి కారణ భూతమైన అగ్నిని ఉచ్చరించుటయే! అదియే స్తోత్రము. ఆదిదేవుడైన అగ్నిని గురించి మన మెంతగా ఉచ్చరించెదమో, ఉచ్చరించుచూ విను చుందుమో, అంతగా ఆ



అగ్ని మనలో మెలకువగా నుండును. అప్పుడు రత్నకాంతులు ప్రసరించు చుండును.

మన దేహేంద్రియములలో ఒక విచిత్ర మున్నది. చెవి బయటి నుండి వినగలదు కానీ తనను తాను వినలేదు. కన్నులు మరొకదానిని చూడగలవు కానీ తమను తాము చూడజాలవు. అవి మరొక దానిని వినుటకు, చూచుటకు, రుచి చూచుటకు, పీల్చుటకు, స్పర్శ ననుభవించు టకు ఉపయుక్తమగును కానీ తమకు తాము పనికిరావు. తాను తప్ప వేరొకటి లేక యితర మున్నదనుట ఐతరేయ మందురు (Objectivity). ఈ ఇతరము నుండి 'అవిద్య' అనునది పుట్టుచున్నది. అది ప్రతిబంధక ముగా నగును. కనుక దానిని, హరణము చేయవలెను.

పూర్వ ఋషులు భృగువు, అంగిరసుడు. భృగువు – తెల్లని వెలుగు రేఖ. ఇదొక మహత్తర ప్రజ్ఞ కలది. అదే అణువు దేనిలోనైనా ప్రవేశించితే అంగిరసు డౌతాడు. అసలుండువాడు అతడే! వానికై, వానిని గూర్చి, వానివలన ఈ శరీరము నిర్మించబడినది. సూర్యకిరణము, అందుండి వచ్చిన గ్రహములు, భూమి ఇత్యాదులన్నీ భృగువు, అంగిరసుల నుండి పుట్టినవే. అగ్నిని స్మరించి ఉచ్చరించుచుండగా ఆయన దేవతలను పిలుచుకొని వచ్చును. వీరందరు కలిసి పనిచేయుచుందురు. ఉచ్చరించుట ద్వారా వారు మనలను ఉత్తేజితులను చేయుదురు. అసలు ఉచ్చరించుటకు సంకల్పము కలిగించునది వారే.

**3. అగ్ని నారయి మశ్నవత్**
**పోషమేవ దివే దివే**
**యశ సం వీర వత్తమమ్ ॥**

**టీక:** అగ్నినా = అగ్నిచేత; రయిమ్ = సంపదను; అశ్నవత్ = పొందుచున్నాడు; దివేదివే = అనుదినము; పోషంఇవ = పోషించునట్టి దానినే; యశసం = కీర్తిని; వీరవత్తమమ్ = ఉత్తమమైన సామర్థ్యమును (పొందుచున్నాడు).

**తాత్పర్యము:** యజ్ఞమునందు స్తుతింపబడిన ఈ అగ్నిచేత అను దినము తనను పోషించునట్టి సంపదను, దానివలన ఉత్తమమైన సామర్థ్యమును యజమానుడు పొందుచున్నాడు.

**వివరణము:** తన శరీరమును, సంపదను, జీవితమును సత్కార్యాచరణమునకై వినియోగించువాడు యజమాని. అనగా యజనము లేక అర్చన చేయువాడు. సంపదను తనకొరకై సేకరించుటగాక అందరి శ్రేయస్సుకై త్యాగము చేయుట; తన కొరకు దాచిపెట్టుకొనుట గాక, అందరికై పట్టు వదలుట అనునవి యజమాని లక్షణములు. వీనిని అనుభవాత్మకముగ ఆచరించువాడు యజమాని.

సంపద అనగా వానిని పోషించునట్టిది. వానికి కీర్తి నిచ్చునట్టిది. ఉత్తమ సామర్థ్యమును కలిగించునట్టిది. కాలక్రమమున సంపద అను కరెన్సీ కట్టలు, బ్యాంకులో వృద్ధి చెందు నిల్వలు, వెండి బంగారములు అనెడి అర్థము వచ్చినది. ఆకలి, దప్పిక వేసినపుడు కరెన్సీ కట్టలు ఉపశమింప చేయజాలవు. ఈ డబ్బుయొక్క విలువ చంచలము. మన మిచ్చు విలువనుబట్టి దాని ప్రాముఖ్యము పెరుగుట, తరుగుట జరుగును. ఒక దేశపు నోట్ల కట్టలు వేరొక దేశములో చెల్లుబడి కావు. వాటి నా దేశపు డబ్బు క్రింద మార్చుకొనవలసినదే కదా! అట్టి మార్పులో విలువకు పెరుగుదల, తరుగుదల ఉండవచ్చును కదా!

వేదమునందు ధన మనగా నేమో వివరింపబడినది. (ధన మగ్నిర్ధనం వాయుః) అన్ని దేశములవారికి, అన్ని మతముల వారికి ఆహారము, గాలి, నీరు, సూర్యుడు మొదలగునవి ఆవశ్యకములు. ఇవి ప్రకృతిలో సమృద్ధిగా లభించుచున్నవి. ఈ సంపద పోషణాత్మకమైనది. వీటినుండి లౌకికపరమైన సంపదను తెచ్చువానిని రైతు (రయిమ్) అని అందురు.

"ఎవరు సంపదలను స్వార్థమున కుపయోగించుకొనక, దాచుకొనక, దానబుద్ధితో ప్రవర్తింతురో అట్టివారి వద్దకు సంపదలు వచ్చును". ఇది ఒక రహస్యము. కాని దీని నాచరించుటకు ధైర్యము కావలయును.



అట్టివారికి ప్రకృతిలో నిహితమైన నిధి నిక్షేప రహస్య స్థానములు తెలియును. వారిద్వారా ఆవశ్యకములగు సహాయ, సహకారములు అవసరమగువారికి అందజేయబడును. శక్తి సామర్థ్యములు సత్క్రియలను ఫలవంతముగా నాచరించుట కుపయోగించనిచో శక్తిమంతుడు మదోన్మత్తుడు కావచ్చును. సామర్థ్యమను పదము కార్యాచరణమును సూచించును. నేల, నీరు, వేడిమి, గాలి ఇవి అన్నియు అగ్నియొక్క వివిధ రూపములే. వీటిని దేవతలని వ్యవహరింతురు. వానిని ధ్యానించుట, పూజించుట అనగా మనము కృతజ్ఞతను వ్యక్తము చేయుట అగును.

**4. అగ్నేయం యజ్ఞ మధ్వరం**
**విశ్వతః పరిభూరసి ।**
**సఇద్ దేవేషు గచ్ఛతి ॥**

**టీక:** అగ్నే = ఓ అగ్నీ!; యం యజ్ఞమ్ = ఏ యజ్ఞమును; అధ్వరం = అధ్వరమును; విశ్వతః = సమస్తము నందును; పరిభూః = చుట్టి వచ్చువాడవై; అసి = ఉన్నావు; సః + ఇత్ = అట్టి నీవే; దేవేషు = దేవతలయందు; గచ్ఛతి = పొందుచున్నావు.

**తాత్పర్యము:** ఓ అగ్నీ! అధ్వరమైన ఏ యజ్ఞమునకు అన్ని దిక్కుల యందును చుట్టివచ్చి వ్యాపించుచుంటివో అట్టి నీవు ఈ దేవతలను పొందు చున్నావు. (అనగా ఈ దేవతల రూపమును పొందుచున్నావు).

**వివరణము:** ముందు ఆయన యజ్ఞము (సృష్టి) చేయుచున్నాడు. ఆయన సంతతియైన జీవరాసులు వానిని చూచి తాము కూడా యజ్ఞము (సృష్టి) చేయుట మొదలు పెట్టిరి. ఈ విధముగా సృష్టి అఖండముగా సాగుచున్నది. ఇట్లు సృష్టి చేయుటవలన వాని కేమి లాభము? మనవంటి వారు పదిమంది ఉండటమే వానికి పరమ ప్రయోజనము. ఆయన మనకు దేవుడు. కానీ తనకు తాను ఏమీ కాదు.

అధ్వరమ్ హింస లేనిదానిగా (ధ్వ = హింసించుట). ఈ సమస్తమును తనలోనుండి తాను సృష్టించెను. కానీ తన కేమీ బాధ కలుగలేదు. తనకదియే

ఆనందము కూడ! మనము వాని ననుసరించు చున్నాము. కానీ మనలో నుండి దేనినైనను తీసివేసినచో మనకెంతయో బాధ కలుగును. దేవునకును, మనకును స్పష్టమైన భేద మిది. మన మందరము వానియందే ఉంటూ, వానిలోనే చరించుచున్నాము. మన అస్తిత్వ మంతయు వానిలోనే! ఈ సత్యము మనకు సదా ఎరుకయుండుట లేదు. "కొండ అద్దమందు కొంచెమై యుండదా" అన్నట్లు మనలో మనయంతగా నున్నాడు (అణోరణీయాన్ మహతో మహీయాన్). మన ఒక్కరిలోనే కాదు; అంతట, అన్ని కాలముల యందు ఉంటున్నాడు కనుక అతడు సమబుద్ధి.

తనచుట్టు తాను తిరుగుచు, తనచుట్టును ఒక పరివేషము (Aura) ను కల్పించెను. దాని వెంబడి తన కిరణములు ప్రసరించు మార్గముల నేర్పరచెను. ఆ మార్గముల వెంట కిరణములను ప్రసరింప జేసెను. ఆ కిరణముల వెంట భౌతిక పదార్థము రూపుకట్టుకొనుట యను ప్రక్రియ నేర్పరచెను. ఈ నడుమ ఒక రూపమును భావమయముగా కల్పించి దాని ఆధారముగా తన రూపమును తానే కట్టుకొనెను. ఒక అణువులో న్యూట్రాన్, ఎలక్ట్రాన్, ప్రోటాన్ మున్నగు భాగములలో ఈ ప్రక్రియలను గమనించ వచ్చును.

భౌతిక శరీరములో ప్రాణము, నాడులు, రక్తప్రసార మార్గములు, భౌతిక రూపము, పదార్థ రూపకల్పనము మున్నగునవి గమనింపగలము.

గ్రహములతో కూడిన సూర్యుడు ఒక పెద్ద శరీరము. అందుకూడా పరివేషము, కిరణములు, దారులు, గ్రహగతులు, వాని దారులు, దూరములు మున్నగునవి గమనింపవచ్చును. ఇది యంతయు అగ్నియొక్క వైభవము. ఇందలి వేర్వేరు అంశములను వేర్వేరు దేవతలుగా వేదములు వర్ణించినవి. ఇన్నిటికిని మొదటి దేవత, ఆధారము అగ్నియే! కనుకనే ఋగ్వేదము అగ్నిసూక్తముతో ప్రారంభమగును.

ఒకరి నొకరు హింసించుకొనకుండ, అందరూ హాయిగా జీవించెడి మార్గము చూపబడినది. అప్పుడే పుట్టిన పసివాడికి ప్రాణవాయువును



పీల్చమని ఎవరు చెప్పిరి? నాలుకపై వేయు తేనెబొట్టును చప్పరించమని ఎవరు నేర్పిరి? అట్టి బాటను అగ్ని వేసెను, మనలోగల దేవతలు లేక ప్రజ్ఞలు ఇట్టి ప్రచోదనము కలుగజేయుచుండును. మనలో స్తోత్రము చేయుచున్న కేంద్రము నేను. కేంద్రమనగా కేవలము స్థానము ప్రకారమే గాక అన్నిటికిని సమానస్థాయిలో ఉండుట ముఖ్యము. ద్రవ్యమనే ఘనము (cube) లో ఇది కప్పబడి యుండగా చూచెడి ప్రతివాడూ ఒక కేంద్రముగా, వాని చుట్టాయున్న దిశ్చక్రము (Horizon) పరిధిగా నున్నది. యజ్ఞ మనునది సృష్టి మొత్తములో నున్నది. మనలోనున్న అగ్ని ప్రత్యక్షమగుట అనగా యా పిండాండ దేవతల ద్వారానే వ్యక్తమగును. అనేక ప్రజ్ఞల సమాహారమే ఈ శరీరము. అగ్ని వారి రూపములలో నుండును.

**5. అగ్నిర్హోతా కవి క్రతుః**
**సత్య శ్చిత్ర శ్రవ స్తమ ।**
**దేవో దేవేభి రాగమత్ ॥**

**టీక:** అగ్నిః = ఈ అగ్ని; దేవః = దేవుడు (అనగా వెలుగైనవాడు); హోతా = హోమము చేయువాడు; కవి + క్రతుః = కవివలె యజ్ఞస్వరూపుడు; సత్యః = సత్యస్వరూపుడు; చిత్రశ్రవసః = రంగురంగుల చెవులు కలవాడు; తమః = శ్రేష్ఠుడు; దేవేభి = దేవతలతో కూడా; ఆ + గమత్ అన్ని వైపుల నుండి వచ్చునుగాక!

**తాత్పర్యము:**దేవుడైన అగ్ని యజ్ఞమను హోమము చేయువాడై, కవిగా పనిచేయు యజ్ఞరూపుడై, సత్యస్వరూపుడై, రంగు రంగుల చెవులు కలవాడై దేవతలతో కూడా మా యజ్ఞమునకు అన్ని వైపులనుండి వచ్చును గాక!

**వివరణము:** అగ్ని అంగముల యందు నిహితమైనవాడు. మనలో నున్న ప్రాణము అగ్నియొక్క స్వరూపము. శవమునకు, శరీరమునకు భేదము ప్రాణము. అది అగ్ని. మనిషిలోని కేంద్రము చుట్టును శరీరమును నిలబెట్టి యుంచుట కూర్పు అనబడును. అట్లే అణువునందును. ఈ

కూర్పును యోగము (Synthesis) అందురు. జీవము యోగములో నుండునుగాని విడదీయుటలో (Analysis) నుండదు.

ఈ సమస్తమును తయారుచేయుటకు అగ్ని సూర్యకిరణముల ద్వారా యజ్ఞము చేయుచున్నాడు. కిరణముల ద్వారా నీటిని పీల్చి, పైకి తీసుకుని వెళ్లి, తిరిగి వర్ష రూపముగా అనుగ్రహించుచున్నాడు. వీటిద్వారా అయనము లేర్పడినవి. ఋతువులు, ఋతుధర్మములు, మాసములు, పక్షములు, దినములు మొదలగునవి ఏర్పడినవి. అనగా క్రమశః సృష్టి పెరుగుతున్నది. ఒక విషయము గమనించవలెను. మేడ కట్టుచున్నకొలది అంతస్తులు పెరుగుచుండును. కానీ మేడ కట్టుతున్నవాడు పెరగడు. అట్లే శరీరము కూడా! లోనున్నవాడు పెరగడు, తరగడు.

భగవంతుడు తననుండి దేవతలను, పంచభూతములను సృష్టించెను. సృష్టిలో జీవరాసులు కోటానుకోట్లుగా పెరుగుచున్నవి. అందులో మానవు డొకడు. ఈ మానవు లొకరినొకరు చూచుకొనుచున్నారు. ఇష్టపడుతున్నారు. ద్వేషించుచున్నారు. మరికొంత మంది పోట్లాటలను కల్పించు కొను చున్నారు. ఆనందమయముగా గడపవలసిన జీవితమున మరికొందరు అల్లకల్లోలములను సృష్టించుకొనుచున్నారు. ఇది అంతయు అ–పూర్వము. అనగా మొదట లేదు.

అగ్ని హోమము చేయుచున్నాడు. నక్షత్ర గ్రహ తారకాదులు వెలువడినవి. వీటి అన్నింటికి సంబంధ బాంధవ్యము లేర్పరచినాడు. క్రమశః అవి పెరిగినవి. అవినాభావ సంబంధ మేర్పడినది. అంతా రస మయముగా నున్నది (కవి క్రతుః).

ఆయన సత్యస్వరూపుడు. సత్ అనగా ఉందుట. ఒక వస్తువు ఉన్నది. అది సత్యము. ఆయన అన్నిటియందు, అన్ని కాలములయందు వున్నాడు. ఇది సత్యము. ఉందుట యందు ఎరుక లేకుండ ఉన్నారు. సంసారజీవులు. సదా అస్తిత్వము పట్ల (దానినే 'నేను' అని పెద్దలు ఉపదే శింతురు) ఎరుక (Awareness) కలిగియుండుట యోగము. దానిని విస్మరించుట వియోగము.



వానికి రంగు రంగుల చెవులున్నవని చెప్పబడినది. అనగా ఉత్తమ మైన రంగులు, శబ్దములు కలవాడు. అతడు శబ్దమును, వెలుగును సృష్టించెను. వానిలో నుండి శబ్దముగా, వెలుగుగా సృష్టి వెలువడినది. అట్టి వెలుగుకు మూలమైనవాడు దేవతలతో ఏడు స్వరములతో, మూడు కక్ష్యలలో, మూడు స్థాయులలో వచ్చుచున్నాడు. ఏడు కిరణములద్వారా ఏడు రంగులు; అవి మూడు కక్ష్యలలో నుండును (ముదురు– Ultra, లేత – Infra, మామూలు–Normal). అట్లే స్వరములు: స, రి, గ, మ, ప, ద, ని; ఇవి తార, మధ్య, మంద్ర స్థాయులలో నుండును. వీనినే పురుష సూక్తములో "త్రిస్సప్తస్సమిధః కృతాః" (3×7=21) అని స్తుతించారు. (వర్ణ మనగా రెండర్థము లున్నవి. 1. శబ్దము 2. రంగు. ఇవిగాక అష్టవసువులు (8), ఏకాదశరుద్రులు (11), ద్వాదశాదిత్యులు (12), ఇరువురు అశ్వినీ దేవతలు అగ్నిలో నుండి వెలువడుచున్నారు. వీరినే 33 కోట్ల దేవతలని (అనగా 33 గుంపులుగా నున్న దేవతలని) పెద్దలు స్తుతించారు.

**6. యదఙ్గ దాసు షేత్వమగ్నే భద్రం కరిష్యషి ।**
**తవేత్ తత్ సత్య మఙ్గిరః ॥**

**టీక:** అగ్నే = ఓ అగ్నీ! యత్ + అంగ = ఏ శరీరమును; త్వం = నీవు; దాశుషే = ఇచ్చుచున్నావో (దానికి); భద్రం = క్షేమమును; కరిష్యసి = కలిగించు చున్నావు; తత్ = అట్టి; తవ = నీయొక్క ఇత్ = ఈ దానము; అంగిరః = శరీరము నందున్న వాడు; సత్యం = సత్యముగా ఉన్నది.

**తాత్పర్యము:** ఓ అగ్నిదేవుడా! నీవు ఈ శరీరమును మాకు దానము చేసినావు. దానికి నీవే క్షేమమును కలిగించుచున్నావు. నీవు దానము చేసిన ఈ శరీరము నీవు నిలబడుట చేతనే యున్నది. ఇదే సత్యము.

**వివరణము:** అగ్ని వెలుగును, మంటను ఇచ్చుచున్నది. అవి అగ్నిలోని భాగములే గాని విడిగా లేవు. ఇతరములు కావు, శరీరమునందు ప్రాణమున్నచో వేడిమి యుండును. పంచప్రాణములు, పంచభూతము లుగా అందరిలో పనిచేయుచున్నవి. దీపమును వెలిగించినచో అది

వెలుగుటయేగాక, వెలిగించు చుండును. తనను తాను యిచ్చుట అనగా నిదియే! ఇదియే ప్రధానమైన దానము.

అగ్ని వెలుగు నిచ్చుచున్నాడు. వెలిగించుచున్నాడు. దానివలన జీవరాసులకు శుభము కలుగుచున్నది. వెలుగు అధికము కాకుండా మన కంటికి సరిపోవునంత వరకే ఇచ్చుచున్నాడు. తాను ఇచ్చు వేడిమివలన మనము చైతన్యవంతము లగుచున్నాము. ఇంతకుమించిన భద్రము మరొకటి లేదు. (కానీ మానవుడు మూర్ఖత్వము వలన ప్రాణముపట్ల అజాగ్రత్తగ నుండి, తాను సంపాదించిన వాటిపట్ల అత్యంత జాగరూకత కలిగి యుంటున్నాడు).

అపారమైన 'వానిలో' పరిమితమైన మన 'నేను'ను సమర్పించు కొనవలెను. ఇది పురుష మేధము. తత్ఫలితముగా 'వానిలో' మనమున్నా మనెడి సత్యము దర్శనమిచ్చును. ప్రాణము వలన శ్వాసప్రక్రియ, ఆహార స్వీకరణ, జీర్ణమగుట, జీర్ణమైన ఆహారము రక్తమగుట, ఆ రక్తము ఆపాద మస్తకము ప్రసారమగుట జరుగుచున్నది. ఇట్టి అద్భుతమైన ప్రక్రియ మనలో జరుగుచుండగా ఈ ప్రాణ మెట్లుండునో యని దుఃఖించకూడదు. కొందరు బ్రతుకు టెట్లు? అనెడి సమస్యతో సతమత మగుచుందురు. "మన మనుకొనకుండ వచ్చితిమి. అట్లే అనుకొనకుండ వెళ్లెదము" అని మరికొందరు వేదాంత వాక్యములు వల్లించుచుందురు. వర్తమానమున జీవించకుండా తర్కవితర్కములో బడి కొట్టుమిట్టాడు చుందురు. ఇట్టి పొరలు తొలగినచో వేద దర్శనము కలుగును.

అగ్ని నుండి దేశ కాలములు, అటుపై అనేకానేకములు వెలువడినవి. తుదకు మనకీ శరీరము కూడ వచ్చినది. ఈ శరీరము వానినుండి, వాని కొరకై, వానితో వచ్చినదేగానీ మన మేర్పరచుకున్నది కాదని సదా స్ఫురణ కలిగియుండుట వివేకము. ఈ మొత్తమును మనము పరికించినచో ఒకే ఒక్కటి అనేకత్వము అగుటను దర్శింపవచ్చును. ఇది దివ్యలక్షణము. ఈ సంబంధము చేతనే వృక్షము విత్తనమునకు చిహ్నమైనది.



అంగిరసు డనగా అంగముల రసము కలవాడు. మన అంగముల సారములైన ప్రాణములు తానే అయి ఉన్నాడు. ప్రాణములు వానివి. కానీ అవి మనయందు పనిచేయు చున్నవి గనుక మన ప్రాణములని సగర్వముగా చెప్పుకొందుము. మనవి అనుకొనుట అసత్యము. అవి యజ్ఞార్థముగా వినియోగ పడినప్పుడు మనది కాదనియు, యజ్ఞార్థము మనలో నుంచబడిన దనియు తెలియును.

అగ్ని అనునది పరమాత్మ. వానికి వెలుగు, శబ్దము అనెడి ఇరువురు ద్వారపాలకు లున్నారు. వారిని వరుసగా వేదములో భృగువు అని, అంగిరసుడని వ్యవహరించిరి. వీరు పూర్వ ఋషులు. వీరు అగ్నిని స్తోత్రము చేసిరి. మనము తరువాత వారము. అనగా మనస్సు, బుద్ధి ఇత్యాదులు. మన ఉత్పత్తికి, జీవమునకు ప్రధానులు అంగిరసుడు, భృగువు, వారు నిన్ను స్తుతించిరి.

మన ప్రాణము, మన వాక్కు మన మనుగడ అగ్ని యొక్క అనుగ్రహమే. ఇంతకుమించిన శుభకరము, శ్రేయస్కరమైన దానము లేమియున్నవి?

**7. ఉపత్వాగ్నే దివే దివే**
**దోషా వస్తర్ధి యావయమ్ ।**
**నమో భరన్త ఏమసి ॥**

**టీక :** అగ్నే = ఓ అగ్నీ!; దివే దివే = ప్రతి పగలును; దోషావస్తః = ప్రతి రాత్రియు; వయం = మేము; ధియా = బుద్ధిచేత; త్వా+ఉప = నిన్ను సమీపించి; నమః = నమస్కరించుచున్నాము; భరంతః = భరించుచున్న వాడవైన నీవు; ఆ+ఇమసి = అన్నివైపుల నుండి సమీపింతువు గాక!

**తాత్పర్యము :** అగ్నిదేవా! మేము నిన్ను ప్రతి పగలును, ప్రతి రాత్రియు బుద్ధిచేత సమీపించి నమస్కరించు చున్నాము. (మా నమస్కారములను) భరించుచున్నవాడవై మమ్ము అన్నివైపుల నుండి సమీపింతువు గాక!

**వివరణము :** మన మెందు కొకరిని శరణు వేడుట, ఒకరికి లోబడి యుండుట అను ప్రశ్న పుట్టవచ్చును. ఇది అహంకారమును తెలియ జేయును. ఈ గుణము తొలిగిపోవుటకు నయము, వినయము అవసరము. జీవిత మెప్పుడును పరస్పర సహకారముతో సాగుచుండును. కనుక "నేను స్వతంత్రుడ" నని అహంకరించరాదు. మానవుడు నిట్టనిలువుగా నిలబడినా, అడ్డముగా పెరగవలెను. అనగా అందరిలోనికి పెరగవలెను. ఇట్లు పెరగ వలెనన్న వినయము, ప్రేమ మొదలగువాని నభ్యసింపవలెను.

భగవంతుడు జీవులుగా అవతరించుచున్నాడు. కనుక వానికే మనము వంగి వినయపూర్వకముగా నమస్కరించవలెను. ప్రార్థన చేయు సమయ ములో శబ్దము ద్వారాగానీ, వెలుగుగా గానీ వ్యక్తమైన శక్తిద్వారా మనకు కావలసినవి వచ్చును. "నమ్యన్తే అస్మై కామాః" అని వేదము ప్రతిపాదించిన సత్యమున నెంతయో నిగూఢ భావ మున్నది.

నీ సమీపమునకు వచ్చెద మనగా నీ వెలుగు సమీపమునకు వచ్చెదము: వెలిగెదమని భావము. వెనుకకు తిరిగితే క్రీనీడ ఉండును. క్రీనీడ పాదముల క్రింద ఉన్నవాడు వామనుడు. అతడు అటు, ఇటు, పైకి, క్రిందకు, అన్నివైపులకూ పెరిగినాడు.

ప్రతి పగలు, ప్రతి రాత్రి నిన్ను స్తుతించుచున్నా మనగా నీవలననే అనగా నీ స్వరూపమైన సూర్యుని వలన దివా రాత్రములు కలుగుచున్నవి. తెలిసిన వారికి పగలు, రాత్రి ఒకదాని కొకటి అనుబంధములుగా భాసించును. తెలియని వారికి రెండును పరస్పర విరుద్ధములుగా కనిపించును. సృష్టిలో వ్యతిరేక మనునది లేదు. వ్యతిరేక భావ ముండుటయే వృత్రాసురుడు. "నిన్ను పగలుగా, రాత్రిగా స్తోత్రము చేయుచు నీకు దగ్గరగా వచ్చుచున్నా" మనగా సూర్యోదయము, మధ్యాహ్నము, సూర్యాస్తమయము, వాటి ప్రభావములు. ఇట్లు గమనించుచూ నీకు చేరువవు తున్నామని అర్థము, ఎరుకతో జీవించుట ఇదియే.



**8. రాజన్త మధ్వ రాణాం**
**గోపామృతస్య దీదివిమ్ ।**
**వర్ధమానం స్వేదమే ॥**

**టీక :** అధ్వరాణాం = యజ్ఞములలో, రాజన్తం = వెలుగుచున్న దానిని; ఋతస్య = ఋతము యొక్క గోపాం రక్షకుడైన వానిని; దీ దివమ్ = అనుదినము వెలుగు వానిని; స్వే తనయొక్క దిమే = ఇంటియందు; వర్ధమానమ్ = వృద్ధి చెందుచున్న వానిని,

**తాత్పర్యము :** యజ్ఞమునందు విరాజిల్లుచున్న వానిని, ఋతమును రక్షించు వానిని, తన ఇంటియందు అనుదినము వెలుగుచు, వృద్ధి చెందు చున్న వానిని (అగు అగ్నిని) మేము స్తుతించుచున్నాము.

**వివరణము :** అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములందు అగ్ని వెలుగొందుచున్న వాడుగా నున్నాడు.

మనము ప్రతినిత్య ముపయోగించుకొను చున్నది, చూచు చున్నది భౌతికమైన అగ్నిని మాత్రమే. ఇది మనలో ఆకలిగా, బలముగా, శక్తిగా నున్నది. మనము చూచుచున్నది కంటికి కనుపించుచున్న వెలుగును మాత్రమే. దీనిపైన సూక్ష్మజ్యోతి ప్రాణమయమైనది. సామాన్యముగా మనము దానిని చూడజాలము. మనోమయ కోశముగా నున్న అగ్ని ఉన్నది. ఆలోచనలు, పూర్వపర ఆలోచనలు, అవగాహనలు, గ్రహణశక్తి ఇత్యాదులు దాని కార్యములే!

మనము చూచుచున్న భౌతికాగ్ని వస్తువులకు సంయోగ, వియోగము లను కలుగజేయును. వాటినే సంకలనము, వికలనమని అందురు. అనగా కొన్ని అణువులు కూడగట్టుకొని పదార్థముగా రూపొందుట జరుగును. (ఇందులకు వేడి అవసరము. అది మన మనుకొను వేడి కాకపోవచ్చును). వేడి పూర్తిగా తరిగినచో ఆ వస్తువులు ఆ యా మూలములలోనికి వెళ్లును.

ఇందు మొదటిదాని కారణముగా అచేతనములు, సచేతనము లగు చున్నవి (From inorganic to organic), తత్ఫలితముగా ఖనిజము

లాకర్షింపబడి యోగము పొందుచున్నవి. రెండవదాని కారణముగా సచేతనములు అచేతనములుగా మారుచున్నవి. వీటన్నింటికి మూలము అగ్ని. అగ్ని అన్ని కక్ష్యలలో వెలుగుచున్నాడు, వెలిగించుచున్నాడు.

'అధ్వరాణాం' అనగా జంతుహింస లేని యజ్ఞము. అధ్వరము అనగా మార్గమని మరియొక అర్థమున్నది. యజ్ఞములలో జంతుహింస యున్నదని అందురుగదా! అనెడి భావము కలుగవచ్చును. అసలు యజ్ఞము సృష్టిలోనే యున్నది. దీనిని మన మనుసరించవలెను, అనుకరించవలెను. దీనిని క్రతువు అని అందురు. మన ప్రమేయము, ప్రసక్తి, ప్రయత్నము లేకుండగనే సృష్టిలో అనేక కార్యములు జరుగుచున్నవి. ఉదాహరణకు సూర్యోదయాస్త మయములు, మాసములు, ఋతువులు, వాని ధర్మములు, అయనములు, ప్రకృతిలో కలిగెడి మార్పులు మొదలైనవి; ఇట్టివి మనలోనూ జరుగు చున్నవి. ఉచ్ఛ్వాస నిశ్వాసములు, రక్త ప్రసరణము, అన్నము జీర్ణమగుట మొదలగునవి.

మానవులు చేయు యజ్ఞములలో హింస యుండును. దీనిని 'కృతము' అని అందురు. అనగా మానవులు చేయు పనులు "భస్మాంతం శరీరం"- అందుకని మానవులు చేయవలసినది "క్రతుంస్కర- కృతంసుర" ప్రకృతిలో ఏమి జరుగుచున్నదో గమనించవలెను. మన మేమి చేయు చున్నామో గమనించవలెను. క్రతువు అనగా ప్రకృతిలో నున్న యజ్ఞము. కృతము అనగా మానవుడు చేయు యజ్ఞము.

ప్రార్థన, అర్చన, పూజ, ఆరాధన మొదలగునవి హింసలేని యజ్ఞమున కుదాహరణములు. వీటిని సక్రమముగా ఆచరించుటవలన శ్రద్ధాభక్తులు కలుగును. యజ్ఞమునకు వ్యక్తిగత ఫలమాశింప నట్టిది అని కూడ అర్థము. మనము చేయుచున్న కార్యములు యజ్ఞార్థములైనచో భగవంతుడు భూమిపై మన అందరితో నడచును. కనుక వ్యక్తిగత ప్రయోజనముల నుండి సమష్టి ప్రయోజనములకు పనిచేయుట శ్రేయోదాయకమైన మార్గము. కేవలము తనకొరకై తాను జీవించుటగాక, పదిమందినీ జీవింపచేసినప్పుడు, పది



మందితో కలసి జీవించినపుడు మానవ జీవితమునకు సార్థకత కలుగును (Live and Let Live), ఇది వేదజీవనము. ఇట్లు జీవించినచో అందరికి అన్నియు లభించును. ప్రకృతిలో సహజముగా సమృద్ధి ఉన్నది. మానవుని దుర్బుద్ధి వలన అది తరుగునట్లు చేసుకొని, కాటకములను కలిగించుకొను చున్నాడు. సద్బుద్ధి యున్నచోట అన్నియూ సమృద్ధిగా నుండును.

కనుక క్రతువును దర్శించి కృతము నాచరించవలెను. ఇదివరకు పెద్దలిట్లు ఆచరించిరి. ఆ మార్గమునే మేము అవలంబించుచూ, వారాచ రించిన సత్కర్మలను మనము కూడ ఆచరించవలెనను సంకల్పము వుండ వలెను. అనగా దేవతలు అనుసరించుచున్న మార్గము ననుసరించవలెను. దీనినే పరమగురువు పైథాగొరస్ 'దేవతల మార్గ' మని అభివర్ణించెను.

మనలో అగ్ని ప్రాణముగా వెలుగుచున్నాడు. కానీ వానిని కనిపించ నీయకుండా చర్మము, జుట్టు ఉన్నవి. అందరి లోపల అగ్నియే ఉన్నాడు. కానీ మన కుటుంబ సభ్యులని, మిత్రులని, శత్రువులని అనుకొను చుందుము. స్వతః మనమందరము అగ్ని కణములమే. ఇది సర్వత్ర ఏకీభావము (All subjectivity). దేహాదులను జూచి, ఇతరులు మనకంటే భిన్నులని భావించినప్పుడు ఎవరికి వారు విడివిడిగా నున్నట్లు కనుపింతురు. దీనినే ఇతరము లేక ఐతరేయము అందురు.

క్రతువులో నున్నది ఋతము. అనగా సహజ సత్యము. కృతములో నున్నది సత్యము. అనగా తోచిన సత్యము. ఉదాహరణకు తీపి అనునది సత్యము. పంచదార తీయగా నుండుట ఋతము, రుచి చూచినవాడు తీయగా నున్నదని చెప్పుట సత్యము. మొగమాట పడకుండా ఉన్నది యున్నట్లు చెప్పుటకు స్థైర్యము, ధైర్యము కావలెను. పంచదార తిని చేదనినవాడు "దేవతలతో అసత్యమాడెను" అని పరమగురువు పైథాగొరస్ ప్రవచించిరి. నిష్కామముగా అనేకమంది ప్రజ్ఞామయ దేవతలు మన శరీరములో నిరంతరము పనిచేయుచున్నారు. దీని కారణముగా మన శారీరక ఆరోగ్యము చెక్కు చెదరక యుంటున్నది. ఇట్టి మార్గమును మానవు

లనుసరించినచో ఉత్తమ మానవులుగా సంస్కరింపబడుటకు మార్గము సుగమ మగును.

ఋతమును గోపనము చేయువాడు అగ్ని, ఇది ఎట్లు అను సంశయము కలుగవచ్చును. ఉదాహరణకు ఒకడు కన్నుల కింపైన చిత్రములు గీయును, మరొకడు సంగీతముతో స్వరమును మరచునట్లు మైమరపు కలిగించును. వీరియందున్న అగ్ని ఆయా కళలను గోపనము చేయుచుండును. అట్టివారికి ఫొటోలను తీసినచో వారి శరీరములే కనిపించునుగానీ, వారిలో కళాత్మకమైన వైభవము కనిపించదు. గోపన మనగా నిట్టిది. ఇట్లు గోపనము చేయబడి శరీరమునందు ప్రజ్ఞలు, శక్తులు ఉండును.

సంవత్సరములు, మాసములు, పక్షములు, వారములు, అహో రాత్రములు, నిమిషములు, ముహూర్తములు- ఇట్టి కొలతలతో ఏమాత్రము చెదరకుండ జీవుడు వృద్ధి పొందుచున్నాడు. దీనినే వర్ధమానమని అందురు. ఉదా॥ శరీరము దహనమైనప్పుడు, ధాన్యము ఇంటి నుండి పొలమునకు వచ్చునపుడు అచ్చటి దేవతలు పోయిరి అని చింతించరాదు. ఆ గింజలను తినిన మానవుడు, గడ్డిని మేసిన పశువులు వాటి పేడగా తిరిగి అక్కడకే వచ్చుచున్నవి. వర్ధమాన మనగా నిట్లుండును. ఆకులు, పండ్లు కుళ్ళుట అనగా అందులోని వారు, వారి యథాస్థానములకు వెళ్లుటయే.

**ఒక అణువు క్రమశః ఖనిజమై, వృక్షమై, జంతువై, మానవుడై, దేవతయై, సూర్యుడై- ఇట్లు వర్ధమాన మగుచున్నది.** దేవతలందరు అగ్ని యందుండి, వానిలో నర్తించి, వర్తించి వానిలో లీనమౌతున్నారు.

అగ్ని దేవతలలో ప్రథముడు. విష్ణువు అవతలివాడు. వారిరువురి మధ్య సకల దేవత లున్నారు. అవతలతో అయిపోవుట ఉండదు. అగ్ని- విష్ణువు ఇట్లు వర్ధమాన మగుచుండును.

**9. సనః పితేవ సూనవే గ్నే**
**సూపాయనో భవ ।**
**సచస్వానః స్వస్తయే ॥**



**టీక :** అగ్నే = అగ్నీ!; సః = అతడు (పైన వర్ణించబడినట్టి నీవు) సూనవే = సూనునకు (పుత్రునకు); పిత = తండ్రి; ఇవ = వలె; సుంఉ పం ఆయనః = చక్కగా సమీపింపదగిన వాడవు; భవ = అగుము; చ = మరియు, సః = అట్టి నీవు; నః = మా యొక్క స్వస్తయే = శుభము కొరకు; భవ = అగుము.

**తాత్పర్యము :** ఓ అగ్నీ! పై చెప్పబడిన లక్షణములు గల నీవు కుమారునకు తండ్రివలె చక్కగా సమీపింపదగినవాడ వగుము. నీవు మా అభ్యుదయమునకు ప్రసన్నుడ వగుము.

**వివరణము :** 'పితా' అనగా పోషించి, రక్షించి, పాలించువాడు (తండ్రి) అని అర్థము. 'సూనః' అనగా వానినుండి పుట్టినవాడు (కుమారుడు). వేదములలో నామవాచకము (Nouns) లుండవు. ఉదా॥ జనకః = జన్మ యిచ్చువాడు; పితః = పోషించి, పాలించువాడు. అంతియే గాని 'తండ్రీ' అని వేదములలో నుండదు. పదములు నామవాచకములుగా పనిచేయునది లౌకిక భాష, పదములు గుణార్థకములుగా పనిచేయునది వైదిక భాష, భూమి సూర్యుడి నుండి వచ్చినది. వారిరువురికి పితాసుతుల సంబంధమున్నది.

మనము భూమినుండి వచ్చితిమి గనుక మనము సూర్యుడి సూనులము. సూర్యుడు అగ్నినుండి ఆవిర్భవించెను. జీవుడైన ఈ సూనునకు (Son), ఆ సూర్యునికి అవినాభావ సంబంధ మున్నది (from Son to Sun). ఈ విషయమునకు మాస్టర్ జ్వాల్‌కూల్ "Treatise on Cosmic Fire" అనెడి ఉద్గ్రంథములో చక్కని వ్యాఖ్యను వివరించిరి. సూనుడు సూర్యుడంతటివాడు కావలెను. అందుకు గాయత్రీ మంత్రము మార్గము. ఉపనయన సంస్కారమున గాయత్రీ మంత్ర ముపదేశము చేయునప్పుడు వటువును, ఉపదేశించు తండ్రిని గుడ్డతో కప్పుట ఒక సదాచారము. ఉప దేశించువాడగు తండ్రి, ఉపదేశము పొందు పుత్రుడు, మంత్ర స్వరూపుడగు బ్రహ్మ ముగ్గురును ఒక్కటిగా నున్నప్పుడు (Super imposed) ఉపదేశము

సార్థక మగును. దీనికి సూచనగానే ముగ్గురికి కలిపి గుడ్డ కప్పుట యను సంప్రదాయ మేర్పడినది. ఉపదేశము పొందు వాడు వివస్వంతు డగుటకు ఈ ఆచార మేర్పడినది. వివస్వంతు డనగా విశేషముగా వసించువాడు. అగ్ని సూర్యుడు అగుట అనగా వివస్వంతు డగుటయే!

కని, పెంచి, పోషించు తండ్రి తన కుమారున కెట్లు దగ్గరవాడో అట్లే "ఓ అగ్నీ! నీవు మాకు దగ్గర కమ్ము" అని మంత్ర ద్రష్ట ఇందు స్తుతించుచున్నాడు. అగ్ని సర్వత్ర యున్నను ఆయనను గూర్చిన మహత్తర విషయములు మనకు తెలియవు. వాటిని దర్శించునట్లు మనలను అనుగ్రహించును గాక! నిప్పులో చేయి కాల్చుకొనునట్లు గాక, దానిని పవిత్రముగ నుపయోగించుకొనునట్లు చేయును గాక! స్వస్తి = సు+అస్తి – మంచిగ అందరు ఉండుట జరుగునుగాక!

అగ్ని– దినమూర్తిగా, వారమూర్తిగా, పక్ష మూర్తిగా, మాసమూర్తిగా, అయనమూర్తిగా, ఋతమూర్తిగా, సంవత్సరమూర్తిగా వర్తించుచున్నాడు. మనము వానిని అనుసరించెదము గాక! ప్రకృతియే మన కాదర్శము. అందున్న ధర్మములే మన కాచరణీయములు. చీమలు, క్రిమి కీటకాదులు మొదలగునవి ప్రకృతి ధర్మముల ప్రకారము నడచుచున్నవి. అవి తమ యందలి సహజ ప్రజ్ఞద్వారా వర్తించుచున్నవి. కానీ భౌతిక పరిణామములో మానవుడు పరిణతి చెందినప్పటికీ, తనలోని సహజప్రజ్ఞకు బదులు తనకు తెలిసిన విషయములు, సమాచారముల వైపు మరింత మ్రొగ్గుతున్నాడు. ఇది క్షేమము కాదు.

ఓ అగ్నీ! ఆకాశములో సూర్యునిగా, మధ్య వాయువుగా, భూమిపై ఋతువులుగా, తద్ధర్మములుగా, మనలో గమనించే వానిగా, ఆదర్శముల ననుసరించే వానిగా, మా లోపల ప్రత్యక్షము కమ్ము. పై కక్ష్యలో ఆ విధముగా, మాలో ఈ విధముగా వర్తించుము.



# అగ్నియోగము

జీవితములోని దినచర్యను ప్రయోగశాలగా, ఆదరణ కనువైన ఆశ్రమముగా మానవ సమాజమును భావించ వలయును; మన ఆలోచనలను, వాక్కులను, కార్య కలాపములను పరిశుద్ధ పరచి అందరినీ సేవించుటకు వాటిని వినియోగించ వలయును. ఇదియే అగ్ని యోగముగా అభివర్ణించబడినది.

ఈ అగ్ని యోగము వలన కలుగు అనుభూతి నీ క్రింది సన్ని వేశములలో వర్ణించ బడినది, బుద్ధుడు శిష్యుడిని తన చేరువకు పిలిచి, "నాయనా! అర్థరాత్రి సమయమందు వినీలా కాశములో తారలను చూచితివి కదా! అవి ఎన్ని? లక్ష్యోప లక్ష్యలా" అని ప్రశ్నించును. ప్రాథమిక స్థితిలోని శిష్యుడు, "భగవాన్–ఆకాశములో కోట్లాదికోట్ల తారలను చూచితిని; అవి లెక్క పెట్టుటకు వీలుగానంత మిక్కుటముగా నున్నవి" అని జవాబు చెప్పును. ఇది అగ్ని యోగాభ్యాసమునకు పూర్వ స్థితి. ఆ సాధకుడు అగ్ని యోగ ప్రక్రియలో నుత్తీర్ణుడైన తరువాత అదే ప్రశ్నకు పరిణితమైన సమాధానము చెప్పును. ఆ సమాధాన మిట్లుండును. "ఈ వినీల విశాల ఆకాశములో అసంఖ్యాకమైన తారలు, తళుకు లీనుచున్నవి. అవి లెక్కకు మిక్కిలిగా నున్నను వాటికి నేపథ్యముగా నున్నది ఒకేఒక అగ్ని, దాని కీలలే ఇవి" అదీ అగ్ని యోగ మనగా. (పై రెండు సమాధానములను సావధానముగ నాలోచించండి. వాటి మధ్యనున్న వ్యత్యాసమర్థమగును).

యోగము లనేక మున్నవి. యోగము అనుదానికి నిర్వచనములు బహుళములుగా నున్నవి. "సమత్వం యోగ ముచ్యతే" అని, "యోగః కర్మసు కౌశలమ్" అని గీతలో భగవాను దుద్ఘాటించి యున్నాడు. మానవునిలో ప్రజ్ఞలు, శక్తులు అనేకములుగా నున్నవి. వీటినన్నింటిని ఒక చక్కని క్రమ పద్ధతిలో పెట్టుటను యోగమన్నారు హిమాలయ గురువులలోని ఒకరు (Allignment of forces is Yoga) "మూడు కక్ష్యలలో

నేకకాల మందుండుట" (Simultaneous existence in all three planes is Yogs) అని మాస్టరు సి.వి.వి. గారు ఉద్ఘాటించిరి. తనలో తానుండుట యోగము (1am in I am); అంతటా తానై యుండుట దాని పై మెట్టు (From I am in me to I am in all beings). తనలో అన్నీ యుండుట, అన్నింటిలో తానుండుట–యోగమునకు పరాకాష్ఠ.

"మానవుడా! నిన్ను నీవు తెలుసుకో" మని అన్ని జాతుల, మతములలోని పెద్దలు, వెలుగు ముద్దలు వేనోళ్ళ చెప్పి యున్నారు. (Man, know thyself) "సత్యము నెరుంగుము; అది నిన్ను రక్షించును" అని కీస్తు చెప్పియున్నారు. (Know the Truth: the Truth will save you), "సత్" అనగా ఉనికి లేక ఉండుట, మన తనువులను వాహికలుగా గల "తాను" లేక "నేను" (IAM) యొక్క అస్తిత్వమును అనుభవ పూర్వకముగా తెలుసుకొని, అదియే తాను కావలెను. ఇది యోగ విద్య లేక ఆత్మ విద్య (Yoga is the science of self-realization). జగత్తులో ఈ విశ్వము యొక్క సముచిత స్థానమును (Finees of universe in cosmos), ఈ విశ్వములో(తో) సూర్యునికి గల సముచిత స్థానమును (Fitness of Sun in universe), సూర్యునిలో గ్రహముల యొక్క స్థానమును (Fitness of planets in Sun), గ్రహములో తన స్థానమును (Fitness of man planet) తెలుసుకో వలయును. తత్ఫలితముగా ఈ జగత్తునకు తనకుగల అవినాభావ సంబంధము అనుభూతి పూర్వకముగా తెలియును. అది ఆత్మైక సంబంధము. ఇందులకు సాధకుని వ్యవసాయాత్మక బుద్ధియే కాక, భగవంతుడు, గురువు యొక్క అనుగ్రహము (Grace) ఆవశ్యకమగును".

ఇందు మూడు మెట్లుండును. 1) "జ్ఞాతుల" (తెలుసుకొనుట), 2) "ద్రష్టుం" (దర్శించుట), 3) "ప్రవేష్టుం" (ప్రవేశించుట) సాధన ద్వారా ప్రజ్ఞ భౌతిక కక్ష్య నుండి ఆత్మ కక్ష్యకు ప్రయాణించును. అటుపై ఆత్మ కక్ష్య నుండి ప్రజ్ఞ శరీరమును వెలిగించును. యోగ మనగా ప్రయాణముకాక, ప్రకాశము, ఇదొక ధ్యానైక వాక్యము–Consciousness travels from body



to spirit. Consciousness radiates from sprit to body. Yoga is radiation without travel). (ప్రాణమనెడి విద్యుత్తు మనలో ప్రసరించి, మనస్సును వ్యక్తము చేయును. ఇది అగ్నియోగములోని ప్రథమ పాఠము.

**అగ్ని యోగమనగా:**

ఇది కొంగ్రొత్త యోగమా ? అని కంగారుపడ నవసరము లేదు. దివ్యజ్ఞాన మహాత్ములు మానవాళికి నిర్దేశించిన రాజయోగ మార్గమే అగ్ని యోగము. ఇందు పేరు మార్పులు తప్ప పెను మార్పులు లేవు. జీవాత్మగా నున్న మానవుడు విశ్వాత్మగా వికసించుట–ఇందలి ముఖ్య లక్షణము; లక్ష్యము. అనగా నిప్పు రవ్వ అసలు దాని మూలమైన అగ్నిగా యగుట. అనగా పరిమిత తత్త్వము నుండి అపరిమిత తత్త్వమగుట.

ఇందలి విధాన మిట్లుండును. ప్రతి వానికి గమనశక్తి కలదు. ఆ గమన శక్తితో గమనము చేయగలగాలి. ఆ గమనము నుండి వెలుగు ప్రసరించవలెను. ప్రసరించిన వెలుగు పరివ్యాప్తము కావలయును. ఆ పరివ్యాప్తము ప్రకాశవంతము కావలయుము. ఆ ప్రకాశము నుండి దాని మూలమునకు చేరుకో వలయును. ఆ వెలుగుకు మూలము తాను కావలయును. ఇది అగ్ని యోగము. (From loco-motion to movement, From mavement to radiation, From radiation to permeation, From permeation to illumination, From illumination to Light - Agni Yoga)

పృథివి, ఆపన్, తేజస్, వాయు, ఆకాశములని పంచ భూతము లున్నవి. ఈ పంచ భూతములకు సంబంధించి పంచ యోగములున్నవి. **ఉదా:** పృథివీ తత్త్వములో కర్మను భగ్నము చేయుట – హఠయోగము, (ఉపవాసములు, నిరాహార దీక్షలు, ఆసనములు మొ॥వి). కర్మను ద్రవీభూతము చేయుట–భక్తియోగము (భజనలు–సంకీర్తనలు, సుశ్రావ్య గానము మొ॥వి). వెలుగుతో(లో) కర్మను వెలిగించుట అగ్ని యోగము. కర్మను వాయువుతో పరిశుద్ధపరచుట ప్రాణాయామము. చోటులో కర్మను కరుగునట్లు చేయుట ఆకాశయోగము Breek Karma in earth-Hatha Yoga.

Dissolve Karma in water - Bhakti Yoga. Kindle Karma in Light - Angi Yoga. Purify Karma in air - Pranayamam, Abserb Karma in space - Akasa Yoga.

**మనలో అగ్ని:**

మనలో ప్రాణశక్తి యున్నది; దానిని ప్రాణాగ్ని అని అందురు. దీనినే అశ్వమని వేద ద్రష్టలు సంకేతించి యున్నారు. మనలో నిట్టి అశ్వములు రెండు గలవు. ఒకటి: శ్వేతాశ్వము: రెండవది– ఎర్రని గుర్రము. శ్వేతాశ్వము మానవునిలోని ఆధ్యాత్మికాగ్నికి సంకేతము. ఎర్రని గుర్రము సౌరాగ్నికి (Solar Fire) చిహ్నము.

మనలోని అగ్నిని గూర్చి తెలుసుకొనుటకు ముందుగా అగ్ని అనగా ఏమిటో ఎరుగవలయును. "అగ్రేన ఆసీత్–ఇతి అగ్నిః". అన్నింటికి మూలముగా, ముందుగా (ముఖముగా) వున్నది అగ్ని. ఇది ఎట్లు ఏర్పడినది? నిరామయమైన చోటులో, ఒక బిందువు (Point) ఏర్పడును. బిందువు ఏర్పడుట అనగా చోటులో నిద్రాణముగా నున్న ఒక ప్రదేశము మేల్కాంచుట–(Awakening) అని అర్థము. దాని నెవరేర్పరచిరి? నిద్రించుచున్న మనము మేల్కాంచినట్లే అది "స్వయంభూః". (Self-Born). ఆ బిందువును అగ్ని బిందువు లేక నిప్పురవ్వ అని అందురు. అది బహు చైతన్యవంతమైనది కదా! క్రమశః వృద్ధిచెంది, ప్రకాశవంతమై, తుదకు నిప్పుల సుడిగుండముగా (Fiery whirlpool) మారి ఊహాతీతమైన ఉష్ణ ప్రకాశములతో వెలుగొందును. అదియే అగ్ని. అది తుదకు ఘనీభవించగా అందుండి వెలుగుల ముక్కగా, ముద్దగా ఒకటి విడివడును. అది సూర్యుడు (The Sun), ఏర్పడుట జీవుడు మాతృ గర్భములోనికి శుక్ర కణముద్వారా ప్రవేశించి తదాపి అందు చక్కని అభివృద్ధిపొంది. తుదకు తల్లిగర్భము నుండి వెలువడి విడివడటముపై ప్రక్రియతో చక్కని సామ్యమును కలిగి యున్నది. అక్కడ సూర్యుడు (The Sun) ఏర్పడుట, మనము భూమి నుండి వచ్చితిమి గనుక మన సూనుడు సూర్యుడి సూనులము.



తల్లి గర్భములో సూనుడు (The Son) ఏర్పడుటలో ఒకే విధాన మున్నది. ఆ సూర్యునిలో నున్నది, ఈ సూనుని (The Son) లో నున్న ఆత్మ ఒక్కటే–అని వేద ముద్ఘాటించుచున్నది. (సయశ్చాయం పురుషే, యశ్చాసావా దిత్యే, స వకః).

**అగ్ని–వాని వంశము:**

చోటులో అగ్ని నిక్షిప్తముగా నున్నది; మనలో ప్రాణాదిక ప్రవర్తనలుగా వ్యక్త స్వరూపములో నున్నది. అగ్నిహోత్రుడు, వాని కళత్ర పుత్రులు మనలో నున్నారు, బయట యున్నారు.

అగ్ని కిరువురు భార్యలు. మొదటి భార్య స్వాహాదేవి; రెండవ భార్య – స్వధాదేవి. స్వాహా (సు+ ఆహా) అనగా చక్కగా దేవతల నాహ్వానించునది. ఈమె అగ్నిహోత్రుని యందు వేడిమిగా నుండి సృష్టికి కావలసిన దేవతలను దేహ నిర్మాణమునకై ఆహ్వానించును. కనుకనే దేవతలకు హవిస్సు నర్పించునపుడు స్వాహా అని అందురు. రెండవ భార్య పేరు స్వధాదేవి. 'స్వ–ధ' అనగా తనను తాను చక్కగా ధరించుకొను శక్తి. దీనినే "ధీశక్తి" అని, సత్తువ అని అందురు. మనము లోనికి పుచ్చుకొనిన ఆధారము వలన దేహధాతువు లేర్పడి, వాని సారముగా శుక్ర శోణితము లేర్పడును. వీటి ద్వారా గర్భధారణకు కారకులైన పితృదేవతల కార్యమును సానుకూలముగా నెరవేర్చునది స్వధాదేవి. పితృ తర్పణములో "స్వధానమసి" అనుట కద్దు.

స్వాహాదేవికి పావకుడు, పవమానుడు, శుచి అని ముగ్గురు కుమారులు కలరు. పావకుడు అనగా నిప్పు; పవమానుడనగా గాలి; శుచి అనగా జ్వాల. వీరందరూ మనలో నున్నారు; అనుక్షణము పనిచేయు చున్నారు. పావకుడు అనెడి అగ్ని వలన మనము తినిన ఆహారము చక్కగా జీర్ణము కావించబడును. (దీనినే పచనాగ్ని, జఠరాగ్ని అని అందురు). పవమానుడనెడి అగ్ని వలన మనలో ఉచ్ఛ్వాస నిశ్వాసములు జరుగును.

తత్ఫలితముగా అన్నసారమైన రక్తము శరీర మందలి ప్రతి అవయవమున కందచేయబడును. రక్త ప్రసరణము జరుగును. శుచి అనగా శరీరమును పరిశుద్ధిచేయు వేడిమి. ఈ అగ్ని త్రయ పరస్పర సహకారము దేహము నారోగ్య వంతముగా వెలిగించుచున్నది. ఈ అన్యోన్యతకు భంగము కలుగనీయకుండా మనము ప్రవర్తించ వలయును. మనలో దీనిని దర్శించినచో బయట మన మెట్లు పరస్పర సహాయ సహకారములతో మెలగవలయునో విదిత మగును. దేవతలతో సహకరించుటనగా ఇదియే.

ఈ ముగ్గురు అగ్నులకు నలుబది అయిదు అగ్నులు పుట్టినవి. ఈ నలుబది అయిదు అగ్నులు, వీరి తండ్రులైన ముగ్గురు అగ్నులు, వీరికి మూల పురుషుడైన స్వాహాదేవి భర్త అగ్ని దేవుడు కలిసి మొత్తము నలుబది తొమ్మిది మంది. వీరు మనలో, బయట పని చేయుచున్నారు. వీరు సూర్యుని ఒక్కొక్క కిరణము నుండి ఏడుగురుగా, మొత్తం ఏడు కిరణములద్వారా 49 మంది దిగివత్తురు. ($7\times7=49$). వీరి వలననే దేహమందలి సప్త ధాతువులు, సప్త స్వరములు, సప్త వర్ణములు ఇత్యాది విభాగములు కలుగును. వీరి వలననే సప్త లోకములు, సప్త జిహ్వలు (జ్వాలలు) కలుగను. ఈ 49 అగ్నులు ఏడు గణములుగా మన దేహము లోపల, వెలుపల పనిచేయుచున్నారు.

అగ్ని యొక్క రెండవ భార్యయైన స్వధాదేవి కిరువురు కుమార్తెలు కలరు. అందు మొదటి కుమార్తె పేరు వయన; రెండవ ఆమె ధారణి. 'వయన' అనగా గాలిలో నెగురునది. అనగా బ్రహ్మచర్యము వలన శుక్రము పయనమై తేజస్సుగా మారును. దానివలన ధారణశక్తి కల్గును. వీరి వలన జ్ఞానము, నిష్ఠ కలుగును.

ఈ శరీరమును తీర్చిదిద్ది, రూప మేర్పరిచిన ప్రాణమును, ప్రజ్ఞలను ప్రచోదనము చేయునది అగ్నియే. అగ్ని ఆద్యుడు, ఆధ్యుడు, తండ్రి, "త్వమగ్నే ప్రభతి తం పితానస్త్వం వయస్కృతే" అని వేదము అగ్నిని కీర్తించినది.



**త్రేతాగ్నులు:**

సూర్యుని ద్వారా ప్రకాశించునది సూర్యాంతర్యామియైన అగ్ని. అట్లే మానవునిలో ప్రకాశించునది అగ్నియే. సూర్యునకు ఉదయము, మధ్యాహ్నము, అస్తమయము అనెడి మూడు స్థితులు కలవు. ఈ స్థితులలో నున్న సూర్యుడిని వరుసగా మిత్ర, పూష, వరుణ అని అందురు. వీటికి ప్రత్యామ్నాయముగా మూడు అగ్నులను సేవించుట కద్దు. వాటినే త్రేతాగ్ను లని అందురు. అవి మనలో ఆవహనీయాగ్నిగా, గార్హపత్యాగ్నిగా, దక్షిణాగ్నిగా నున్నవి. ఇవి మనలో వరుసగా జ్ఞానాగ్నిగా, జీర్ణాగ్నిగా, కామాగ్నిగా నున్నవి. మన మనేక విషయములను చదువు చుందుము; ఇందు జ్ఞాపక ముంచుకోవలసిన విషయములను మేధస్సులో నుంచుదుము. దానిని మేధో బలమని అందురు. మేధస్సులో దీనికి ఉప యుక్తమగు దానిని ఆవహనీయాగ్ని అని అందును.

రెండవది గార్హపత్యాగ్ని. సభ్యతగల యజమాని తన సంపాదన దేని కెంత ఖర్చు పెట్టవలయునో దాని ప్రకార మట్లు వెచ్చించును. నోటిద్వారా స్వీకరించబడిన ఆహారము కడుపులోనికి బోయి, జీర్ణ ప్రక్రియకు లోనై, ఆ సారము అన్ని అవయవములకు సరఫగా చేయబడును. ఇది మధ్యాహ్న సూర్యుడైన పూషకు సంబంధించిన లక్షణము. పూష అనగా పోషించువాడని అర్థము. ఇందు ప్రేమ ముఖ్య లక్షణము.

మూడవది దక్షిణాగ్ని. ఇది నాభిక్రింద యున్న స్థాన మందుండును. జాగ్రత్తగా పరిపోషించు కోవలసిన అగ్ని-ఇది. అందులకు సౌశీల్యము, సత్ప్రవర్తన, ఏకపత్నీ వ్రతము, బ్రహ్మచర్యము మొ॥నవి పాటించ వలయును. దీనికి భంగము కలుగకుండా ప్రవర్తించ వలయును. దీనినే కామాగ్ని అని అందురు. సత్సంతానము కొరకు దీనిని వివేకవంతముగా వినియోగించుకో వలయుము.

(ఆవహనీయాగ్ని) జ్ఞానము ద్వారా-నిర్మలత్వము, ప్రశాంతత, ఆనందము కలుగ వలయును. (గార్హపత్యాగ్ని) ప్రేమ ద్వారా-ఏకత్వ

మనుభూతి కావలయును. (దక్షిణాగ్ని) బల వీర్యములను-సేవ కుపయో గించవలయును. అగ్ని యోగమందు అచరించవలసిన విధానమిది.

**మంథనాగ్ని :**

సృష్టిలో మూడు విధములైన అగ్నులున్నవి. అవి: వైద్యుతాగ్ని (Electric fire), సౌరాగ్ని (Solar fire), మంథనాగ్ని లేక సంఘర్షణాగ్ని (Fire by Friction).

రాపిడి వలన పుట్టునది మంథనాగ్ని. చోటులో అంతర్లీనముగా నున్న అగ్నిని మంథన ప్రక్రియ (రాపిడి) ద్వారా చిలికి వెలికి తీయుదురు. అగ్ని తాను వెలుగుగాక, వెలిగించును. ప్రతి జీవి ఒక నిప్పురవ్వ. ఆ రవ్వ మనలో ప్రాణముగా నున్నది. ఆ నిప్పురవ్వ నుండి అనేక నిప్పురవ్వలను కల్పించవచ్చును. అనగా ప్రాణము మరియొక ప్రాణమును కల్పించును. పురుషుడు, స్త్రీ కామాగ్ని ద్వారా సంతానమును పొందుదురు. (Life creates Life, Father creates Son), వివాహితులైనవారు యథాశక్తిగా తరములను సృష్టించుదురు. ఇట్లు ప్రాణ మనెడి అగ్ని దంపతుల ద్వారా ప్రతి గృహ మందు వెలుగొందును.

ఈ మంథనాగ్నికి ఏడు జ్వాల లున్నవి. (Flames). అందు ఏడవది మనస్సు. ఆ మనస్సు ప్రవర్తించుటకు ప్రాణము గల శరీర ముండ వలయును. పంచేంద్రియముల ద్వారా మనస్సు శబ్ద, స్పర్శ, రూప, గంధాదుల ననుభవించును. మనస్సు అనెడి పూవునకు అయిదు రేకలు లేక దళములకు మూలము మనస్సు.

మనస్సు ఊర్ధ్వ మనస్సు (Higher Mind) మరియు అథో మనస్సు (Lower Mloid) అని రెండు విధములు. అథో మనస్సు భౌతిక విషయముల పట్ల ఆసక్తి, వ్యామోహము కలిగి, మానవుడిని వాటిపైపు లాగుచుండును. మనస్సునకు లోబడిన వారందరూ ఈ ప్రలోభమునకు గురి అవుదురు. మనస్సును బంధించలేము, కానీ అదుపు చేయగలము. అదుపు చేయుటతో ప్రారంభించినప్పుడు అగ్నియోగ మారంభ మగును. మనస్సు అనెడి



జ్వాలకు ఉపజ్వాలలు కలవు. మనస్సుతో పోరాడుట, రాపాడుటకాక, దానిని మంచి విషయములపై మరలించి, అందు కరుగునట్లు చేయుట సర్వ సమ్మతమైన, సుఖప్రదమైన విధానము. అందులకుగాను సదా ఏదో ఒక పనిలో మనస్సు సంలగ్న మగునట్లు చేయవలయును. ఆ స్థితిలో దేశ కాలముల విషయమే మనస్సుకు స్ఫురించదు. మరి పని యొక్క ఫలితముల మాటేమిటి? అనెడి సందేహము రావచ్చును. పనులు, వాటి ఫలితములు, మరల సంకల్పములు, ఫలితములు ఇవి అన్నియూ బంధన కారణములగు నని అందురు. వీటి నన్నింటినీ తనలో నున్న జ్ఞానాగ్ని యందు అర్పణము చేయవలెను.

పని చేయుద మనెడి తలపు మనస్సు అనెడి జ్వాల నుండి వచ్చిన నిప్పురవ్వ. ఈ రవ్వ జ్వాలలో, మనస్సు అనెడి జ్వాల తనలోనున్న 'నేను' అనే జ్ఞాన మనెడి అగ్నిలో అర్పించినచో మరి ఫలితములు, తలపు లుండపు

నాలుగు అంగుళముల నాలుక మానవుడిని అతలాకుతలము చేయుచున్నది. నాలుక రుచి చూచుటకు, వాక్కుల నుచ్ఛరించుటకు ముఖ్యము. వాక్కుల యందు, రుచి యందు అగ్ని యోగ సాధకుడు సంయమనమును పాటించును.

తనవారు, పరాయివారు అను బేధమును మనస్సు కల్పించును; ఫలితముగా మమకారము, విద్వేషములు, పుట్టును. వాటిని పరిహరించుట కొకటే మార్గము. అందరి యందున్న, సామ్యమును, ఏకత్వమును దర్శించుట. అందరియందు ప్రాణాగ్ని యున్నది. దాని దృష్ట్యా చూచినచో, భిన్నత్వముండదు; పరాయివారు లేరు, అందరూ మనవారే అని తెలిసియుండదు; పరాయివారు లేరు, అందరూ మనవారే అని తెలియును (No others, all brothers).

దీనిని అభ్యసించుట కొక ప్రయోగశాల కావలయును గదా! ఇతరులతో మనకుగల పరిచయ సంబంధ బాంధవ్యములే అందులకు తగిన ప్రయోగశాల. మన వాక్కు, ఇతరులపట్ల మన ప్రవర్తన-వీటిని

నిత్యాభ్యాసములుగా గ్రహించి పాటించినచో చక్కని ఫలితము లందవచ్చును. తత్ఫలితముగా మనము మంథనాగ్ని నుండి రెండవ అగ్నియైన మానసిక లేక సౌరాగ్నికి అధిరోహించగలము.

మానసికాగ్ని లేక సౌరాగ్ని నుండి వైద్యు తాగ్నిని (Electric Fire) చేరుటకు ప్రభవించగలము. ఇందువలననే ఈ మార్గమంతటిని అగ్ని మార్గమని అందురు. మానసిక కక్ష్య నుండియే మనము అగ్ని కక్ష్యకు పురోగమించగలము. ఒక స్థితి నుండి మరియొక స్థితిలోనికి మార్చు వాహికగా అగ్ని వ్యవహరించును. (ఎట్లనగా–) వేడివలన మంచుగడ్డ కరిగి నీరుగా మారును; ఆ నీరు ఆవిరిగా మారును. తిరిగి ఆ ఆవిరి నీరుగా అటుపై మంచు గడ్డగా మారును. అదే చందములో ద్రవ్యము లేక పదార్థము (Matter) మనస్సుగా మారును. (దీనినే ఒక పరమ గురువు అణువులు పదార్థముగా, పదార్థము మనస్సుగా మారునని సూత్రీకరించి యున్నాడు. (Atoms become Matter, Matter becomes Mind) (మనస్సు రెండు రకములు–అథో మనస్సు (Lower Mind), మరియు ఉన్నత మనస్సు (Higher Mind) ఈ ఉన్నత మనస్సునే బుద్ధి అందురు. అది సృజనాత్మక శక్తి కలది. మనస్సు సృజనాత్మక బుద్ధిగా మారును. ఆ బుద్ధి శుద్ధమైన ప్రేమగా మారును. ఆ పరమ ప్రేమలో మనమందరము ఒకటిగా తేలుచుందుము. (దీనినే (From love to oneness) అని అందురు. అనగా ఏకత్వమగుట). అందుండి మరల మనము ఆధోకక్ష్యల లోనికి అనగా మనస్సు, ద్రవ్య కక్ష్యలలోకి దిగుదుము–కానీ ఇతరులతో మనకున్న సామ్యత్వము మరువక యుందుము.

అగ్ని యోగములో ఊర్ధ్వ ప్రయాణము, అథో ప్రయాణము – రెంటిని అభ్యసించవలని యున్నది. ఊర్ధ ప్రయాణమనగా–అనేకత్వము నుండి ఏకత్వములో ప్రయాణించుట మన ప్రవృత్తుల రీత్యా, ఆవేశ కావేశముల రీత్యా ఒకరికి మరొకరికి మధ్య వ్యత్యాస మున్నది. కానీ అగ్ని యొక్క ఉన్నత కక్ష్యలను సమీపించు చున్నపుడు, మన అస్తిత్వమనెడి జ్వాల,



మూలమైన ఏకైకమైన అగ్నిలో ఒక భాగముగా, అంశగా గమనించెదము. అనగా ఉన్నది ఒకేఒక అగ్ని; దానికానేక జ్వాలలు.

ఆ ఏకైక అగ్ని నుండి క్రిందకు దిగి వచ్చునప్పుడు, మనమొక జ్వాలగా నుందుము. ఇతరుల కంటే భిన్నమైన వ్యక్తిగా దిగివత్తుము; కానీ నేపథ్య మందున్న ఏకైకాగ్నితో మనకుగల సాదృశ్యతను (Identity) ఏ మాత్రము మరువకుందుము.

ఇట్లు మనము అగ్ని నుండి జ్వాలగా విశ్వసింపబడుదుము; జ్వాల నుండి అగ్నిగా ఉచ్ఛ్వసింప బడుదుము. మన శ్వాస ఈ రెండు ప్రక్రియలతో గుర్తించబడుకు. (సూక్ష్మముగా) ఇది అగ్ని యోగము. ఇందులకై మన మాచరించ వలసినది ఒకటి యున్నది. దినచర్యలో మన ఆలోచలను, వాక్కులను, కార్యకలాపాలను పరిశుద్ధపరిచి అందరినీ సేవించుటకు వాటిని వినియోగించవలెను. ఇదియే అగ్నియోగం.

**అగ్ని యోగములో:**

ఈ సాధనలో వానిలోగాని ఎవరిపట్లగాని ఉద్వేగము, ఉద్రిక్తత యుండదు; కనుక సాధకుడు ప్రశాంతముగా నుండును. అందరి హితము, క్షేమము గోరెడు మనస్సు (Positive mind) యుండును; కనుక నిష్కారణ ఆప్యాయత, ఆత్మీయతతో ప్రవర్తించును. ప్రేమించుటయేకాని ద్వేషించుట యుండదు. ఆ ప్రేమాగ్నిలో ఏకత్వ ముండును (Love to oneness). జీవరాశు లందరిలోనున్న ఏకాగ్నిని దర్శించును. అందరిపట్ల ఋజు వర్తనము మృదు మధుర ప్రవర్తన ముండును. వాని ప్రజ్ఞ అగ్ని వలె ఉర్ధ్వ ముఖముతో నుండును. దీనిని జ్వాలా మార్గమని (Path of flame) అందురు. వాని తలపులు, పలుకులు, పనులు, అన్నీ వానిలో ఊర్ధ్వ ముఖముగానున్న ప్రజ్ఞ అనెడి అగ్ని యొక్క దీప్తులే. ఫలితముగా వాని వెన్నెముక వెలుగుల దండమగును.

**చక్రములు–పద్మములు:**

మానవునిలోని వెన్నెముకను బ్రహ్మదండమని అందురు. అందనేక

శక్తులు, సిద్ధులు నిక్షిప్తమై యుండును. సాధకుడు వెన్నెముకలో కుండలిని శక్తిని, ఉర్ధ్వముఖము పట్టించును. క్రమశః అందున్న ఆరు శక్తి కేంద్రములు (Centres of forces) మేల్కొంచును; ఫలితముగా కొన్ని చక్రములు మేల్కొంచి కొన్ని శక్తులు వ్యక్తమగును. దీనిని చక్ర భేదనమని భేషజముగా చెప్పుట కద్దు. ఈ శక్తులు సిద్ధులలోపడి సాధకుడు క్రింద మీదకు చక్రగతు డగును; మరల సాధన, ఆరోహణము, పతనము, మరల సాధన, ఆరోహణము ఇట్లు గిరగిర తిరుగుతుండును.

రాజయోగమైన అగ్ని యోగములో వెన్నెముక యందు చక్రములకు బదులుగా నూతన కేంద్రము లేర్పడును. అవి 1) సహస్రారము, ఆజ్ఞా చక్రము-విశుద్ధి కేంద్రముల మధ్య, 2) అజ్ఞా చక్రము-విశుద్ధి కేంద్రముల మధ్య, 3) విశుద్ధి, అనాహత కేంద్రములమధ్య, 4) అనాహతము లేక హృదయ కేంద్రమందు, 5) హృదయ కేంద్రము-మణిపూరక కేంద్రముల మధ్య, 6) మూలాధార కేంద్రమందేర్పడును. ఈ నూతన కేంద్రములను పద్మములని (Lotuses) అందురు. ఇవి చక్రముల కంటే భిన్నము. పద్మములకు వికసనాత్మకశక్తి కలదు.

ఇప్పుడు ప్రజ్ఞ మంథనాగ్ని నుండి సౌరాగ్ని లోనికి ప్రవేశించును. సౌరాగ్ని అనగా సూర్యుని మనస్సు. ఫలితముగా ఇదివరకున్న మనస్సు సృజనాత్మకమైన బుద్ధిగా మారును. ఆ సృజనాత్మక బుద్ధి నిర్మల ప్రేమగా మారును. ఆ ప్రేమలో అనేకత్వ ముండక, ఏకత్వ ముండును.

**ఈ యోగ సాధకుని లక్షణములు:**

ఈ యోగ సాధకుడు సదా యుత్సాహ శక్తితో మెలుగును; వెలుగును; హడావిడి ఏమాత్ర ముండదు (Always active no busy).

అవశ్యకమైనప్పుడు మాత్రమే సూచనల నిచ్చును. (Suggest when required), కోరినప్పుడు విషయములు తెలుపును (Inform-when requested), అడిగినప్పుడే జవాబు చెప్పును (Answer-when called), ప్రశ్నించినచో ప్రత్యుత్తర మిచ్చును (Reply-when requested), ఆకలి



వేసినప్పుడు శుచి రుచి గల ఆహారమును తీసుకొనును (Eat-when hungry), చీకాకు ఉండదు-చిరునగవే చిందించును (Smile when angry).

ఎవరైననూ విషయములు చెప్పినచో, వినునేకాని అభిప్రాయము లేర్పరుచుకొనదు (Receive information-form no opinion), సదా వర్తమాన స్థితిలోనే యుండును (Always be present). ఆవేశములేని భక్తి (Devotion without emotion), బిగువు, తిరుగులేని శ్రద్ధ (Attention without tension), ఏమరుపాటులేని ఎరుకతనము (Awareness without weariness) వీటిని అలవరుచుకొనును.

వాని లక్ష్యము : చేవ కాదు సేవ (Strength to Service),

జ్ఞానము నుండి ఆనందానుభూతి (From knowledge to bliss), ప్రేమ నుండి ఏకత్వము (From love to Oneness).

యశస్సు కాదు - అందరి శ్రేయస్సు

విజ్ఞానము కాదు - సంస్కారము

గొప్పతనము కాదు - మంచితనము

ఉన్నత కాదు - లోతు.

అగ్ని సదా ఉర్ధ్వమునే చూపును. కనుక ప్రజ్ఞ నిప్పు వలె నిట్టనిలువుగా వెలగ వలయును. ప్రేమ సమానముగ అందరి లోనికి ప్రసరించ వలయును; ప్రకాశింప చేయవలయును; (Conciousness as vertical, Love as horizontals). ఇది అగ్ని యోగ మార్గము. అగ్ని వెలుగును, వ్యాప్తిని కలుగచేయును. సాధకుని ద్వారా ఇవి వ్యక్తమగును.

**మనలోన వెలుగు,**
**వెలుపల వెలుగు, అంతటా వెలుగు.**
**ఇది అగ్ని యోగ పరిపక్వత.**

# మంత్రపుష్పము-ముందుమాట

ఈ పుస్తకంలో అశ్వినీ సూక్తముతో పాటు అగ్నిసూక్తము, అగ్నియోగము, మంత్రపుష్పము కూడా అందించబడింది.

**మంత్రపుష్పం:** వాక్కులతో ఏర్పడిన పుష్పము. మంత్రాలతో ఏర్పడిన పుష్పము. అంచేత ఈ పుష్పము మీ యొక్క ఆరు చక్రాలను నిద్రలేపుతుంది కనుక దేవాలయంలో చివర్లో మంత్రపుష్పం చేస్తాం. ఎంచేతంటే “దేహో దేవాలయ ప్రోక్తః” మన శరీరంలోనే ఆ దేవాలయం, దేవత్వం ఉంది.

పుష్పము యొక్క శబ్దము మల్లెపువ్వు అనగానే స్వచ్ఛత మీకు గుర్తొస్తుంది. గులాబిపువ్వు అనగానే ప్రేమ గుర్తొస్తుంది. పద్మము అనగానే దేవతల యొక్క ఆసనాలు గుర్తొస్తాయి. అలాగ ఒక విశేషమైన మానసిక స్థితిలోకి ఆ పుష్పాలు తీసుకెళ్తాయి. ప్రపంచమంతా నీ చుట్టూ కూడా ఆనందమయంగా ఉంటే తప్ప నువ్వు ఆనందంగా ఉండలేవు. ఆ భావపరంపర మంత్రపుష్పంలో చెప్పబడి ఉంటుంది. ఇది తప్ప ఇంకో దారి లేదు. దేనికి అంటే ‘అమృత ఇహ భవతి’ ఈ ప్రపంచం అమృత మయముగా అవ్వాలి కాబట్టి. అదే మన లక్ష్యము. అమృతత్వం ఇక్కడే సాధించవచ్చు. ఈ పృథ్విని స్వర్గంగా మార్చవచ్చు.

మన సాధన మొత్తము ఏమిటంటే మనం ఏ దేవతాశక్తులను ఉపాసన చేస్తున్నామో ఆ దేవతా శక్తులు మనకి రావాలి. డాక్టరు చదివితే డాక్టర్ లక్షణాలు ఎలా వస్తాయో, కెమిస్ట్రీ చదివితే కెమిస్ట్రీ లక్షణాలు ఎలా వస్తాయో, ఇంజనీరింగ్ చదివితే ఇంజనీరు లక్షణాలు ఎలా వస్తాయో దేవాలయంలోకి మీరు వస్తే ఖచ్చితంగా ఆ దేవాలయంలోని శక్తులు మీకు రావాలి తప్ప మీరు దేవుడినేం అడుక్కో అక్కర్లేదు. దానికి కావలసిన పూజావిధానము అంటే మన ఇంద్రియాలను ఎలా ఉపయోగించుకోవాలి అనేటటువంటి విధానమే మనము ఇక్కడ నేర్చుకోదానికి ప్రయత్నం చేస్తున్నాం. పురుష సూక్తము, శ్రీసూక్తము మనకి బాగా నోటికి వచ్చేయాలి.



ఈ మంత్రపుష్పము మనలో ఉన్న ఆరు చక్రాలను సువాసనల రూపంలో మూలాధార చక్రాన్ని, మధువు రూపంలో స్వాధిష్ఠాన చక్రాన్ని దళాలు వాటి యొక్క రంగు రూపంలో మణిపూరకచక్రాన్ని, దాని యొక్క మృదుత్వము రూపంలో అనాహత చక్రాన్ని, వాక్కు రూపంలో విశుద్ధి చక్రానికి తన సంకేతాలను చేసుకుంటూ ఉంటుంది. ‘ఓం’ ఆజ్ఞాచక్రం నుంచి ఈ పుష్పాలన్నీ ఏ విధంగా అయితే వస్తున్నాయో, అదే విధంగా ఈ శరీరాలనే పుష్పాలన్నీ కూడా ఓంకారం నుంచే ఉద్భవమవుతున్నాయి. ఉద్భవిస్తున్నాయనే జ్ఞానాన్ని అర్ధం చేసుకుంటూ ‘ఓం ధాతా పురస్తా ద్యముదాజహార । శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః’ తమేవం విద్వా నమృత ఇహ భవతి । నాన్యః పంథా అయనాయ విద్యతే ॥

ధాతా అంటే బ్రహ్మ. సృష్టి ఆదిలో ఒకసారి ప్రకృతి లయమైపోయింది. మళ్ళీ సృష్టి మొదలుపెట్టినపుడు మొట్టమొదట విష్ణువు యొక్క నాభి నుంచి బ్రహ్మ బయటకొస్తాడు. పంచభూతాత్మకమైన సృష్టిని సృష్టించాలి.

“ఓం ధాతా పురస్తా ద్యముదాజహార” । విధాత సృష్టికి పూర్వము ఏ ఓంకారాన్ని, ఏ పురుషుణ్ణి స్తోత్రం చేసి ఈ సంపూర్ణ సృష్టిని తయారు చేసెనో ‘శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః’న ఈ సర్వరక్షకుడైనటువంటి వాడికి, తన యొక్క ప్రార్ధనల ద్వారా ఎవరైతే జీవితాన్ని మార్చుకుంటున్నారో, ‘తమేవం విద్వాన్’ ఇది ఎవరికైతే తెలుస్తుందో, ‘అమృత ఇహ భవతి’ ఇక్కడ అమృతత్వం లభిస్తుంది. ‘నాన్యః పన్థా అయనాయ విద్యతే’ దీనికంటే ఇంకొక దారి లేదు. ఇంకో మార్గం లేదు.

పువ్వు అంటే చూడగానే ఆకర్షించే అందం, చూడకపోయినా ఆకర్షించే పరిమళం, తాకితే పువ్వులా ఉంది అనిపించే మృదుత్వము, పాడుచెయ్యబుద్ధి పుట్టనంత పవిత్రత, దాని లోపల మృదుత్వం, వీటికన్న గొప్ప విషయం అది జగత్తుకి ప్రయోజనకారిగా ఉండాలి. ఈ లక్షణాలన్నీ పరిశీలించిన పిదపనే జిజ్ఞాసులు, మేధావులు దానిని పువ్వుగా అంగీకరిస్తారు.

మంత్రపుష్పం మనకేం చెప్తుందంటే ప్రకృతిలో ఉన్నటువంటి పుష్పాలు ఒక విశేషమైనటువంటి మానసికస్థితి వరకు తీసుకెళ్తాయని దీనిని తెలుసుకోదల్చుకున్న వాళ్ళు "మానసిక శక్తులు-పుష్పాలు" మీద Mother Mirra (Aurobindo) ఓ అద్భుతమైన పుస్తకం వ్రాసింది. Flowers and their Messiages by Mirra పుష్పము యొక్క శబ్దము మల్లెపువ్వు అనగానే స్వచ్ఛత మీకు గుర్తొస్తుంది. గులాబీ పువ్వు అనగానే ప్రేమ గుర్తొస్తుంది. పద్మము అనగానే దేవతల యొక్క ఆసనాలు గుర్తొస్తాయి. అలాగ ఒక విశేషమైన మానసిక స్థితిలోకి ఆ పుష్పాలు మిమ్మల్ని తీసుకు వెళ్తాయి.

## మంత్రపుష్పం ద్వారా క్రియా యోగ సాధన

కళ్ళు మూసుకుని నిటారుగా కూర్చొని చూడండి. మూలాధార చక్రం అక్కడ జ్యోతి ఉంది. అక్కడ నుండి నాలుగు దిశలలో కాంతి వెళ్ళుతోంది. కుడివైపు రెండు, ఎడమవైపు రెండు ధారలు ప్రపంచమంతా వెళ్ళుతోంది.

నాలుగు కాంతి ధారలు అలా తిరుగుతున్నాయి. అది తిరుగుతూనే ఉంది. దానికి కొంచెం పైన స్వాధిష్ఠానచక్రం దగ్గర ఆరు దళాలతో కాంతిధారలు మొత్తం వెళ్తున్నాయి. ప్రపంచమంతా ఆ వెలుగుతో నిండిపోతోంది. మీ శరీరం చుట్టూ ఆ కాంతి ధారలు తిరుగుతున్నాయి. తరువాత నాభి దగ్గర మణిపూరకం 10 దళాలతో 10 కాంతిధారలు తిరుగుతున్నాయి. హృదయం దగ్గర అనాహతం దగ్గర 12 దళాలతో 12 కాంతిధారలు తిరుగుతున్నాయి. కంఠం దగ్గర విశుద్ధి అక్కడ 16 దళాలు 16 కాంతిధారలు తిరుగుతున్నాయి. ఇంక భ్రూమధ్యంలో ఆజ్ఞాచక్రం దగ్గర 2 దళాలతో 2 కాంతిధారలు తిరుగుతున్నాయి. (మీరు రెండే దళాలు అనుకుంటారు కాని అక్కడ 96 దళాలు ఉంటాయి) ఈ 6 చక్రాలు కాంతి దారలతో తిరుగుతున్నాయి. (క్రిందనుండి పైకి 50, పైనుండి క్రిందకి



50). వేటికవి అక్కడ తిరుగుతూనే ఉన్నాయి. అన్ని చక్రాలు పని చేస్తున్నాయి. ఇంకాస్త పైన సహస్రారచక్రం 1000 దళాలతో 1000 కాంతిధారలతో తిరుగుతుంది. ఈ చక్రాలన్నీ తిరిగే చక్రమే సుషుమ్నలో ఉంది. అసలు కరెక్టు అది. అన్ని చక్రాలు తిరుగుతున్నాయి. జాగ్రత్తగా పట్టుకోండి. చాలా రిలాక్స్‌డ్‌గా చేయండి. సాధ్యమైనంత వరకు నిటారుగా ఉండండి. చక్రాలు కరెక్టుగా తిరగాలి కదా. ఒకేసారి అన్ని చక్రాలు పనిచేస్తున్నాయి. అదే ఈ సాధనలో ఉన్న అద్భుతమైన విషయం. ఇలా చూసుకుంటూ ఓ 10 నిమిషాలు నిటారుగా కూర్చోండి. మీ శరీరం అంతా జ్యోతిగా మారి పోతుంది. అంతేకాదు మీ శరీరం నుండి మొత్తం ప్రపంచమంతా ఆ కాంతి వెళ్తోంది అనేది చూడండి.

చక్రము-మనస్సు. మన జీవితంలో నిరంతరం జరిగే ఇంకో చక్రం శ్వాస. లోపలికి వెళుతుంది, బయటకు వస్తుంది. ఈ చక్రం ఉన్నంతవరకే నువ్వు ఉంటావు. అంటే ఏది వెళుతుందో అది మళ్ళా సాధనా పరంగా మంత్రపుష్పాన్ని ఇలా ఉపయోగించు కోండి. (ఇదే క్రియా యోగము) కళ్ళు మూసుకొని నిటారుగా కూర్చొని చూడండి. మూలాధార చక్రం అక్కడ జ్యోతి ఉంది. అక్కడ నుండి నాల్గు దిశలలో కాంతి వెళ్తోంది. కుడివైపు రెండు, ఎడమవైపు రెండు ధారలు ప్రపంచమంతా వెళ్తోంది. తిరిగి వస్తూ ఉంటేనే ఆ చక్రం కరెక్టుగా ఉంటుంది. మనం ఆక్సిజన్ తీసుకుని కార్బన్‌డైఆక్సైడ్ బయటకు ఇస్తాం. ఆ కార్బన్‌డైయాక్సైడ్ చెట్లు తీసుకుని మనకి ఆక్సిజన్‌ను ఇస్తాయి. ఈ విధంగా సృష్టిలో అన్ని చక్రాలే.

'ఓం ధాతా పురస్తా ద్యముదాజహార-శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః' తమేవం విద్వా నమృత ఇహ భవతి। నాన్యః పంథా అయనాయ విద్యతే'॥ ఇంక స్టార్ట్ చేస్తున్నాడు ఏం చెయ్యాలి మీరు అనేది. 'సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్। విశ్వం నారాయణం దేవం అక్షరం పరమం పదమ్॥ అక్షరమైనటువంటి, పరమమైనటువంటి పదాన్ని పట్టుకోండి ముందు.

మామూలు విద్యకి, అమృతత్వ విద్యకి తేడా ఏంటంటే మామూలు విద్య బి.ఎ, బి.ఎ అంటే రాదు కాని ఓంకారం 'ఓం' అంటే వస్తుంది కానీ అంత టైము పడుతుంది. ఆ జ్ఞానాన్ని మీ ఇంద్రియాలు వశం చేసుకోవాలీ అంటే మీ ఏడు శరీరాలు మీకు తెలియాలి, ఆ ఏడు శరీరాలకు పనికొచ్చే ఇంద్రియ విన్యాసం మీకు తెలియాలి. ముందు మనం 5 శరీరములు/ కోశముల గురించి తెలుసుకుందాం. అవి అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ శరీరములు. భౌతిక శరీరం అంటే మనం అన్నమయ శరీరాన్ని వాడుతున్నాము. అన్నమయ శరీరం మనం తిన్న ఆహారం ద్వారా మనకి శక్తిని, ప్రాణాలను ఇస్తుంది. దీని వలనే మనం జీవించి ఉన్నాం.

భౌతిక పదార్థము (నిశ్వాస) ప్రాణమయ శరీరం నుండి వెలుపలకు వచ్చి ఉచ్ఛ్వాసగా ప్రాణమయ శరీరంలో లీనమవుతుంది. ప్రాణమయ కోశం నిరంతరం అన్నమయ కోశాన్ని మథించుతుంటుంది. సోలార్ సిస్టమ్‌లోని సూర్యుని కంటె మిన్న అయిన సూర్యుడు ఉన్నాడు. అదే ధృవతార. దాని నుండి ప్రసరించే ఎలక్ట్రో మాగ్నెటిక్ వేవ్స్ ద్వారా భూమి, భూమి మీద ఉన్న ప్రతి అణువునందు ఈ అయస్కాంత శక్తి ప్రసరించటము వలన భూమి గురుత్వాకర్షణ శక్తి కలిగి ఉన్నది. ప్రాణమయ శరీరం మన కోరికలు ఎలా ఉన్నాయి? భౌతికదేహ నిర్మాణంలో ప్రాణమయ శరీరం మన కోరికలు ఎలా ఉన్నాయి? భౌతికదేహ నిర్మాణంలో ప్రాణమయ కోశం మూలప్రకృతికి సంకేతం. అది విద్యుత్ అయస్కాంతముల క్రియాశక్తి. మనోమయ శరీరం (నిగూఢ శక్తుల అనుభూతి) మన మనస్సు ఎలా ఉంది? విజ్ఞానమయ శరీరం (ప్రజ్ఞాశక్తి). ఆనందమయ శరీరం 'ఓం'. ఆనందమే మీ శరీరం అయితే ఎలా ఉంటుందో ఊహించుకోండి.

ఇదంతా తెలియడానికే మనం పతంజలి యోగసూత్రాలు చదువుతున్నాం కాని ఆ చదవటానికి కావలసినటువంటి శక్తి, దానికి కావలసిన సంతులన, దానికి కావలసినటువంటి వైరాగ్యము, దానికి



కావలసినటువంటి బుద్ధి ఇవన్నీ కూడా 'ఓం' ఇస్తుంది. అదే అక్కడ చెప్పాడు 'అక్షరం పరమం పదమ్' ఆ అక్షరమైనటువంటి పరమమైనటువంటి పదాన్ని పట్టుకోండి. ఈ ఓంకారాన్ని మీరు దింపుకోవాలి, ఆ తరువాత మీ మనస్సులో అదే ఉండిపోవాలి. "సహస్రశీర్షం దేవం" ఆజ్ఞాచక్రం పైన సహస్రారం ఉంది. మీ బుద్ధిలో ఈ ఓంకారము యొక్క తరంగాలు దిగాలి దిగితే మీ జీవితాలు గ్యారెంటీగా మారిపోతాయి.

**మంత్రపుష్పం:** పుష్పము అనే పదానికి అర్థం చెప్పాను. పుష్పంలో ఉండేది సువాసన. మనిషి యొక్క వాసలను పసిగట్టేటటువంటి చక్రం మూలాధార చక్రం. పుష్పంలో మధువు ఉంటుంది. మధువును అన్ని చోట్లకి తీసుకెళ్ళేటటువంటి తేనెటీగలొస్తే మధువును అదేమి దాచుకోదు ఇచ్చేస్తుంది. అంచేత మంత్రపుష్పం చదివిన వాడిలో ఉన్న మధువు ఎక్కడికైనా వెళ్ళాలి. ఆ మధువు ఇచ్చే చక్రం స్వాధిష్టానం. ప్రతి పుష్పానికి దానికి కావలసిన సంఖ్యలో దళాలుంటాయి. దానికి కావలసిన సంఖ్యలో రంగులుంటాయి. దానికొక విశేషమైన ఆకారం ఉంటుంది. ఆకారం, రంగు మన శరీరంలో మణిపూరక చక్రం వలన తెలుస్తుంది.

అంచేత వాసన-రుచి-రంగు ఇవి కాకుండా ప్రతి పుష్పము చాలా మృదువుగా ఉంటుంది. మృదుత్వం ఆ స్పర్శ అనాహతచక్రం వలన తెలుస్తుంది. మంత్రపుష్పం యొక్క అవగాహన మీకుంటే మీ మూలాధార చక్రం జాగృతమవుతుంది. మీ యొక్క స్వాధిష్టాన చక్రం జాగృతమవుతుంది. మీ యొక్క మణిపూరక చక్రం జాగృతమవుతుంది. మీ యొక్క అనాహత చక్రం జాగృతమవుతుంది. ఇంకాస్త పైకి వెళ్తే ప్రతి పుష్పానికి ఒక పేరు ఉంటుంది. ఆ పేరు చాల అద్భుతమైన భావన మీకు కలగచేస్తుంది. ఉదాహరణ మల్లెపువ్వులాంటి స్వచ్ఛమైన మనస్సు అంటాం. మల్లెపువ్వు స్వచ్ఛతకు ప్రతీక. అలాగే ప్రతి పుష్పము. ఆయుర్వేదాన్ని మీరు బాగా చదువుతే మీకు అర్థమవుతుంది. ఒక్కొక్క పుష్పము ఒక్కొక్క మానసిక స్థితికి ప్రతీక అవుతుందని. అది విశుద్ధి చక్రంతో జాగృతమవుతుంది.

దీని తర్వాత ఇంకాస్త పైకి వెళ్తే ప్రతి పుష్పము మీకు తెలియకుండా ఒక ఆనందాను భూతిని కలగచేస్తుంది.

పుష్పాల యొక్క ఆకర్షణ అదే కదా ఏదో ఒక ఆనందాన్ని కలగచేస్తుంది. గురుస్పర్శ ఎలాగైతే ఆనందనాన్ని కలగచేస్తుందో అలాగ పుష్పము కూడా మీకు ఆనందాన్ని కలగచేస్తుంది. ఆనందం కలగ చేయడమే కాకుండా అది ఎక్కడ ఉన్నా, ఎలాంటి పరిస్థితులు దాని చుట్టూరా ఉన్నా తన వ్యక్తిత్వాన్ని మాత్రం అది కోల్పోదు. మల్లెపువ్వు మల్లెపువ్వులాగా వాసన వేస్తూ ఉంటుంది. అది కాలిపోయినా కూడా దాని వాసనలు పోవు.

అలాగే ఆజ్ఞాచక్రంలో ఉన్న ఆ గురువు యొక్క స్పర్శ మనకి ఎప్పుడైతే లభిస్తుందో ఈ ప్రపంచమంతా ఆనందమయంగా మారిపోతుంది. పుష్పాల యొక్క ఆ లక్షణాలన్నిటినీ తీసుకుని దీనిని మంత్రపుష్పము అన్నాం. అంచేత మంత్రపుష్పం చదివిన వారిలో ఆరు చక్రాలు జాగృతమవుతాయి. ఆరు చక్రాలు ఎప్పుడైతే జాగృతమవుతాయో దానినే కుండలిని జాగరణ అంటాం, సూర్యకిరణ విజ్ఞానమంటాం. మీ ఇష్టం ఏదైనా పేరు పెట్టుకోండి. మంత్ర పుష్పంలో ఆ భావనలు మనం నెమరేసుకుంటూ పూర్తి చేద్దాం దీనిని. 'ఓం ధాతా పురస్తా ద్యముదాజహార। శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః' తమేవం విద్వా నమృత ఇహ భవతి। నాన్యః పంథా అయానాయ విద్యతే॥' బ్రహ్మాలాగే పోల్చొనవచ్చు. 'యాజ్ ఎబౌ సొ బిలో' 'అణోరణీయాన్ మహతో మహీయాన్' పిండాండ బ్రహ్మాండ సమన్వయము ఎప్పుడు ఆ రూల్ మనం మర్చి పోలేము. 'నాన్యః పన్థా అయనాయ విద్యతే దీనిని మించి ఇంకో దారి లేదు. వేదవిజ్ఞానాన్ని, సూర్యవిజ్ఞానాన్ని, శరీరమే దేవాలయం అనే జ్ఞానాన్ని మీరు తెలుసుకోవాలంటే తెలుసుకోవలసిన ఫార్ములా ఏంటంటే పిండాండ బ్రహ్మాండ సమన్వయము. బ్రహ్మాండంలో ఏం జరుగుతుందో మన శరీరం లోను అదే జరుగుతోంది. అందువలన శరీరంలో ఏం జరుగుతుందో అదే బ్రహ్మాండములో కూడా జరుగుతోంది. 'నాన్యః పన్థా అయనాయ విద్యతే' దీనికంటే ఇంకో మార్గం లేదు.



భారతీయ ఆధ్యాత్మిక మంత్రపుష్పం ఏం చెప్తుందంటే 'అక్షరం పరమం పదమ్' ఆ పరమైనటువంటి పదం అంటే ఆ ఎబ్సల్యూట్ కాన్షస్‌నెస్, ఆ అద్భుతమైన చేతనత్వము 'ఓం' అనే అక్షరంలో ఉందని. అలాగే మంత్రపుష్పంలో చెప్పింది ఏంటంటే మన శరీరంలో ఉన్న ఆరు చక్రాలు, సహస్రారం కరెక్టుగా ఉంటేనే ఆ అక్షరం 'ఓంకారం' మీలో ప్రకటిత మవుతుందని. ఆ ఓంకారమే వేదాల యొక్క స్వరూపం. మన శరీరాలే వేదాలు. వేదాలకి-శరీరానికి ఉన్న సంబంధ బాంధవ్యాలు మనకి అర్థం కాకపోతే ఇది కూడా అర్థం కాదు. సహస్రశీర్షం సహస్రం అంటే బ్రెయిన్. విశ్వాక్షం-కళ్ళు, విశ్వశంభువమ్-కళ్ళు, బ్రెయిన్ ఎప్పుడైతే కరెక్టుగా ఉంటాయో, ఎందుకు కళ్ళు బ్రెయిన్ కరెక్టుగా ఉండాలంటే నువ్వు చూసిన దానిమీద సవ్యమైన అవగాహన ఉండాలి. సవ్యమైన అవగాహన ఉన్నది నువ్వు ఆచరణలో పెట్టగలగాలి అంటే బ్రెయిన్ కరెక్టు ఇంపల్స్ పంపించ గలగాలి. అంచేత ఈ సహస్రము అంటే బ్రెయిన్, అక్షము అంటే కళ్ళు ఎప్పుడైతే కరెక్టుగా ఉంటాయో 'విశ్వ శంభువమ్' ప్రపంచమంతా కూడా శాంతిమయంగా మారుతుంది.

# మంత్రపుష్పము

**ఓమ్ ధాతా పురస్తా ద్యముదాజహార**
**శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః**
**తమేవం విద్వా నమృత ఇహ భవతి**
**నాన్యః పంథా అయనాయ విద్యతే**

**తా॥** పూర్వము పరమపురుషుడు యీ మంత్రపుష్పమును నిర్మింపగా, సకల ప్రాణికోటిని రక్షించు నిమిత్తము ఇంద్రుడు దీనిని నలుదిక్కులందును వ్యాపింపజేసెను. ఆ పరమాత్మను ధ్యానించుట వలన అమృతత్త్వము లభించును. ఇది తప్ప మోక్షప్రాప్తికి వేరు మార్గము కనిపించదు.

**సహస్రశీర్షగుం దేవం విశ్వాక్షం విశ్వశమ్భువమ్**
**విశ్వం నారాయణ దేవ మక్షరం పరమ్ పదమ్**

**తా॥** వేయి శిరస్సులు కలిగి, అనేక నేత్రములతో నుండి ప్రపంచమునకు సుఖమును చేకూర్చువాడును, సర్వవ్యాపకుడును, సమస్త ప్రాణికోటికి ఆధారమైనవాడును, శాశ్వతుడను, శుభకరుడును, మోక్షస్థానమైనవాడును అగు నారాయణునకు నమస్కరింతును.

**విశ్వతః పరమాన్నిత్యం**
**విశ్వం నారాయణగ్ం హరిమ్**
**విశ్వ మే వేదం పురుష**
**స్త ద్విశ్వ ముపజీవతి**

**పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం**
**శాశ్వతగ్ం శివ మచ్యుతమ్**
**నారాయణం మహాజ్ఞేయం**
**విశ్వాత్మానం పరాయణమ్**



**తా॥** విశ్వమున కతీతుడు, విశ్వమే తానుగా యైనవాడు, నిత్యుడు, సర్వవ్యాపకుడు, విశ్వమునకు జీవనాధారమైనవాడు, విశ్వపతి, విశ్వమునకు ఈశ్వరుడు, శాశ్వతుడు, మంగళకరుడు, నాశనము లేనివాడు, తెలిసికొన దగిన పరమాత్ముడు, విశ్వాత్ముడు, విశ్వపరాయణుడు అగు నారాయణునకు నమస్కారము.

**నారాయణ పరో జ్యోతి రాత్మా నారాయణః పరః**
**నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణ పరః**
**నారాయణ పరో ధ్యాతా ధ్యానం నారాయణ పరః**

**తా॥** నారాయణుడే పరంజ్యోతి, పరమాత్మ స్వరూపుడు, ఆతడే పరబ్రహ్మ, పరతత్త్వము, ధ్యానము చేయువాడు, ధ్యానము కూడ ఆ నారాయణుడే.

**యచ్చకించ జ్జగ త్సర్వం**
**దృశ్యతే శ్రూయతేపి వా**
**అంత ర్బహి శ్చ త త్సర్వం**
**వ్యాప్య నారాయణ స్థితః**
**అనంత మవ్యయం కవిగ్ం**
**సముద్రేంతం విశ్వశమ్భువమ్**

**తా॥** బ్రహ్మాండమునందు ఈ స్వల్పమైన జగత్తు మహాకాశమున వేరుగా తోచు ఘటాకాశమువలె కనిపించును; ఉనికిని పొందును, దానికి బయటను, లోపలను, అంతటను నారాయణుడే వ్యాపించియున్నాడు, అనంతుడు, వినాశము లేనివాడు నగు యీ దేవుడు సంసారసాగరము నుండి విముక్తిని ప్రసాదించుచు ప్రపంచమునకు సుఖము కలిగించును.

**పద్మకోశ ప్రతీకాశగ్ం**
**హృదయం చాప్యధోముఖమ్**

**తా॥** కంఠమునకు క్రింది భాగమున, నాభికి పై భాగమున ద్వాదశాంగుళ ప్రమాణము గలిగి, అథోముఖముగా, ముకుళించియున్న పద్మమును బోలిన హృదయమున్నది.

**అథో నిష్ట్యా వితస్త్యాంతే**
**నాభ్యా ముపరి తిష్ఠతి**
**జ్వాలమాలాకులం భాతి**
**విశ్వస్యాయతనం మహత్**

**సంతతగ్ం శిలాభి స్తు**
**లంబత్యాకోశసన్నిభమ్**
**తస్యాంతే సుషిరగ్ం సూక్ష్మం**
**తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠితమ్**

**తస్య మధ్యే మహా నగ్ని**
**ర్విశ్వార్చి ర్విశ్వతో ముఖః**
**సో గ్రభు గ్విభజన్తిష్ఠ న్నాహార మజరః కవిః**
**తిర్యగూర్ధ్వమథశ్శాయీ రశ్మయన్తస్య సన్తతా**

**తా॥** ఆ హృదయ కమలము నాశ్రయించి, జ్వాలా సమూహముతో వెలుగుచు, జీవులకు ప్రధాన స్థానమై అనేక నాడీ సమూహములకు ఆలంబనమై అరవిరిసిన పద్మమును బోలిన హృదయాగ్రభాగమున సూక్ష్మమైన కమల మొకటి కలదు, దానియందు సర్వము ప్రతిష్ఠితమై యున్నది. దాని మధ్యమున అంతటను జ్వాలలు వ్యాపించు గొప్ప అగ్ని దేవుడున్నాడు. ఆ అగ్నియే జఠరాగ్ని.

**సంతాపయతి స్వం దేహ మాపాదతలమ స్తకః**
**తస్య మధ్యే వహ్ని శిఖా అణియోర్ధ్వా వ్యవస్థితః**

**తా॥** భుజించిన అన్నమును ఆ యగ్ని సముచిత భాగములుగా విభజించి పైకి, క్రిందికి అడ్డముగను నున్నది. ఆ అగ్ని కిరణములు ఆపాదతమస్తకము



వ్యాపించియున్నవి. ఈ న్యాసముచే యోగధ్యానాదులు చేయువారు మహాతేజోవంతు లగుదురు.

**నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లే ఖేవ భాస్వరా**
**నీవార శూకవత్తన్వీ పీతా భాస్వత్యణూపమా**

**తా॥** ఈ జఠరాగ్ని నడుమ సూక్ష్మమైన అగ్నిశిఖ ఊర్ధ్వముగా పైకెగురు చున్నది. అది నీలమేఘము మధ్య మెరుపువలె ప్రకాశించుచున్నది. నివ్వరి ధాన్యపు ముల్లువలె సూక్ష్మమై పచ్చని వెన్నె కలిగి, అది అణువుతో సమానమై యున్నది.

**తస్యా శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః**
**స బ్రహ్మ స శివ స్స హరి స్సే న్ద్ర స్సోక్షరః పరమ స్స్వరాట్**

**తా॥** ఆ అగ్నిశిఖ యొక్క మధ్యమున పరమాత్మ ఉండును. బ్రహ్మ శివుడు, విష్ణువు, ఇంద్రుడు ఆ పరమాత్మయే, నాశరహితుడు, మూలకారణము, స్వయంప్రకాశము కలవాడు ఆ పరమాత్మయే.

**యోపాం పుష్పం వేద**
**పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్**
**భవతి, చన్ద్రమా వా అపాం పుష్పం, పుష్పవాన్**
**ప్రజావాన్ పశుమాన్ భవతి, య ఏవం వేద**

**తా॥** ఉదకమున భగవంతుడును, ఆ భగవంతుని యందు ఉదకమును పరస్పరము ఆశ్రయములై యున్నట్లుగా తెలుసుకొన్న వారికి పుష్పములు, సంతానము, పశువులు లభించుచున్నవి. ఆ ఉదకస్థాన వివరణ మెరిగిన వారు ముక్తులగుదురు.

**యోపా మాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**అగ్ని ర్వా అపా మాయతనం, ఆయతనవాన్ భవతి**
**యోగ్నే రాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**ఆపో వా అగ్నే రాయతనం, ఆయతనవాన్ భవతి, య ఏవం వేద**

**తా॥** అగ్నియందు ఉదకము, ఉదకమునందు అగ్ని పరస్పర ఆశ్రయములు. ఈ స్థితిని తెలిసినవారు ముక్తులగుదురు.

**యోపా మాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**వాయుర్వా అపామాయతనం, ఆయతనవాన్ భవతి**
**యో వాయో రాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**ఆపోవై వాయో రాయతనం, ఆయతనవాన్ భవతి,**
**య ఏవం వేద**

**తా॥** వాయువు ఉదకమునకు స్థానము, వాయువునకు జలములు స్థానము. పరస్పర ఆశ్రయములగు వీని స్థానములు గ్రహించినవారు ముక్తిని పొందుదురు.

**యో పామాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**ఆపోవై తపన్న పామాయతనం, ఆయతనవాన్ భవతి**
**యోముష్యతపత ఆయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**ఆపోవా అముష్యతపత ఆయతనం, ఆయతనవాన్ భవతి,**
**య ఏవం వేద**

**తా॥** తపింపజేయుచున్న ఈ సూర్యుడే జలస్థానమున కధినేత, జలస్థానమే ఆదిత్యస్థానము. వీటి పరస్పర అభేదస్థితిని ఎఱిగిన వారు ముక్తులగుదురు.

**యో పామాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**చన్ద్రమా వా అపా మాయతనం, ఆయతనవాన్ భవతి**
**యశ్చన్ద్రమస ఆయతనం వేద, ఆయతనవాన్ భవతి,**
**ఆపోవై చన్ద్రమస ఆయతనం, ఆయతనవాన్ భవతి,**
**య ఏవం వేద.**

**తా॥** ప్రజలందఱికిని సంతోషమును కలుగజేయు చంద్రుడే జల సస్థానాధిపతి, జలములే చంద్రునికి స్థానము. ఈ విషయము గ్రహించిన వారు ముక్తిని పొందుదురు.



**యోపా మాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**నక్షత్రాణివా అపామాయతనం, ఆయతనవాన్ భవతి**
**యో నక్షత్రాణామాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**ఆపోవై నక్షత్రాణామాయతనం, ఆయతనవాన్ భవతి,**
**య ఏవం వేద**

**తా॥** జలములకు నక్షత్రములే స్థానము, ఆ నక్షత్రముల స్థితిని తెలుసుకుని నక్షత్రములకు జలమే స్థానమని గ్రహించినవారు ముక్తులగుదురు.

**యోపా మాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**పర్జన్యోవా అపామాయతనం, ఆయతనవాన్ భవతి**
**యః పర్జన్యాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**ఆపోవై పర్జన్యస్యాయతనం, ఆయతనవాన్ భవతి**
**య ఏవం వేద**

**తా॥** ఉదకస్థానమునకు మేఘుడే అధినేత, మేఘములకు జలమే స్థానము, ఈ విషయము తెలుసుకున్నవాడు ముక్తుడగును.

**యోపామాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**సంవత్సరో వా అపామాయతనం, ఆయతనవాన్ భవతి**
**య స్సవంత్సరస్యాయతనం వేద, ఆయతనవాన్ భవతి**
**ఆపోవై సంవత్సరస్యాయతనం, ఆయతనవాన్ భవతి**
**య ఏవం వేద**
**యోప్సు నావం ప్రతిష్ఠి తాం వేద ప్రత్యేవ తిష్ఠతి**

**తా॥** సంవత్సరమే ఉదకమునకు స్థానము. ఉదకమే సంవత్సరమునకు స్థానము, వీనికి గల అభేదమును తెలుసుకున్నవాడు ముక్తుడగును. కాన యివి ఏ విధముగా అన్యోన్యము ఆశ్రయముగా నున్నవో తెలుసుకొనవలెను. అట్లు గ్రహించినవారే ముక్తులు పడవకును, నీటికిని ఎట్లు అన్యోన్యాశ్రయ మున్నదో, అట్లే దీనికి కూడ తెలిసికొనవలెను.

**కిం తద్విష్ణోర్బల మాహుః, కాదీప్తిః కింపరాయణం**

**ఏకో యద్ధారయ ద్దేవః, రేజతీ రోదసీ ఉభే**

**తా॥** ఐహికము, ఆముష్మికము అను రెంటిని స్వయంప్రకాశ మూర్తి యగు భగవంతుడు ఒక్కడే లోకము నెట్లు ధరించెను? ఆ విష్ణువు యొక్క బలమేమి? ఆయన ప్రకాశ మెట్టిది? ఆతని పరంధామ మేది?

**వాతాద్విష్ణో ర్బల మాహుః అక్షరాద్దీప్తి రుచర్యతే**

**త్రిపదా ద్ధారయ ద్దేవః యద్విష్ణో రేక ముత్తమమ్**

**తా॥** ప్రాణాయామదులచేత విష్ణువునకు బలము లభించెను. నాశనము లేని వాడగుటచేత ప్రకాశము కలిగెను. త్రిపదావిభూతి వలన లోకధారణము చేయగలిగెను. ఆయనకు విష్ణులోక మొక్కటే పరమపద స్థానము.

**రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే, నమోవయం వై**
**శ్రవణాయకుర్మహే, సమే కామాన్ కామకామాయ**
**మహ్యం, కామేశ్వరోవై శ్రవణో దదాతు, కుబేరా**
**య వై శ్రవణాయ, మహారాజాయ నమః**

**తా॥** రాజులందరికినీ రాజగు భగవంతునికి నమస్కారము. కామములకు ప్రభువైన ఆ దేవదేవుడు కోర్కెలన్నింటిని తీర్చుచున్నాడు. స్తోత్రములు వినుటయందు ఆశక్తి గలవాడును, బ్రహ్మాండమునకు అధినేతయు అగు శ్రీమన్నారాయణునకు నమస్కారము.

**ఓం తద్బ్రహ్మ, ఓం తద్వాయు, ఓం తదాత్మా**
**ఓం తత్సత్యం, ఓం తత్సర్వం, ఓం తత్పురోం నమః**
**అన్తశ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు, త్వం**
**యజ్ఞ స్త్వం వషట్కార స్త్వ మిన్ద్రస్త్వగ్ం రుద్రస్త్వం**
**విష్ణుస్త్వం బ్రహ్మ త్వం ప్రజాపతిః**



**తా॥** 'ఓం' అను ప్రణవమే బ్రహ్మస్వరూపము. అదియే వాయువు. అదియే ఆత్మ, అదియే సత్యము, సర్వకారణ స్వరూపము. ఇట్లు పలికి దానికి నమస్కరించుచున్నారు. ఆ ప్రణవ స్వరూపుడు సకల భూతముల హృదయము లందుండును.

పర్వతగుహలందు సంచరించును, విశ్వ మంతా వ్యాపించియుండును. ఓదేవా! నీవు యజ్ఞమవు, నీవే వషట్కారమవు, ఇంద్రుడు, రుద్రుడు, విష్ణువు, బ్రహ్మ స్వరూపుడును నీవే, ప్రజలను పాలించువాడవు నీవే!

**త్వం తదాప ఆపోజ్యోతి రసోమృతం**

**బ్రహ్మ భూర్భ వస్సువరోమ్**

**తా॥** ఓ దేవా! స్వయంప్రకాశాత్మవైన నీవే ఆపోజ్యోతివి. అమృత స్వరూపుడవు. రసరూపుడవు. బ్రహ్మరూపుడవు. భూర్భువ స్సువర్లోకము లందు ప్రణవస్వరూపుడవు నీవే.

**ఈశానస్సర్వవిద్యానా మీశ్వర స్సర్వభూతానాం**

**బ్రహ్మాధిపతిర్ బ్రహ్మణో ధిపతిర్**

**బ్రహ్మ శివో మే అస్తు సదా శివోమ్**

**తా॥** నీవు సర్వవిద్యలకు అధిపతివి, సమస్త భూతాధిపతివి, బ్రహ్మ లోకమునకు, బ్రహ్మమునకు అధినేతవు. బ్రహ్మస్వరూపుడవు, శివుడవు, ఓంకారస్వరూపుడవు, మాకు ఎల్లప్పుడును శుభములను ప్రసాదించ వలయునని ప్రార్థించుచున్నాము.

**తద్విష్ణో పరమం పదగ్ం సదా పశ్యన్తి**

**సూరయః దివీవ చక్షు రాతతమ్**

**తా॥** తత్త్వవేత్తలు పరమపదమగు విష్ణులోకమును అంతరిక్షములోని నాటకదీపమువలె జ్ఞానదృష్టి చేత ఎల్లప్పుడును చూచుచున్నారు.

**తద్విప్రాసో విపస్యవో జాగృదాం**
**సస్సమిన్దతే విష్ణోర్య త్పరమం పదమ్**

**తా॥** పరమపదమైన భగవంతుని మోక్షస్థానమును శ్రద్ధాళువులు పొందుదురు.

**ఋతగ్ం సత్యం పరం బ్రహ్మ పురుషం కృష్ణపింగళమ్**
**ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయవై నమోనమః**

**తా॥** ఋతస్వరూపుడును, సత్యస్వరూపుడును, పరముడును, బ్రహ్మ స్వరూపుడును, విశ్వాకారుడును, విశ్వనేత్రుడును, ప్రపంచమునకు సుఖము కలిగించువాడును, పింగళవర్ణుడును, ఊర్ధ్వ రేతస్కుడును అగు భగవంతునికి నమస్కారము.

**నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి,**
**తన్నో విష్ణుః ప్రచోదయాత్**

**తా॥** శ్రీమన్నారాయణుడు సర్వవ్యాప్తియైన వాసుదేవుడు, మహావిష్ణువు మా బుద్ధిని అపరోక్షానుభవ లాభసిద్ధియందు ప్రేరేపించునుగాక!

ఇది నారాయణ గాయత్రి మంత్రము. ఇచట యితర దేవతా గాయత్రి మంత్రములను ఆయా సందర్భములను బట్టి చెప్పుకొనవచ్చును.

**ఆకాశాత్పతితం తోయం యథా గచ్ఛతి సాగరమ్**
**సర్వదేవ నమస్కారః కేశవం ప్రతి గచ్ఛతి**

**తా॥** ఆకాశము నుండి పడిన నీరు సముద్రమును చేరుచున్నట్లు, ఏ దేవునికి నమస్కరించినను ఆ నమస్కారము కేశవునికే చెందుచున్నది.

**సమాప్తము**



# స్వరయోగ విజ్ఞానము

రెండు స్వరాలు ఒకేసారి నడువవు. అనగా రెండు ముక్కుపుటాలలో ఒకేసారి వాయువు ప్రవహించదు అనేది ధ్యానముంచితేనే తెలియవస్తుంది. స్వరం మారే సమయంలో కొద్ది క్షణాలు రెండు స్వరాలు ఒకేసారి నడుస్తాయి, దానిని సుషుమ్నా యొక్క ప్రవాహమని అంటారు.

ఏ విధంగా సముద్రపు అలలపై సూర్యచంద్రుల ప్రభావం పడుతుందో అదేవిధంగా మన శ్వాసమీద కూడా. ప్రతి శుక్ల లేదా కృష్ణ పక్షంలో శ్వాసగతి మారుతుంది. సుమారు ఒక నాసిక నుండి ఒక గంట శ్వాస నడిచి తర్వాత మారుతుంది. శుక్లపక్ష పాడ్యమి సూర్యోదయ సమయంలో ఇడ అనగా చంద్రనాడి (ఎడమవైపు) స్వరం నడవాలి. అదేవిధంగా కృష్ణపక్షం పాడ్యమిన సూర్యోదయ సమయంలో పింగళ అనగా సూర్యనాడి (కుడివైపు) స్వరం నడవాలి. ఈ విధంగా నియమ పూర్వకంగా జరుగుట శారీరిక మానసిక స్థితి సరిగ్గా ఉన్నదనుటకు గుర్తు. శరీరం సవ్యంగా ఉన్నప్పుడు అంతా ఆనందంగా ఉంటుంది. ఒకవేళ ప్రకటితంగా లేదా అప్రకటితంగా శారీరక దశ సరిగ్గా లేకపోతే కష్టపడవలసి వుంటుంది. స్వరశాస్త్రం చెప్పేదేమంటే నియమపూర్వకంగా నాడీ గమనము వుంటే మనుష్యునికి ఆ పక్షములో శుభదాయకము, విపరీత దిశ అయితే అశుభము అని.

పదిహేను రోజులూ పూర్తిగా ఒకే గతిలో స్వరం నడుస్తుందని అనుకోకూడదు. చంద్రుని కళలలో సూక్ష్మ పరివర్తన ప్రతి పక్షంలో కొంత కనిపిస్తుంది. పాడ్యమి నాడు ఆరంభమై ప్రతి మూడు రోజులకు సూర్యోదయ సమయంలో ఈ క్రింది విధంగా స్వరం మారుతుంది.

## శుక్లపక్షం

ఇడా నాడి–ఎడమ – 1,2,3,7,8,9,13,14, పూర్ణిమ తిథులలో

పింగళా–కుడి – 4,5,6,10,11,12, తిథులలో

## కృష్ణ పక్షం

పింగళా-కుడి - 1,2,3,7,8,9,13,14 అమావాస్య తిథులలో

ఇడా నాడి-ఎడమ-4,5,6,10,11,12 తిథులలో కృష్ణపక్షం

**స్వరం మార్చుకొనుట:**

1) ఏ స్వరం నడుచుట లేదో బొటనవేలితో అదిమి ఏ ముక్కు పుటం వైపు శ్వాస నడుస్తుందో దానితో గాలి గట్టిగా పీల్చి, దానిని అదిమి, మొదటి ముక్కుపుటం ద్వారా అనగా ఏది నడవాలో దాని ద్వారా శ్వాస వదలి పెట్టాలి. ఈ విధంగా కొంత సేపటి దాకా మళ్ళీ మళ్ళీ చేయాలి. శ్వాస గతి మారిపోతుంది.
2) ఏ వైపు శ్వాస నడుస్తున్నదో ఆ వైపు తిరిగి పండుకోవాలి. స్వరం మారిపోతుంది. ఇలా చేస్తూ మొదటి ప్రయోగం కూడా చేస్తే స్వరం చాలా త్వరగా మారిపోతుంది.
3) ఏవైపు స్వరం నడుస్తున్నదో ఆ వైపు చంకలో ఏదో ఒక గట్టి వస్తువును అదిమి వుంచండి, స్వరం మారిపోతుంది. మొదటి రెండింటితో పాటు దీనిని కూడా జతచేస్తే పని శీఘ్రమే అవుతుంది.
4) నేయి తింటే ఎడమవైపు, తేనె తింటే కుడివైపు స్వరాలు నడుస్తాయి.
5) స్వరం నడుస్తున్న వైపు పాతది, స్వచ్ఛమైన దూదిని ఉండచేసి పెడితే స్వరం మారిపోతుంది.

తిథులు, వారాల ప్రకారం నియమిత రూపంలో స్వరం ఉదయించక పోతే అప్పుడు కూడా, రోగదశలో శరీరాన్ని రోగవిముక్తం చేసేందుకు ఏ విధంగా చికిత్స చేయిస్తామో అదే విధంగా స్వరాన్ని సరిగ్గా పని చేయించేందుకు ఈ ఉపాయాలను ఉపయోగించుకోవాలి.

**స్వరయోగం లోని ముఖ్య సూత్రాలు:**

చైనాలోని పెకింగ్ పట్టణంలో ఒక వృద్ధపురుషుని, వయస్సు 250 సం॥లు. ప్రజలు అతని దీర్ఘాయుష్షుకు కారణం అడుగగా 3 ముఖ్య విషయాలు చెప్పాడు.



1) శ్వాసను అర్థవంతంగా తీసుకొంటాను, ప్రతీసారి నాభి వరకు పూర్తిగా శ్వాసిస్తాను.
2) ఎప్పుడూ వంగి కూర్చోనను. వెన్నుముక నిటారుగా ఉంచుకుంటాను.
3) మస్తిష్కంలో ఉద్రేక పూరితమైన అభిప్రాయములను రానివ్వను. కామక్రోదాదులకు తావివ్వను. ఈ 3 సూత్రాలు స్వరయోగంలో చాలా మహత్వపూర్ణమైనవి. నాభివరకు శ్వాస తీసుకుంటే ఒకవిధంగా కుంభకం అవుతుంది. శ్వాసల సంఖ్య రేటు తగ్గుతుంది. మేరు దండంలో ఒక విధమైన తరళ (నిరంతరం కదులునట్టి) జీవనతత్త్వము ప్రవహిస్తూ ఉంటుంది. ఇది సుషుమ్నను శక్తివంతం చేస్తుంది మస్తిష్కాన్ని పుష్టివంతం చేస్తుంది.
4) మనం శ్వాస తీసుకునేటప్పుడు సుమారు 10" పొడవు ఉంటే, వెలువడేటప్పుడు 12" ఉంటుంది. తీసుకునేటప్పుడుకంటే విడిచే టప్పుడు 2" అధికం. ప్రతి సాధారణ వ్యక్తికి తెలిసినదేమంటే రాబడి కంటే ఖర్చు ఎక్కువైతే ఏదో ఒకరోజు పడవ తిరుగబడుతుంది. దుకాణం మూత బడుతుంది. మరేమీ లేదు. ఇదే మృత్యువు.
5) నిద్రించేటప్పుడు తిన్నగా పండుకోవద్దు. దీని వలన సుషుమ్న స్వరం నడిచి విఘ్నం కలిగించే అవకాశం వుంది. ఆ దశలో అశుభం, భయానక స్వప్నాలు వస్తాయి. అందుకే భోజనానంతరం మొదట ఎడమవైపు తర్వాత కుడివైపు తిరిగి పండుకోవాలి. భోజనం తర్వాత కనీసం 5 నిమిషాలు విశ్రాంతి తీసుకున్న తర్వాతే ప్రయాణం చేయాలి.
6) మనం మేల్కొనేటప్పుడు ఏ స్వరం నడుస్తుందో గమనించి, నడుస్తున్న స్వరం వైపు ఉన్న చేతిని మనం ముఖంపై త్రిప్పి, దానిని చూసి, శ్వాస లోపలికి తీసుకునేటప్పుడు, అదే వైపు ఉన్న కాలుక్రింద, పెట్టిదిగాలి. అలా చేయుట వలన బద్ధకం పోయి స్ఫూర్తి వస్తుంది. రోజంతా మనస్సు ప్రసన్నంగా ఉంటుంది. నడుస్తున్న స్వరానికి

శరీరంపై అధికారం ఉంటుంది. పైన చెప్పబడిన ఈ క్రియల ద్వారా ఉత్తేజం కలిగించుట వలన శరీరంలో నవచైతన్యం ఉదయిస్తుంది.

7) భోజనానంతరం వెంటనే మూత్ర విసర్జన చేయాలి. దీని వలన ఏ జబ్బూ రాకుండా ఉంటుంది. ఎడమ స్వరంలో మూత్రవిసర్జన, కుడి స్వరములో మలవిసర్జన చేయాలి.

## సమయాన్ని అనుసరించి సూర్యరశ్మి ప్రయోజనాలు

సూర్యరశ్మితో ప్రయోజనాలు ఒక్కో సమయానికి ఒక్కో విధంగా ఉంటాయి. అవి..

* ఉదయం 7-9 గంటల మధ్య 10-20 నిమిషాల సూర్యరశ్మి శరీరానికి తగిలితే జీవగడియారం చక్క బడుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగవు తుంది. చక్కటి నిద్ర పడుతుంది.

* 10-01 గంటల మధ్య 10-25 నిమిషాల సూర్యరశ్మితో గరిష్ఠస్థాయిలో విటమిన్ 'డి' లభిస్తుంది. నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తై బీపీ తగ్గుతుంది. రక్త నాళాల ఆరోగ్యం, జీవక్రియలు మెరుగవుతాయి.

* సాయంత్రం 4.30-6.30 మధ్యఎండలో మెలటోనిన్ విడుదల మెరుగవుతుంది. దీంతో నిద్ర నాణ్యత పెరుగుతుంది.

**-సాయాజీరావు గైక్వాడ్,**
ఆరోగ్య సలహాదారు



# కర్మ ధ్యానము

మన కర్మలని ఏ స్థితిలో ఉండి ఆచరించాలి అనేది తెలిసికుందాము

**యోగస్థః కురుకర్మాణి** భ.గీ. 2-48

**సమత్వం యోగ ఉచ్యతే**

ఓ ధనంజయా! యోగస్థితుడవై ఆసక్తిని వీడి, సిద్ధి-అసిద్ధుల యెడ సమత్వ భావమును కలిగియుండి, కర్తవ్యకర్మలను ఆచరింపుము. ఈ సమత్వ భావమునే యోగమందురు. ప్రపంచంలోని ఏ ప్రాణకోటి అయినా సరే ప్రకృతిలోని ఈ శ్వాసనే తీసుకొని ఇన్ని రూపాలుగా మారుతోంది. "ఏకోహం బహుశ్యామా" ఈ ఒక్క విధమైనటువంటి ప్రక్రియే అనేక రూపాలుగా మారుతోంది. దీన్నే యోగస్థితి అన్నారు. శ్వాసను గమనించుకుంటే మీకే అర్థమవుతుంది. కనుక ఆ యోగ స్థితిలో ఉండి మీ పనులన్నీ చేసుకోండి.

**కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచన** గీ.త.2-47

మనలోని మనస్సు, బుద్ధి, అహంకారము, ఇంద్రియాలతో జరిగే పనులన్నీ కూడా ఏదో ఒక రీతిగా కోరికతోనే ముడిపడి ఉంటాయి. దాన్నే సకామకర్మ సుఖ దుఃఖాలను ప్రాప్తింపచేస్తుంది. రెండవది నిష్కామకర్మ అంటే అజపారూపంలో జరిగే ప్రాణకర్మలో ఎలాంటి కోరికా ఉండదు. ఈ కర్మపైనే నీకు అధికారం ఉంది. ఈ ప్రాణకర్మని గురుపదేశాన్ని అనుసరించి పద్ధతి ప్రకారం చేయడానికి నువ్వు పూనుకోవాలి.

**జ్ఞానాగ్ని దగ్ధకర్మాణాం** గీ.త.4-19

జ్ఞానాగ్ని అంటే ఆత్మజ్ఞానం ప్రకాశించేటటువంటి అవస్థ.

"జ్ఞానాగ్ని దగ్ధకర్మాణాం" సంధ్యావందనంలో ఒక అద్భుతమైన శ్లోకం చదువుతారు. మేము ప్రొద్దున్న చేసిన పాపాలు అన్నీ సాయంత్రం చేస్తున్న సంధ్యావందనంతో నాశనం అయిపోతాయి. ప్రొద్దున్న సంధ్యావందనంలో రాత్రి చేసిన పాపాలు అన్నీ కూడా నాశనం అయిపోతాయి అని. రోజుకి 10 నిమిషాలు ఉదయ, సాయంత్రం సూర్యబింబం ఎర్రగా ఉన్నప్పుడు శాంతంగా

కూర్చుని చూడండి ఏమవుతుందో. సూర్యుని యొక్క ఎఫెక్ట్. ఆ దర్శనం యోగస్థితి ఒక రకమైన మానసిక స్థితిలో ఉండాలి. యోగానికి మూల పురుషుడు అయిన సూర్యుడు ఇస్తోన్న జ్ఞానాన్ని మనం ఉపయోగించుకుంటే ఆ జ్ఞానాగ్ని మన ప్రారబ్ధ కర్మలను భస్మం చేస్తుంది అన్న అంతరార్థం అందులో వుంది.

జ్ఞానాగ్ని అంటే ఆత్మజ్ఞానం ప్రకాశించేటటువంటి అవస్థ. మనము నిత్యము ఆ సంధ్యావందనాన్ని యధావిధిగా యోగ పద్ధతిలో కొనసాగిస్తే మనలో ప్రకాశించే ఆత్మజ్యోతిలో మనసుకుండే కోరికల్ని, సంకల్పంతో ఉండే అన్ని కర్మల్నీ జ్ఞానాగ్నిలో ఆ వెలుగులో దగ్ధమైపోతాయి. యోగంలో మనలోని ప్రాణం వెలుగుగా ప్రకాశిస్తుంది.

**అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే**

**తేషాం నిత్యా భి యుక్తానాం యోగక్షేమం వహమ్యహం** 9-22

అన్యభావాలు రాకుండా ఎవరు నా (ఆత్మను) గురించి చింతిస్తు, నిరంతరం ధ్యానిస్తారో అలా నాపైననే నిష్ఠ ఉన్న వారి యోగక్షేమాలను నేనే భరిస్తా.

మనలో ఏ చింతలు లేకుండా స్థిరంగా ఉంటేచోటు "ఆజ్ఞాచక్ర స్థానము". ఒక గంటసేపు మనం ఆజ్ఞాచక్ర స్థితిలో అచ్యుతులుగా, అంటే ఆ స్థితి నుంచి జారిపోకుండా ఉండగల్గితే 5 గంటల రక్షణ వలయాన్ని మనకు మనమే నిర్మించుకున్న వాళ్ళమౌతాము. ఈ విధంగా నిత్య అంటే ప్రతిరోజు ఈ విధంగా ఉండగలిగే వారే యోగులు.

ప్రారంభంలో ఎవరి వయస్సు ఎంతో అన్ని నిమిషాలు ఈ ప్రాక్టీస్‌కు ధ్యానానికి వినియోగించాలి. "సమం కాయశిరోగ్రీవంగా" ఆజ్ఞాచక్రంలో దృష్టిని నిలిపి ధ్యానం చేయాలి.

ఈ కర్మ సిద్ధాంతము పునర్జన్మ సిద్ధాంతము అర్ధం కావాలంటే "ఎడ్గర్‌కెస్" (Edger Cayce) పుస్తకం చదవాలి. అవి మన ఋషులు అందించిన వివరాలతో పూర్తిగా సరిపోతాయి.

**కర్మధ్యానం చేసే పద్ధతి:**

మనకు ఏవైనా శారీరక, ఆర్ధిక, కుటుంబపరమైన సమస్యలు ఉంటే



అంతా నా కర్మ అని బాధపడతాం. అది మానివేసి గతంలో గత జన్మలో ఎటువంటి దుష్కర్మలు చేశామో తెలుసుకొని మాస్టర్ సహాయంతో వాటిని పోగొట్టుకోవచ్చు. కావలసిందల్లా కర్మధ్యానం చేసి ఆస్ట్రల్ మాస్టర్‌తో అనుసంధానం అవ్వడమే.

1. నిద్రపోయే ముందు కాసేపు ధ్యానం చేసి తెల్లవారుఝామున మెలుకువ రావాలని మాస్టర్స్‌ని కోరుకొని నిద్రపోండి.

2. తెల్లవారుఝామున ఏదో సమయంలో మాస్టర్స్ ఖచ్చితంగా నిద్రలేపుతారు. అదే ప్రదేశంలో కళ్ళు రెండూ మూసుకుని స్థిర సుఖాసనంలో కూర్చుని "శ్వాస మీద ధ్యాస" ఉంచి కాసేపు ధ్యానం చేయాలి.

3. ఆలోచనలు అన్నీ శూన్యం అయ్యాక మనస్సులో "మాస్టర్స్ నేను ఈ బాధను అనుభిస్తున్నానంటే ఎప్పుడో ఎవరికో ఇటువంటి బాధే కల్పించాను. దయచేసి దానిని నాకు చూపించండి అని ఆర్తిగా వినయంతో మూడుసార్లు మనస్సులో కోరుకోండి.

4. కళ్ళు తెరవకుండానే మరికొంచెం సేపు ధ్యానం చేసి నిద్రపోండి. దీన్నే శ్రీ అరవిందో "సావిత్రి" లో It was the hour before Gods awake అంటే సూర్యోదయానికి ముందు సంధ్యా సమయం బ్రాహ్మీ ముహూర్తం గురించి తెలియజేస్తున్నాడు. అంటే సూర్యుడు ఉదయించక ముందున్నటువంటి కాలాన్ని సూచిస్తున్నారు. ఈ సూర్యుడు ఉదయించి అస్తమించి రోజూ ఇది ఎందుకు-ఎలా జరుగుతోంది అనే ప్రశ్న ఉదయిస్తే మనలో కూడా ఇదే జరుగుతోంది. ఈ ప్రశ్న కనుక మీలో ఉదయిస్తే ఆ క్షణంలోనే మీరు మహాత్ములయిపోతాయి కర్మబంధం నుంచి విముక్తులవుతారు. అంటే ఈ కర్మలు మీ మనస్సును బాధించవు. మనలో హృదయంలో జరుగుతోంది ఈ ప్రక్రియ. మీకు ఆ క్షణంలో సృష్టి రహస్యం జననమరణ రహస్యం తెలిసిపోతుంది. దీన్నే గమనించమని శ్రీరామకృష్ణ పరమహంస శ్రీ స్వామి వివేకానందుని కన్యాకుమారికి పంపించారు. ఈ జ్ఞానోదయం అతనికి అక్కడ కలిగింది. ఆధ్యాత్మిక జగత్తులో ఏదో శక్తి ఉంది. ప్రతి మానవుడు భగవత్ స్వరూపుడుగా మారవచ్చు. అరవిందో సావిత్రి గ్రంధ రహస్యం ఈ మంత్రంలోనే ఉంది.

It was the hour before Gods awake. All can be done, If the God -Touch is there అనే ఇంకొక మంత్రం మనకి అందించారు.

ఆ God-Touch ప్రతి జీవికి ప్రతిరోజు మన నిద్రాస్థితి దాటాక జరుగుతోంది. దాన్నే తురీయం అన్నారు. అది జరుగక పోతే ఆ God-Touch కలగక పోతే మీరు మేలుకొనలేరు. అదే చివరిరోజు అవుతుంది. అంత గొప్ప రహస్యం అందులో ఉంది. ఈ కర్మ ధ్యానాన్ని కూడా ఆ బ్రాహ్మీ ముహూర్తంలో వ్రాస్తున్నాను. మనం జాగ్రతావస్థలోకి వస్తున్నాము అంటే మనలో ప్రాణశక్తి సహస్రారం నుంచి మూలాధారానికి దిగుతుంది. మళ్ళీ సాయంసంధ్యలో మూలాధారం నుంచి హృదయానికి చేరుతుంది. మనం రాత్రి నిద్రలోకి వెళుతున్నాము అంటేనే మనలో ఆకాశతత్వం ఉదాన ప్రాణం హృదయం నుంచి విశుద్ధం పైకి ఆజ్ఞ వరకు వెళుతుంది. ఇది నా యోగానుభవం. వివరాల కోసం నాచే వ్రాయించిన శ్రీ అరవిందో "సావిత్రీ" పుస్తకం చదవండి.

5. అలా ప్రతిరోజూ చేస్తే 40 రోజుల్లో ఏదో ఒకరోజు "స్వప్న సందేశం" అందుతుంది.

6. ఆ స్వప్నంలో మీచే హింసించబడ్డ వ్యక్తి లేదా ప్రాణి కన్పిస్తుంది. తర్వాత ఎప్పుడు ధ్యానంలో కూర్చున్న మీ వల్ల బాధింపడ్డ వారికి క్షమాపణ చెప్పండి, మీ క్షమాపణ యొక్క తీవ్రతను బట్టి మీ కర్మ దగ్ధం అవుతుంది.

7. పూర్తిగా శాఖాహారమే స్వీకరించండి. మాంసాహారం ఖచ్చితమైన కర్మబంధం. అది మీలో ప్రేమకవాటాలను మూసివేసే ఆహారం.



| గ్రహములు | శరీరావయవములు | రోగములు |
|---|---|---|
| రవి | తల, గుండె, కుడికన్ను, రక్తము, జీర్ణక్రియ, జఠర రసము | **(Blood Pressure)** రక్తపోటు, పైత్యము అధికముగా ఉత్పత్తి,నేత్రవ్యాధులు, గుండెనొప్పి, ఎసిడిటీ, తలనొప్పి |
| చంద్రుడు | ఎడమకన్ను, పొట్ట, స్త్రీ గర్భాశయము, అండము, స్తనములు, లింపుగ్రంథులు | మానసిక రుగ్మతలు, మూర్ఛ, స్త్రీ గర్భకోశమునకు చెందిన వ్యాధులు, ఋతుక్రమము లేకపోవుట, కఫ, శ్లేష్మ, శరీరానికి నీరు పట్టుట, స్తనములకు సంబంధించిన వ్యాధులు |
| కుజుడు | మర్మావయవములు, ఎర్ర రక్త కణములు, హిమోగ్లోబిన్,కండరములు | స్త్రీ బహిష్టు సంబంధమైన వ్యాధులు, గర్భకోశ రోగములు, గాయములు, అగ్ని ప్రమాదము |
| బుధుడు | నాభిస్థానము | నరాలకు సంబంధించిన బలహీనత, మతిమరుపు చదివినది గుర్తు రాకుండుట, బుద్ధిమాంధ్యము, డయాబెటిస్ ఉంది అంటే మణిపూరక చక్రము దెబ్బతింది అని అర్థం. |
| గురువు | కాలేయము, కొవ్వు, పిత్తరసము, గాల్‌బ్లాడర్ | **(Gastritis)** ఉదర సంబంధమైన వ్యాధి, శరీర బరువు పెరుగుట, కఫాధిక్యము, క్యానర్సర్, వ్రణములు, కామెర్లు, కాలేయమునకు సంబంధించిన వ్యాధులు |
| శుక్రుడు | గొంతు, మూత్రపిండములు | స్త్రీ సౌఖ్య, సంతాన సంబంధ రోగాలు, ఎడమకంటి అనారోగ్యం, అజీర్ణ వ్యాధి, విరేచనాలు, షుగర్, సుఖవ్యాధులు, టాన్సిల్స్, మూత్రపిండాల వ్యాధి, కాటరాక్ట్, గవదబిళ్ళ వ్యాధి |
| శని | ఎముకలు, కేంద్ర నాడులు, మెదడు, చర్మము | ఎముకలు విరుగుట, యాక్సిడెంట్స్, చర్మ సంబంధ వ్యాధులు, చెముడు, నత్తి, మెదడువాపు, ఫిట్స్, నపుంసకత్వము, శ్వాసకోశవ్యాధులు |
| రాహువు (తల) | సహస్రారానికి 3 అంగుళాల పైన | చర్మరోగము, క్షయ, వెక్కిళ్ళు, చిన్నప్రేగులు దెబ్బతినుట |
| కేతువు (తోక) | మూలాధారమునకు 3 అంగుళాల కింద | రక్తపోటు, నులిపురుగులు, నత్తి, వింత వ్యాధులు |

## ఓం శ్రీశ్రీ రామకృష్ణ సమర్ధ సద్గురు దేవాయ నమః

సంక్రమణము నెల మధ్యలో వస్తుంది

| సంఖ్య | 12 రాశులు | శరీరములోని భాగము | తత్త్వము | మాస సంక్రమణ రోజు | దేవతా మంత్రోపాసన | ఉపాసన నెలలో మూడు రోజులు |
|---|---|---|---|---|---|---|
| 1. | మేషం | శిరస్సు | అగ్ని | ఏప్రిల్ | శైవ | సూర్యోపాసన:- |
| 2. | వృషభం | నోరు, ముఖము | భూ,పృధ్వి | మే | వైష్ణవ | సంక్రమణమునకు |
| 3. | మిథునం | కంఠం, చేతులు | వాయు | జూన్ | శక్తి | ముందు-తరువాత రోజు |
| 4. | కర్కాటకం | ఊపిరితిత్తులు | జల | జూలై | శైవ | ఆదిత్య హృదయ పారాయణ |
| 5. | సింహం | హృదయం | అగ్ని | ఆగస్టు | వైష్ణవ | మంత్రజపము |
| 6. | కన్య | లివరు, స్టమక్ | పృధ్వి, భూ | సెప్టెంబర్ | శక్తి | |
| 7. | తుల | నాభి, కిడ్నీలు | వాయు | అక్టోబర్ | శైవ | చంద్రోపాసన:- |
| 8. | వృశ్చికం | మర్మావయవాలు | జల | నవంబర్ | వైష్ణవ | అమావాస్యకు ముందు-తరువాత రోజు |
| 9. | ధనుస్సు | తొడలు | అగ్ని | డిసెంబర్ | శక్తి | మహాలక్ష్మి సాధన |
| 10. | మకరం | మోకాళ్ళు, పిక్కలు | పృధ్వి, భూ | జనవరి | శైవ | పౌర్ణమికి ముందు-తరువాత రోజు |
| 11. | కుంభం | మడిమలు | వాయు | ఫిబ్రవరి | వైష్ణవ | హంసగాయత్రీ సాధన |
| 12. | మీనం | పాదాలు | జల | మార్చి | శక్తి | గురుచరిత్ర పారాయణ |



## మానవ దేహంలో ప్రాణ సంచాలనం

ఎలాగైతే సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాలు స్టాండర్డో, అలాగ మన హ్యూమన్ బాడీలో ప్రతిరోజూ కరెక్ట్‌గా 21,600 సార్లు శ్వాస తిరుగుతుంది. 6 ఎ.ఎమ్.టు6 ఎ.ఎమ్ ఇవి ఫిక్స్‌డ్ టైమింగ్స్. ఇవి మారవు.

**వివిధ చక్రాలలో నడిచే శ్వాసల యొక్క సంఖ్యల కాలము**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 6-00 A.M. | - | 6-40 | A.M. | మూలాధారము | 600 |
| 6-40 A.M. | - | 1-20 | P.M. | స్వాధిష్ఠానము | 6,000 |
| 1-20 P.M. | - | 8-00 | P.M. | మణిపూరకము | 6,000 |
| 8-00 P.M. | - | 2-40 | A.M. | అనాహతము | 6,000 |
| 2-40 A.M. | - | 3-47 | A.M. | విశుద్ధి | 1,000 |
| 3-47 A.M. | - | 4-54 | A.M. | ఆజ్ఞా | 1,000 |
| 4-54 A.M. | - | 6-00 | A.M. | సహస్రారము | 1,000 |

ఉదయం 3.46 నుంచి 6 గంటల వరకు కూడా మన ఆజ్ఞా, సహస్రారం దగ్గర శ్వాస ఉంటుంది. కనుక దీన్ని బ్రాహ్మీ ముహూర్తం అన్నాం. అసలు సాధన రాత్రి 8 గంటల నుండి హృదయస్థానంలో ప్రారంభమవుతుంది. దేహ అవసరాలకు ఉదయము 6.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు ప్రాణశక్తిని ఉపయోగించుకోవచ్చును. ఇవి గమనించాలి.

ఓం పరమహంసాయ విద్మహే

మహా హంసాయ ధీమహి । తన్నో హంసః ప్రచోదయాత్ ॥

# (మహా) శుభ కామన

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ మహీ మహీశాః
గో్బ్రాహ్మణేభ్యో శుభమస్తు నిత్యం, లోకా సమస్తాః సుఖినోభవంతు
కాలేవర్షతుపర్జన్యః పృధ్వీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితో బ్రాహ్మణా సంతు నిర్భయాః
సర్వేభవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః
సర్వేభద్రాణి పశ్యంతు మాకశ్చిత్ దుఃఖమాప్నుయాత్
అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతుపౌత్రిణః
నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం
ఓం శాంతిః శాంతిః శాంతిః

అసతోమా సద్గమయా
తమసోమా జ్యోతిర్గమయా
మృత్యోర్మా అమృతంగమయా
స్వార్థం మా పరమార్థంగమయా
అవ్యవస్తాం మా సువ్యవస్థాంగమయా
ఓం శాంతిః శాంతిః శాంతిః శాంతిః శాంతిః

